ol. IX.
o. 1.

11th July, 1960
(Monday)
20th Ashadha, 1882 S. E.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Official Report

PART II - Proceedings other than Questions and Answers.

CONTENTS

	PAGES
Business of the House :	[1-]
Points of information re:	
Handing over Araniyar Project to Andhra Pradesh ...	[1- 2]
Medical facilities in M.L.As' Hostels	[2- 6]
Announcement:	
re: Nomination for election to the Committee on Subordinate Legislation	[6-]
Business of the House:	[6- 7]
Paper laid on the Table of the House:	
The Hyderabad District Municipalities (Election) Rules, 1959 and Rules for the election of the President and Vice-President.	[7-]
upplementary Estsmates of Expenditure for 1960-61. --Passed.	[7-105]

ote :—*at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Fifteenth day of the Tenth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LAGISLATIVE ASSEMBLY

Monday, the 11th July, 1960.

The House met at Half Past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*).

[Questions and Answers.]

(See Part I.)

BUSINESS OF THE HOUSE

శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోల్): వ్యవసాయ శాఖామంత్రిగారు జిల్లా స్టాన్డింగ్ కమిటీలకు జీ. వోలను పంపామని అన్నారు. సభ్యుల ఉపయోగానికి దాని కాపీ ఒక దానిని టేబిల్ పై పెడతారా?

మిస్టర్ స్పీకర్: సభ వాయిదా వేసి అందరమూ వెళ్లిపోయే లోపున మంత్రిగారు ఒక కాపీని టేబిలుమీద పెట్టించండి.

The Minister for Agriculture : (Sri N. Ramachandra Reddy):-

Yes, Sir

POINTS OF INFORMATION

re: Handing Over Araniyar Project to Andhra Pradesh

అప్పగింత జరిగే విషయంలో చెప్పవలసిందిగా తమరు ఆజ్ఞాపించారు గౌరవసభ్యులు చాలా మంది ఆ కోరికను తెలియజేశారు. గౌరవప్రదంగా జరిగిన సంభాషణల ఫలితంగా ఉత్తర ప్రత్యుత్తరముల ఫలితంగా ఆ ప్రాజెక్టును మనకు అప్పగించాలని వారు నిర్ణయం చేయడం, ఆనిర్ణయం ప్రకారం వారు సి. ఇ. కి వ్రాయడం,మన అధికారి వెళ్లడం జరిగింది 30-6-60వ తేదినాడు దానిని hand over చేయడం కూడాజరిగింది. మన అధికారి ఆ ప్రాజెక్టును వశపరచుకున్నారని చెప్పడం నావిధిగాఎంచి తమద్వారా సభవారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కంగ్రాచ్యులేషన్సు.

re: Medical Facilities In M.L As' Hostels

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): మేము ఉంటున్న హాస్టలులో డాక్టరు సౌకర్యంఏమిలేదు. కనీసం టించర్ అయిడెన్ కావాలన్నా ఎక్కడికో వెళ్లవలసి ఉంటోంది.

మిస్టర్ స్పీకర్ : రేపు కనుక్కుందాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : ఈ విషయంలో House Committee సమావేశమైనది. సెక్రెటేరియట్‌లో first-aid centre ఒకటి పెడతారట. అక్కడ ఒక డాక్టరును వేస్తారట, వారినే క్రొత్త హాస్టలును కూడా చూడమని చెబితే సరిపోతుంది. దానిని తమరు press చేస్తే సరిపోతుంది.

శ్రీమతి సి.అమ్మన్నరాజా (అత్తిలి): హిమాయత్‌నగర్‌లో ఒక డాక్టరు ఉన్నారు. వారినే అక్కడ Residential Medical officer చేస్తే బాగుంటుంది. అర్ధరాత్రివేళ ఏఅవసరం వచ్చినా ఉపయోగిస్తారు.

మిస్టర్ స్పీకర్ : తమరు నోట్ పంపించండి, చూద్దాము.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): డాక్టరుగారు రూమ్సు విజిట్‌చేస్తే బిల్లు పంపుస్తున్నారు.గవర్నమెంటు ఆర్డరు ప్రకారం శాసన సభ్యులకు free medical treatment ఉందని అన్నారు. ఆవిధంగా బిల్లులు పంపించడం సరియైనదేనా ?

The Minister for Health and Medical : (Sri P. V. G. Raju) : That cannot be correct. The doctor is posted in the Hostel for the service of the M. L. As.

శ్రీ జి. లచ్చన్న : పుచ్చుకోవడం తప్పు ఏమో కాని పుచ్చుకున్న మాట మాత్రం నిజం.

Sri P. V. G. Raju: Excuse me, Sir, hon. Members should not speak like that. When an hon. Member says it, then obviously it is an allegation against anofficial. It is better he writes to me. If he says like that in the open House, it means, even an officer who is not entitled to take a fee, is taking it. Obviously it is a grave offence. Therefore, if such an offence is taking place, the hon. Member may write to me, because the doctor is not expected to take fees when treating M. L. As in the hostel premises as he is posted to the hostel to take care of the health of the M. L. As.

Mr. Speaker: In this case, the doctor may not be aware of the rule.

Sri P. V. G. Raju: He is expected to be in the hostel to look after the health of the M. L. As.

శ్రీ జి. లచ్చన్న : శాసనసభలో అధ్యక్షులవారికి చెప్పుకున్నది పనికి రాదని, ప్రత్యేకంగా వ్రాసుకోడం ? శాసనసభలో చెప్పుకున్నదానికి విచారణ ఉండదని అంటే తప్పకుండా వ్రాసుకుంటాము.

Sri P.V.G. Raju: I have something to say about it, if I may be permitted. After all, the officer cannot defend himself here, and the allegation is serious. What the hon. Member is saying here, he could have raised it with me personally first in my chambers, and I will make enquiries.

Mr. Speaker: Of course, it is a matter of allegation against officers who cannot defend themselves. But here is a case of the Members themselves. Therefore, this is the place where they have to tell the Speaker, and the Speaker and the Minister and all of us have to consult whether it is right or wrong, whether he is really doing that. Therefore, it is a special case.

Sri P. V. G. Raju: I will make enquiries about this, Sir.

Mr. Speaker: About hostel and hostel facilities, we have to say here alone.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఇల్లెందు-జనరల్) : శాసనసభ్యుల హాస్టలులో ఉన్న హాస్పటల్ శాసనసభ్యులకు మాత్రమే ఉద్దేశించినది కాదు.

Sri P. V. G. Raju: Excuse me, Sir, hon. Members should not speak like that. When an hon. Member says it, then obviously it is an allegation against anofficial. It is better he writes to me. If he says like that in the open House, it means, even an officer who is not entitled to take a fee, is taking it. Obviously it is a grave offence. Therefore, if such an offence is taking place, the hon. Member may write to me, because the doctor is not expected to take fees when treating M. L. As in the hostel premises as he is posted to the hostel to take care of the health of the M. L. As.

Mr. Speaker: In this case, the doctor may not be aware of the rule.

Sri P. V. G. Raju: He is expected to be in the hostel to look after the health of the M. L. As.

(శ్రీ) జి. లచ్చన్న : శాసనసభలో ఉద్యోగులవారికి చెప్పుకున్నది పనికి రాదని, ప్రత్యేకంగా వ్రాసుకోడం ? శాసనసభలో చెప్పుకున్న దానికి విచారణ ఉండదని అంటే తప్పకుండా వ్రాసుకుంటాము.

Sri P.V.G. Raju: I have something to say about it, if I may be permitted. After all, the officer cannot defend himself here, and the allegation is serious. What the hon. Member is saying here, he could have raised it with me personally first in my chambers, and I will make enquiries.

Mr. Speaker: Of course, it is a matter of allegation against officers who cannot defend themselves. But here is a case of the Members themselves. Therefore, this is the place where they have to tell the Speaker, and the Speaker and the Minister and all of us have to consult whether it is right or wrong, whether he is really doing that. Therefore, it is a special case.

Sri P. V. G. Raju: I will make enquiries about this, Sir.

Mr. Speaker: About hostel and hostel facilities, we have to say here alone.

(శ్రీ) కె. ఎల్. నరసింహారావు (ఇల్లెందు-జనరల్) : శాసనసభ్యుల హాస్టలులో ఉన్న హాస్పటల్ - శాసనసభ్యులకు మాత్రమే ఉద్దేశించినది కాదు.

హైదరగూడా పరియాకు సంబంధించినది అది, అందుచేత శాసనసభ్యుల విషయంలో ప్రత్యేకమైన responsibility లేనట్లు ఆయన వ్యవహరిస్తారు. ఎమ్. ఎల్. ఏ. క్వార్టర్సుకు వేరే ఏర్పాటు చేయడానికి చూస్తారా ?

Sri P. V. G Raju: The doctor is particularly posted in the M. L. As.' hostel to look after the health of the M. L. As. and there is no question of his doing all the time that he is posted there.

మిస్టర్ స్పీకర్ : శాసనసభ్యుల కోసమే ఉద్దేశించిన డాక్టరు అయితే స్పెషల్‌గా ఏమీ అడుగ్గకూడదు. జనరల్ డాక్టరు అయినా అడుగవచ్చునా, లేదా అన్నది వేరేఉంది. శాసనసభ్యుల విషయంలో జనరల్ డాక్టరు అయినా అడగడానికి వీలులేదు.

Sri P. V. G. Raju: I will have the impression corrected Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మన ఇంటికి విజిట్ చేస్తే బిల్లు పంపవచ్చును. వసూలు చేయవచ్చును It has to be sent to D. M. S. for collection.

Sri P. V. G. Raju: There is no difficulty Sir. We have suggested that whatever bills they get they may send them to the Legislature Secretary; if you are interested you may endorse it and send it back to us and we will pay.

Mr. Speaker: The hon. Minister has taken cognizance of the matter, and he will enquire and try to do his best to help the hon. Members.

Then, the hon. Member Sri V. Visweswara Rao said that the new hostel has no doctor. It has to be immediately looked into.

Sri P. V. G. Raju: I think there is a House Committee, Sir. The House Committee may look into all these things and make suggestions to us and we will fulfil them.

Mr. Speaker: The new hostel has no Doctor. You have kindly to see about that immediately.

Sri P.V.G. Raju : I think there is a HouseCommittee, Sir, which may look into all those things and make suggestions to us; we will fulfil them.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్): ఈ సందర్భములో నిన్న House Committee meet అయినది. Hill Fort Hostel లో ఒక hospital పెట్టడానికి, శక్తి చేరియటు డాక్టరే దాంట్లో పని చేయాలని ఇంతకు ముందు నిర్ణయం చేసినది ప్రభుత్వము. నిన్న తీర్మానం ఏమి చేశామంటే కనీసం మధ్యాహ్నం 3 నుంచి 5 గంటలవరకు Hill Fort Hospital లో ఉండాలనీ, దానికి ఒక room allot చేయాలనీ తీర్మానం చేశాము.

Sri P V.G. Raju: They have done it only yesterday. I have not yet seen the papers, Sir.

Mr. Speaker : I want to tell the Hon. Minister and everybody that the Speaker is *the guardian* of all the hostels and, therefore, there is nothing like the House Committee directly dealing with this question *-because it is an Advisory Committee. They can* deal, but the Speaker has the right and he is the final authority to request the Minister or advise him.

Sri P. V. G. Raju : If the Hon. Speaker means that what he says should be taken cognizance of, then I will do it, Sir.

Mr. Speaker : Yes; thanks. Since you may not go under the impression that they are a separate body, I am telling this.

శ్రీ యన్. కె. లింగం (నందికొట్కూరు-రిజర్వుడు): అధ్యక్షా! మొన్న నేను హాస్పిటలులో ఉన్నాను. శాసనసభ్యులకు హాస్పిటలులో చికిత్స ఉచితమని తమరు G.O. పంపించారు. కాని diet కి మాత్రం charge చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : తరువాత మీరు వారికి వ్రాయండి.

Sri P. V. G. Raju : I think it is better to clarify the matter. If hon. members want special diet, they have to pay for it. If they want the diet that is normally given to the patients in the hostel, they will obviously get it. If however hon. members want special diet, they have to pay for it just like any other person who wants special diet.

మిస్టర్ స్పీకర్ : ఇదంతా మంత్రిగారితో మాట్లాడండి.

The Hon. Minister is very sympathetic and he will help you. తరువాత సప్లిమెంటరీ గ్రాంట్సు సందర్భంలో కూడా దానినిగురించి చెప్పవచ్చును.

Therefore, let me go to the other point.

ANNOUNCEMENT

re:- Nomination for election to the Committee on Subordinate Legislation.

Mr. Speaker: In accordance with the regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix 3 p. m on 13 7-1960 as the date on or before which notice of nominations for the election to the Committee on Subordinate Legislation should reach the Secretary. సబార్డినేటు లెజిస్లేషను కమిటీకి నామినేషన్లు ఇవ్వాలి. 13వ తారీఖు మూడు గంటలలోగా శక్రటరీగారికి దాఖలు [illegible] సరిపోతే సరే. ఎక్కువగావస్తే 16వ తేదీలోపల ఎలక్షనుకు ఏర్పాటు చేయబడుతుంది. కొంతమంది గౌరవసభ్యులు strike సందర్భములో ప్రభుత్వానికి మేము సహాయం చేస్తామని వారి పేరులు ఇచ్చారు. ఇవన్నీ నేను గవర్నమెంటుకి పంపిస్తాను. ఇక్కడ యేమీ చేయవలసినది లేదు.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎల్. లక్ష్మణదాసు : ఒకవేళ strike జరిగితే చాలమంది పనులు చేసి ప్రభుత్వానికి సహాకరిస్తారు అటువంటి సందర్భం ఏర్పడినప్పుడు యీ అసెంబ్లీ సమావేశమును నాలుగురోజులు పొడిగించి సభ్యులకు పనిచేయడానికి అవకాశం కల్పిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : అదంతా గవర్నమెంటువారిది. దీనికి ఏమి సంబంధం ? దానికి సంబంధం పెట్టవద్దు.

శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి) : ఆరునెలలైనా ఉండి సహాయం చేసుకోవచ్చును. Business లేనప్పుడు House ను పొడిగించాల్సిన అవసరం లేదు. 16 రూపాయలు కావాలంటే గవర్నమెంటు దగ్గర తీసుకోవచ్చు! ఆక్షేపణ లేదు.

మిస్టర్ స్పీకర్ : అది అన్ని పార్టీలకు సంబంధించినది. సహాయము చేసేవారు వ్యక్తులుగా సహాయం చేస్తారు. దానిని ఇక్కడకు తీసుకురానక్కర లేదు.

PAPER LAID ON THE TABLE

The Hyderabad District Municipalities (Election) Rules 1959 and Rules for the election of the President and Vice-President.

The Minister for Finance: Sri K. Brahmananda Reddy (On behalf of the Chief Minister): Sir, I beg to lay on the Table under sub-section (1) of section 308 of the Hyderabad District Municipalities Act, 1956, a copy of the Hyderabad District Municipalities (Election) Rules, 1959, and Rules for the election of the President and Vice President issued under clause (1) of sub-section (2) of section 309 of the Hyderabad District Municipalities Act, 1956.

Mr. Speaker: Paper laid on the Table.

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 1960-61.

Mr. Speaker: Cut motions may now be moved.

Demand No. IV–Forest Department: Rs. 100/-

Sri Baswa Manaiah: (Andhole) Sir, I beg to move:—

To reduce the allotment of Rs. 100/- for Forest Department by Re. 1/-

For not granting pattas to cultivators who are in possession since 20 years in the forest area.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Re. 1/-

For not allowing free grazing to goats and sheeps in forests.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Re. 1/-

For not giving wood free for agricultural instruments.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Re. 1/-

For not increasing the pay of Watchmen for the past 20 years.

Mr. Speaker: Motions moved.

Sri Mohammad Tahaseel: (Bhadrachalam-General) Sir, I beg to move :-

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Re. 1/-

అప్పర్ గోదావరి డివిజనులో ప్రభుత్వము యొక్క కలప నరుకుటకుగాను ఘనపుటడుగుకు 12 నయాపైసల్లు నుండి 8 నయాపైసలకు రేటు తగ్గించినందుకు బడ్జెట్టు సమావేశములో విమర్శించినందుకుగాను మంత్రిగారు 12 నయాపైసలకు పెంచుతానని హామీ యిచ్చి ఇంతవరకు రేటు పెంచక గిరిజనుల శ్రమను దోచుకుంటున్నందుకు.

Mr. Speaker: Motion moved.

Demand No. VIII–Other Taxes and Duties Administration Rs. 62,000/–

Sri Baswa Manaiah: Sir, I beg to move :-

To reduce the allotment of Rs. 62,000 for Other Taxes and Duties Administration by ... Re. 1/-

For not giving receipts to petitions given in the offices.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Administration by ... Re. 1/-

For not stopping the playing of cards in Officers' Clubs till 3-00 A. M.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Administration by ... Re. 1/-

For not stopping the playing of cards with money in the Officers' Club at Jogipet, Andole Taluq.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Administration by ... Re. 1/-

For not checking the late attendance of Gazetted Officers even though they are attending offices daily at 12 noon.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Adminstration by ... Re. 1/-

For not puting an end to the taking of bribes.

Mr. Speaker: Motions moved.

Demand No. IX – Irrigation – Rs. 100/-.

Sri Baswa Manaiah: Sir, I beg to move:-

To reduce the allotment of Rs. 100 for Irrigation by ... ... Re. 1/-

For not starting the Devnor Project eventhough the Centre has sanctioned the amount.

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Re. 1/-

For not supplying water of Fatenahar to Andhole Taluq villages since 10 years even though water has been sanctioned to villages of Medak Taluk.

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Re. 1/-

For not repairing 100 tanks in Andole Taluk.

Mr. Speaker: Motions moved.

Demand No. XVII – Education – Rs. 200/-.

Sri Mohammad Tahaseel: Sir, I beg to move:-

To reduce the allotment of Rs. 200/- for Education by ... ... Re. 1/-

భద్రాచలం తాలూకా కూనవరం గవర్నమెంటు హైస్కూలుకు భవనములు కట్టక అచ్చటి విద్యార్థులను నానా యిబ్బందులు పెట్టుచు వారి విద్యాభివృద్ధికి అడ్డు తగులుచున్నందున ప్రభుత్వ విధానమును చర్చించుటకు.

Mr. Speaker: Motion moved.

Sri Baswa Manaiah: Sir, I beg to move :-

To reduce the allotment of Rs. 200/- for Education by ... ... Re. 1/-

For not opening High Schools in Andole Taluk, Medak District.

To reduce the allotment of Rs. 200/- for Education by ... .. Re. 1/-

For not implementing the scheme of Compulsory Education in Medak District.

To reduce the allotment of Rs. 200/- for Education by ... Re. 1/-

For not sanctioning sufficient staff to Jogipet High School.

To reduce the allotment of Rs. 200/- for Education by ... ... Re. 1/-

For not opening a primary school for every village in Andole Taluk.

To reduce the allotment of Rs. 200/- for Education by ... .. Re. 1/-

For not improving the High School at Jogipet during 1960-61.

To reduce the allotment of Rs. 200/- for Education by .. ... Re. 1/-

To impress upon the Government the urgent need for starting primary schools in Andole Constituency.

Mr. Speaker : Motions moved.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move:-

To reduce the allotment of Rs. 2·0/- for Education by ... ... Re. 1/-

To know at what stage the opening of the Polytechnic Institute at Guntur, this year itself.

Mr. Speaker : Motion moved.

Demand No. XVIII - Medical - Rs. 100/-

Sri Mohammed Tahaseel : Sir I beg to move:-

To reduce the allotment of Rs. 100/- for Medical by ... ... Re. 1/-

భద్రాచలం తాలూకా కూనవరం గ్రామములోనున్న ఏజన్సీ జిల్లాబోర్డు వారి డిస్పెన్సరీని హాస్పిటలుగా మార్చి కనీసం 8 మంచములతోనైన నడుపక సదరు గ్రామమునకు చుట్టుపట్లనున్న బీదప్రజలకు వైద్య సదుపాయము ఉచితముగా కల్పించనందుకు.

Mr. Speaker : Motion moved.

Sri Baswa Manaiah : Sir, I beg to move:-

To reduce the allotment of Rs. 100/- for Medical by .. .. Re. 1/-

For not posting Doctors to Primary Health Centres in Andole Taluk and Medak District.

To reduce the allotment of Rs. 100/- for Medical by ... .. Re. 1/-

For not supplying proper medicines to hospitals.

To reduce the allotment of Rs. 100/- for Medical by .. ... Re. 1/-

For not posting a Mid-wife at Jogipet Meternity Hospital since 2 years even though the public have contributed Rs. 30,000 for its building.

To reduce the allotment of Rs. 100/- for Medical by ... .. Re. 1/-

For not opening hospitals at R. I. circles.

Mr. Speaker : Motions moved.

Demand No. XX - Agriculture - Rs. 42,000/-

Sri Baswa Maniah: I beg to move:

To reduce the allotment of Rs. 42,000/- for Agriculture by .. ... Re. 1/-

For not checking the high rates of food grains.

To reduce the allotment of Rs. 42,000/- for Agriculture by ... ... Re. 1/-

To impress upon the Government the necessity of starting a fertiliser factory.

To reduce the allotment of Rs. 42,000/- for Agriculture by ... ... Re. 1/-

For not issuing certificates to the trainees of horticulture even though they have sent representations on 16-5-60.

Mr. Speaker: Motions moved.

Demand No. XXVI - Welfare of Scheduled Tribes, Castes, etc. - Rs. 100/-

Sri Baswa Manaiah: Sir, I beg to move :-

To reduce the allotment of Rs. 100/- for Welfare of Scheduled Tribes, Castes, etc., by ... Re. 1/-

For not opening hostels for every high school.

To reduce the allotment of Rs. 100/- for Welfare of Scheduled Tribes, Castes, etc , by ... Re. 1/-

For not giving aid to the sinking of wells and construction of houses in Andole Taluq.

To reduce the allotment of Rs. 100/- for Welfare of Scheduled Tribes, Castes, etc., by ... Re. 1/-

For not sanctioning sufficient money to the welfare of Scheduled Castes in Andole Taluq during 1960.

To reduce the allotment of Rs. 100/- for Welfare of Scheduled Tribes, Castes, etc., by ... Re. 1/-

For not using the hostel at Jogipet till now.

Mr. Speaker: Motions moved.

Demand No. XXVII - Civil Works - Rs. 1,01,300/-

Sri Baswa Manaiah: Sir, I beg to move:—

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

For not constructing roads in villages whose population is 3,000.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

To express regret at the poor construction by the Public Works contractors.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

For not checking corruption in the department.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

For slow progress in Public Works Department work in Medak District.

Mr. Speaker: Motions moved.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:—

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

To impress upon the Government to metal the road of Nekarakullur to Reddigudem and Krovur to Dodleru (via) Bellamkonda in Sattenapalli Taluq, Guntur District.

Mr. Speaker: Motion moved.

Demand No. XXVIII–Electricity – Rs. 100/–

Sri Baswa Manaiah : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 100/– for Electricity by ... ... Re. 1/–

For not supplying electricity to agricultural purposes.

To reduce the allotment of Rs. 100/– for Electricity by ... ... Re. 1/–

For not supplying electricity to the villages in Andole Taluq whose population is 4,000.

To reduce the allotment of Rs. 100/– for Electricity by ... ... Re. 1/–

For not giving replies to members' letters.

Mr. Speaker : Motions moved.

Sri Mohammad Tahaseel : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 100/– for Electricity by ... ... Re. 1/–

భద్రాచలం తాలూకా కూనవరం గ్రామస్థులు ఎన్ని దఫాలు మాకు ఎలక్ట్రిసిటీ కావలెనన్నా ఆ గ్రామమునకు యివ్వక పక్షపాతంగా వ్యవహరిస్తున్నందుకు.

Mr. Speaker : Motion moved.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 100/– for Electricity by ... ... Re. 1/–

To impress upon the Government to give electricity to Taduvayu Pumping Scheme and Lakkarajugarla padu, Madala, Bellamkonda, Achemapet via pakalapadu, Rentapalli, Peesapadu, Krovur, and Velpur villages in Sattenapalli Taluq, Guntur District.

Mr. Speaker : Motion moved.

Demand No. XLII–Capital Outlay on Industrial Development Rs. 2,54,000.

Sri Baswa Manaiah : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,54,000/- for Capital Outlay on Industrial Development by ... ... Re. 1/-

For not taking sufficient steps for the industrial development of the State.

To reduce the allotment of Rs. 2,54,000/- for Capital Outlay on Industrial Development by ... ... Re. 1/-

For not starting a Brass Industry at Regood village, Andole Taluq, Medak District.

To reduce the allotment of Rs. 2,54,000/- for Capital Outlay on Industrial Development by ... ... Re. 1/-

For not starting Industrial Training Centres in Andole Taluq.

To reduce the allotment of Rs. 2,54,000/- for Capital Outlay on Industrial Develoment by Re. 1/-

For not improving the Leather Industry at Jogipet in Andole Taluq.

Mr. Speaker : Motions moved.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2,54,600/- for Capital Outlay on Industrial Development by ... ... Re. 1/-

To know the stage at which the starting of Steel Factory, Fertilizer Factory and Antibiotic factory in the Second Five Year Plan itself stands.

Mr. Speaker : Motion Moved.

Demand No. XLIV–Capital Outlay on Civil Works Rs. 80,700/-

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 80,700/- for Capital Outlay on Civil Works by ... Re. 1/-

To criticise the Government for not including the buildings of the Polytechnic Institute, Guntur in this year Budget.

Mr. Speaker : Motion moved.

Demand No. XLV–Capital Outlay on Electricity Schemes Rs. 300/-.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 300/- for Capital Outlay on Electricity Schemes, by ... Re. 1/-

To know at which stage the inclusion of Srisailam Hydro-Electricity Project in the Second Five Year Plan itself.

Mr. Speaker : Motion moved.

Demand No. XLVIII–Capital Outlay on Schemes of Government Trading Rs. 10,00,000/-

Sri Vavilala Gopalakrishnaiah : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 10,00,000/- for Capital Outlay on Schemes of Government Trading by .. ... Rs. 100/-

To criticise the Government for not opening the Fair Price Shops at Nagarjunasagar Dam and Canals and in the Taluqs of Guntur District in Sattenapalli, Palnad, Guntur, Narasaraopet, Ongole.

Mr. Speaker : Motion moved.

Demand No. IV – Forest Department Rs. 100/-

Sri B. Sankarayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Rs. 100/-

సాగుకు లాయక్కైన అడవి బంజర్లను సాగుబడి చేయుటకు పేదలకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Rs. 100/-

అల్లూరు జిల్లాలోని, వవ్వేరు ఫారెస్టును, కొత్తపల్లి కప్పురు గుంట అడవిని, అడవినుండి తొలగించి పేదలకు సాగుబడిచేయుటకు యివ్వమని కోరుటకు.

Mr. Speaker : Motions moved.

Demand No. VIII–Other Taxes and Duties Administration : Rs. 62,000/-.

Sri B. Sankarayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 62,000/- for other Taxes and duties administration by ... Rs. 100/-

చిన్న చిన్న నీటి వనర్లు యేర్పాటు చేయుటలో గవర్నమెంటు జాప్యము గూర్చి. ప్రభుత్వ విధానం చర్చించుటకు.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Administration by ... Rs. 100/-

వర్క్ చార్జిడ్ గాను, ఎన్. ఎమ్. ఆర్. గాను పనిచేయు ఉద్యోగస్తులయొక్క సర్వీసెస్ ఖాయము చేయక, అలక్ష్యము చేయుచున్న ప్రభుత్వ విధానమును చర్చించుట.

Mr. Speaker : Motions moved.

Demand No. IX - Irrigation - Rs. 100/-

Sri B. Sankarayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని, సర్వేపల్లి, కనిగిరి చెరువుల రిమోడల్ చేయు పథకమును ఆలశ్యముచేయు ప్రభుత్వ విధానమును చర్చించుటకు

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని, సర్వేపల్లి, జాఫర్ సాహెబ్, కాల్వలను ఆత్మకూరు తాలూకాలోని యేటి కాల్వలను రీమోడల్ చేసి, రివిట్ మెంటు పథకములను జాప్యము చేయుచున్న ప్రభుత్వ విధానమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని పురిటిపాళెం, చెన్నవాయనిపాళెం, తరుణవాయి, హరిజనులకు నీటి వసర్లు కలుగచేయుటలో ఆలశ్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని తోచాం స్కీమును పూర్తిచేయుటలో గత 10 సంవత్సరములుగ జాప్యము జరుగుచున్నందుకు.

Mr. Speaker : Motions moved.

Demand No. XVIII - Medical — Rs. 100/-

Sri B. Sankarayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 100/- for Medical by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలో, కోవూరు తాలూకా హెడ్ క్వార్టరు, కోవూరు హాస్పటలులో మంచాలు యేర్పరచి తగిన సౌకర్యములు త్వరలో కలుగజేయుమని కోరుటకు.

To reduce the allotment of Rs. 100/- for Medical by ... ... Rs. 100/-

తేదీ. 2-7-1060 (శ్రీ) కాశిరెడ్డిగారి ప్రశ్నకు అసెంబ్లీలో జవాబు చెప్పుతూ అన్ని తాలూకా హెడ్ క్వార్టరు హాస్పటల్సులో

మంచముల సౌకర్యము ఉన్నదని చెప్పినారు. ఇది వాస్తవం కాదు కనుక.

To reduce the allotment of Rs. 100/- for Medical by ... ... Rs. 100/-

అన్ని హాస్పటల్సులోను అడ్వైజరీ కమిటీలు యేర్పరచి నెలకొకసారి వాటిని సమావేశపరచి హాస్పటలులోనున్న లోపాలను సవరించనందుకు.

Mr. Speaker : Motions moved.

Demand No. XXVII - Civil Works Rs. 1,01,300/-

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకాలోని, అల్లూరు—గోగులపల్లి రోడ్డు సక్రమంగా గులకపరచి పూర్తిచేయనందులకు.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలోని, ఇచ్చిరెడ్డిపాళెం చెన్నూరు రోడ్డును పూర్తిచేయనందులకు.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకాలోని, గండవరం—పెదపుత్తేడు రోడ్డు కొరకు 20 సంవత్సరములక్రింద అప్పటి జిల్లా బోర్డుకు పెదపుత్తేడు గ్రామస్థులు కంట్రిబ్యూషన్ ఇచ్చినప్పటికి ఇంతవరకు పూర్తిచేయనందుకు.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకాలోని, సిద్ధిపురంనుండి—మర్రిపాడు గ్రామానికి సక్రమంగా గులక వేసి రోడ్డు పూర్తిచేయనందులకు.

Mr. Speaker : Motions moved.

Demand No. XXXVI – Community Development Projects National Extension Service and Local Development Works Rs. 6,00,000/-

Sri S. Vemayya: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development works by ... ... Rs. 100/-

జిల్లా పరిషత్తు చట్టానికి ప్రభుత్వం ఇచ్చిన రూల్సుకు భిన్నంగా, పరిషత్తు, సమితుల ఉద్యోగ నియామకమునకు ప్రత్యేక కమిటీని యేర్పాటు చేసినందులకు.

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development works by ... ... Rs. 100/-

జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితుల ఉద్యోగ నియామక కమిటీలో 20 జిల్లాలలోనూ 20 మంది కాంగ్రెసు పార్టీవారిని, నియమించిన పక్షపాత చర్యలను నిరసించుటకు.

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలో డెల్టా యేరియాయైన నెల్లూరు తాలూకాలో 3 పంచాయితీ సమితులను యేర్పాటుచేసి, కోవూరు తాలూకాలో మూడు నాన్‌బ్లాక్ యేరియాలుగా ఇప్పటికి ఉంచినందులకు.

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development works by ... ... Rs. 100/-

1959లో జరిగిన పంచాయితీ యెన్నికలలో లంచగొండితనము, అవినీతికరంగా చేసినాడని శ్రీ డి. సుబ్బారెడ్డి అనే పంచాయితీ ఆఫీసరుగారిపై జిల్లా ప్రముఖులిచ్చిన అర్జీలు విచారణము

నుండగా తిరిగి వారినే నెల్లూరు జిల్లా పంచాయితీ ట్రెయినింగ్ ఆఫీసరుగా తిరిగి నెల్లూరు జిల్లాకు పంపినందుకు.

Mr. Speaker : Motions moved :

Demand No. XLIX - Loans and Advances by the State Government-Rs. 8,00,000/-

Sri B. Sankarayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 8,00,000/- for Loans and Advances by the State Govt. by Rs. 100/-

సెంట్రల్ బ్యాంకులు, లేబర్ కంట్రాక్టు సొసైటీలకు, సకలార్థ పరపతి సంఘములకు, ఫీల్డు లేబర్ పరపతి సంఘములకు, చేపలు పట్టువారి పరపతి సంఘములకు, అడవికూపుల సహకార సంఘాలకు, ఆర్థిక సహాయం సరిగా చేయనందుకుగాను.

To reduce the allotment of Rs. 8,00,000/- for Loans and Advances by the State Govt. by Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని నాగాయకుంట, సర్వేపల్లి సహకార సంఘములు రిజిష్టరు చేయుటలో ఆలశ్యము జరుగుచున్నందుకు గాను చర్చించుటకు.

Mr. Speaker : Motions moved :

శ్రీ పి. రాజగోపాలనాయుడు : Cut motions విషయమై ఒక మాట చెప్పవలసిఉంది. ఒక్క వ్యవసాయశాఖ మంత్రిగారు మాత్రమే సమాధానం చెప్పినారు. మిగత మంత్రులు చెప్పలేదు. మేము cut motions ఇచ్చినందు వల్ల ప్రయోజనం ఏముంది ? తప్పనిసరిగా మంత్రులు written గా సమాధానం ఇచ్చేటట్లు చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ : Written గా, ఇవ్వడం విషయంలో ఆలోచిస్తాము.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : Written గా సమాధానం రాకపోతే cut motions యిచ్చి ప్రయోజనం లేదు.

మిస్టర్ స్పీకర్ : నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడి చెబుతాను.

శ్రీ బి. శంకరయ్య : 74 వ రూలుక్రింద ఇచ్చిన తీర్మానములు ఎప్పుడు వస్తాయి ?

మిస్టర్ స్పీకర్ : ఇవ్వాళ లేవు.

శ్రీ యం. నాగిరెడ్డి : Pending గా ఉన్నవి 16 లోపల వస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : చూద్దాం.

*శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి): అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖామాత్యులు సప్లిమెంటరీ గ్రాంట్సును శాసనసభముందు ప్రవేశ పెట్టారు. సప్లిమెంటరీ గ్రాంట్సు ఏసంవత్సరానికి చెందినవి ఆసంవత్సరమే రావలసిన ఆవశ్యకతను గురించి గత సంవత్సరం చెప్పడం జరిగింది. అదే Constitution కు ఉచితంగా ఉంటుందిగాని 1960-61కి చెందినవే కాకుండా 59-60 సప్లిమెంటరీ డిమాండ్సుకూడ యీ సంవత్సరం ప్రవేశపెట్టడం అనేది Constitution కు విరుద్ధమేమోననే అనుమానం మరల వెలిబుచ్చుతున్నాను. అది పెద్ద point గా తీసుకుని సమయమును వెచ్చించ దలచుకోలేదు. మంత్రిగారి దృష్టికి మాత్రం తీసుకువస్తున్నాను. బడ్జటు సందర్భములో చేసిన వాగ్దానాలు, మొదటినుంచి కార్యక్రమాలలో తీసుకొన్న బాధ్యతలను గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. నీటి పారుదల శాఖకు సంబంధించిన విషయాన్ని ఈ బడ్జెటు సందర్భములో token గా వందొకసారి, వందొకసారి మంజూరు ఇవ్వాలని మంత్రిగారు కోరారు. ఇప్పుడే శాసనసభలో నీటి పారుదల మంత్రిగారు మదాసు, ఆంధ్రరాష్ట్రాలకు సంబంధించిన ఒక ప్రాజక్టును తీసుకొంటున్నామనే విషయాన్ని శుభవార్తగాచెప్పడం హర్షించతగినదే. ఈనాడు ఇంకొక అశుభవార్త దాదాపుఅశుభ వార్తగానే కనపడుతోంది. తెలంగాణాలో పోచంపాడు ప్రాజక్టు చాల ముఖ్యమైనది. 4, 5 సంవత్సరాలనాడు ఏ పరిస్థితివుందో ఈనాడు అదే పరిస్థితివుంది అంతకంటె దిగజారిపోయిందనే చెప్పవచ్చు. దీన్నిగూర్చి ఆందోళన పరిస్థితులు ఏర్పడుతున్నవి. 15 కోట్ల రూపాయల ఖర్చుతోకూడిన ఈ పోచంపాడు ప్రాజక్టుయొక్క ప్రాముఖ్యతను గురించి దానిని medium project గా తయారుచేసి దానిని ఆచరణలో పెడదామని కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. దానిని ఆచరణలో పెట్టడానికి మనప్రభుత్వము వారు చాల ప్రయత్నించారు. కాని ఆ ప్రయత్నాలలో ముందుకు పోలేక పోయాము. ఆ ప్రయత్నాలు ఫలించడానికి అవకాశము లేకుండా పోతుందేమోననే భయపరిస్థితులు ఏర్పడ్డాయి. నైజాము

ప్రభుత్వ కాలములోనే గోదావరి నీరును ఉపయోగించడానికి ఒక పెద్ద ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ప్లాను వేశారు. తరువాత కడెము ప్రాజెక్టును తీసుకొని పూర్తిచేయడం జరిగింది. దానికి దక్షిణముగావున్న పోచంపాడు ప్రాజెక్టును నిర్మాణము చేస్తామని పథకము వేయడము, దానిని ఆచరణలో పెట్టడానికి పూనుకొనే సందర్భములో ఆంధ్రప్రదేశ్ అవతరించడం జరిగింది. తెలంగాణా ప్రజలకు జీవకర్రగా, ప్రాణప్రదముగావున్న ఈ పోచంపాడు ప్రాజెక్టును సాధించి రెండవ ప్రణాళికలో చేర్పించి, నిర్మాణము చేస్తామని చెప్పడం జరిగింది. మంత్రులు ప్రకటనలు చేశారు. వాటిని జ్ఞాపకము చేయవలసిన అవసరము లేదు. ఇక్కడ శాసనసభలోను, బహిరంగసభల్లోను, పత్రికా ప్రకటనద్వారాను ఇంతకు ముందు వున్న మంత్రి జె. వి. నరసింగరావుగారు, శ్రీ సంజీవరెడ్డి ఈ ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో చేర్పిస్తామని ప్రకటనలు చేశారు. అలాంటి స్పష్టమైన ప్రకటనలు చేయడానికి వారికి అప్పుడు అలాంటి ఆధారాలుండి ఇప్పుడు లేకుండా పోయినవా ? స్పష్టముగా తెలుసుకోకుండానే ఎందుకు ప్రకటనలు చేయవలసి వచ్చింది? పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి బొంబాయి ప్రభుత్వము అభ్యంతరాలు చెప్పడము, వాటిని తొలగించడానికి మన ఇరిగేషన్ మంత్రిగారు బొంబాయి వెళ్ళి రావడము, కొన్ని సమస్యలను పరిష్కరించుకొని వచ్చామని మన మంత్రి శ్రీ సత్యనారాయణరాజుగారు ప్రశ్నోత్తరాల సమయములో చెప్పడం జరిగింది. ఇప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వము తెచ్చిన ఆటంకాలు అంత వ్యతిరేకముగా ఈనాడు కనపడ్డములేదు. 1951 లో ఈ రాష్ట్రాలమధ్య కృష్ణా, గోదావరి నీటి పంపకం సమస్య వచ్చినపుడు ప్లానింగు కమిషన్‌వారిచ్చిన అవార్డును చూసినట్లయితే తెలుస్తుంది. 2, 3 వందల T.M.C. నీటివరకు మనము ఉపయోగించుకోడానికి వీలుగా అంత విలువయిన ప్రాజెక్టును కట్టుకోడానికి అవకాశమిచ్చారు. ఈనాడు ఆ పరిస్థితి ఏమి అయిపోయింది. 15 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి 60, 70 T. M. C. నీరును ఉపయోగించుకొనే దానికి ప్రాజెక్టును కట్టుకొందామని ప్రయత్నము చేస్తుంటే ఆ ప్రయత్నాన్ని కేంద్రప్రభుత్వము ఖచ్చితముగా అడ్డుకొంటున్నది. ఈ ప్రాజెక్టుతో 3 లక్షల పై చిల్లర ఎకరాలను సాగులోకి తీసుకొనివచ్చే ఆశతో ప్రజలు వున్నారు. ఈ వార్తను విని ముఖ్యముగా కరీమ్‌నగర్ జిల్లా ప్రజలు చాల విచారపడతారు. కరీమ్‌నగర్ జిల్లా ప్రజలకేకాదు, తెలంగాణా ప్రజలకే చాల బాధను కలిగించింది. ఈ సమయములోనే గట్టిగా ప్రయత్నించాలి. ఈ తరుణం మించినట్లయితే 3వ ప్రణాళికలోకూడ మనకు ఈ ప్రాజెక్టురాదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టును నిర్మించుకొంటున్నాము. అది భారత దేశములోనే పేరుగాంచిన పెద్ద ప్రాజెక్టు నాగార్జున సాగర్ ప్రాజెక్టును వంశధార ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో చేర్చి

కోన్నాము. తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌ను ఆచరణలో పెట్టుకోవాలి. ఈ వాదనలన్నీ కేంద్ర ప్రభుత్వము మనముందు పెట్టవచ్చు. ఇన్ని పెద్దప్రాజక్టులను నిర్మాణం చేస్తూవుంటే పోచంపాడు ప్రాజక్టును రెండవప్రణాళికలో చేర్చమంటారే అని ప్రశ్నించవచ్చు. ఆంధ్రదేశము వ్యవసాయదేశము, ఉత్పత్తినిఎక్కువచేయాలి. ఇక్కడ మనకు పెద్దపెద్ద పరిశ్రమలు లేవు. కోట్లకొలది రూపాయలు మనకు-ఆంధ్రదేశానికి-ఇచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తోందా అంటే లేదు. అన్ని రాష్ట్రాలకంటె మనరాష్ట్రానికే ఎక్కువడబ్బు ఇస్తున్నట్లుగా చేసే వాదన మంత్రులు కానివ్వండి, ప్లానింగు కమిషన్‌వారు కానివ్వండి, సరికాదని మనవి చేస్తున్నాను. అది సమంజసముగా వుండదు. వారి వాదనలో పసలేదు. ఆంధ్రదేశములో surplus గా వున్న ఆహారం ఎక్కడకు పోతోంది. ఇతరదేశాలకు పంపి లాభాలను ఆంధ్రదేశానికి సంపాదిస్తున్నామా ? మన రాష్ట్రములో surplus గా వున్న ధాన్యాలు కొరతగావున్న రాష్ట్రాలకు పోతున్నవికదా. అలాగే పోచంపాడు ప్రాజక్టుక్రింద ఉత్పత్తి అయిన సరుకులు ఆంధ్ర ప్రజలకేకాక అన్ని రాష్ట్రాలవారికి ఉపయోగిస్తాయికదా. మన రాష్ట్రములో పరిశ్రమలను ఏర్పాటుచేసి వేలాది ప్రజలకు ఉద్యోగాలను కల్పించే అవకాశము చేస్తున్నదా ? ఆ రంగాలలో ఆంధ్రదేశానికి అన్యాయం జరుగుతున్నప్పుడు వ్యవసాయమే ప్రధానమైన మన రాష్ట్రములో ఈ పోచంపాడు ప్రాజక్టును దృష్టిలోకి తీసుకోక పోవడం అన్యాయము. శాసనసభలోనే మనమంతా ఏకగ్రీవముగా తీర్మానాలు చేశాము. కాబట్టి పోచంపాడు ప్రాజక్టును రెండవ ప్రణాళికలో చేర్పించడానికి మన ప్రభుత్వమువారు తగు కృషి చేసారని నమ్ముతున్నాను. అయితే యింకో ముఖ్యమైన విషయ మొకటి చూడాలి. పెద్ద ప్రాజెక్టుల నిర్మాణ సమస్య వచ్చినపుడు వంశధారకు, పోచంపాడుకు కాని, లేక హైలెవెల్ కెనాల్‌కు, పోచంపాడుకుకాని పోటీఅనేది వుండరాదు. న్యాయంగా ఇవన్నీ మనకు కావాలి. పోచంపాడు ప్రాజెక్టుకు డబ్బు కావాలనే సమస్య వచ్చినపుడు తెలంగాణా సెక్యూరిటీలో 27 కోట్ల రూపాయలు వున్నాయి. వాటిని ఖర్చు పెట్టాలని మనం చెప్పినపుడు కేంద్ర ప్రభుత్వంవారు "కొత్తగూడెంలో ఫర్టిలైజర్ ఫ్యాక్టరి పెట్టటానికి సెక్యూరిటీ వుందంటారు. పోచంపాడుకు సెక్యూరిటీ డబ్బు వుందంటారు. 27 కోట్ల రూపాయలు ఎన్ని కార్యక్రమాలకు ఇస్తారయ్యా?" అని ప్రశ్నించవచ్చు. అందుచేత 'సెక్యూరిటీలు తక్కువగా వున్నాయి కాబట్టే మిగతాడబ్బు ఎక్కడనుంచి తెస్తాం' అని చెప్పి మనచేతులు మననెత్తిమీద పెట్టే పద్ధతి కాకుండా చరిత్రలో ఈ ప్రాజెక్టుగల ప్రాముఖ్యతను, వున్న అవసరాలను, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టును ఆచరణలోనికి తీసుకురావటానికి సెక్యూరిటీలో 4, 5 లక్షలు తక్కువ అయినా రాష్ట్ర ప్రభుత్వం యావత్తు

ఆంధ్రప్రదేశంలోవున్న నీటి పారుదల కార్యక్రమాలను పరిశీలించి పంపకాలను adjust చేస్తే ఏోచంపాడుకు డబ్బుకొరత వుండదు. అవసరమైతే న్యాయ బద్ధంగా, న్యాయసమ్మతంగావుండే పద్ధతులలో రైతులు, ప్రజానీకం త్యాగాన్ని చేయటానికి సిద్ధంగా వున్నారుకాని ఈ ప్రాజెక్టును మాత్రం వదులుకోటానికి సిద్ధంగాలేరు. అదే ప్రజలయొక్క అభిప్రాయమని మరొకసారి ఈ శాసనసభ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. రెండవ ప్రణాళిక పూర్తికాలేదు. మూడవ పంచవర్ష ప్రణాళిక యొక్క చిత్తు ముసాయిదాను తయారు చేస్తు న్నాము. రెండవ పంచవర్ష ప్రణాళిక యొక్క ప్రగతిని మనం చూశాము. ఈ ప్రణాళికలో ఏది చేర్చాలన్నా ఏవో ఆటంకాలు వస్తూ మూడవ ప్రణాళికలో చూడవచ్చు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గట్టిగా ప్రయత్నం చేసిన సమస్యను, పరిశీలించిన సమస్యను కేంద్రంవారు ఏదో కారణంతో మూడవ ప్రణాళికలో చూడవచ్చు. అంటే అది మన ప్రజలకు అంగీకారయోగ్యం కాదు. అందుచేత ఏవిధంగానైనా దానిని రెండో ప్రణాళికలోనే చేర్పించి మిగిలిన కార్యక్రమములన్ని స్పిల్ ఓవర్ స్కీమ్స్‌గా మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్పించే విషయాన్ని తిరిగి పరిశీలించాలని మనవిచేస్తున్నాను. నీటి పారుదల విషయాలు వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వం మీడియమ్ ప్రాజెక్టుల విషయంలో కూడా అభ్యంతరాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. వెనుక నైజాం ప్రభుత్వం 200 కోట్ల రూపాయల స్కీమును పెట్టి మంచిరియాలను మాంచెస్టర్ ఆఫ్ ఇండియాను చేస్తామని అనేక విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు, ఇరిగేషన్ ప్రాజెక్టు కార్య క్రమాలను చేపట్టింది. వారు industrial belt గా తయారు చేయటానికి plan తయారుచేశారు. అప్పుడు దానిని మేజర్ ప్రాజెక్టుగా చేయాలని అను కొన్నారు. అప్పటి మాటలనే పట్టుకొని అప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇది పెద్ద ప్రాజెక్టుకదా! అంతడబ్బు ఎక్కడనుంచి వస్తుంది? దీనికి ఆధారంలేదు. అని చెబుతున్నారు, రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వంకూడ శాసనసభలోనూ బైట కూడా చెప్పేది 'ఇది మీడియమ్ సైజ్ ప్రాజెక్టు మాత్రమే. ఇది 15 కోట్ల రూపాయల ఖర్చుతో అయ్యే ప్రాజెక్టుకాబట్టి డబ్బు లేదనే సమస్య లేకుండా తెలంగాణా సెక్యూరిటీలు వున్నాయని చెప్పి, ఒకసారి మన రాష్ట్ర ప్రభుత్వంతో అనేవారు, మరొకసారి బొంబాయి ప్రభుత్వంతో అనే పేరుతో వారిని ప్రార్థించి, వేడుకొని మనకువున్న నీటిపంపక సమస్యను పరిష్కారం చేసుకొని ఒక మార్గానికి వచ్చేటప్పటికి చివరకు కేంద్ర ప్రభుత్వం "మీది మేజర్ ప్రాజెక్టు. దానికి డబ్బు మేము ఇవ్వము. మీరు అబద్ధాలాడుతున్నారు. మీరు పెద్దపెద్ద foundations వేస్తున్నారు. మిమ్మల్ని నమ్మరాదు." అని శంకించే ధోరణిలో ప్రవర్తిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు నడవటం కష్టం. ఈ ప్రభుత్వం భవిష్యత్తును

ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికను వేసుకొని అంచెలవారిగా తయారు చేసుకోవచ్చు. ఆవిధంగా చేసుకొన్న కడం ప్రాజెక్టు కట్టుకొనటం నాశనం కావటం జరిగింది. Foundation వేసుకొనేటప్పుడే పది కాలాలపాటు వుండేటట్లుగా చేయాలి. అంతేకాని ఏదోవిధంగా చేశామంటే అవి ఇలాగే తయారవుతూ వుంటాయి. అలాగే మాకు పోచంపాడు కావాలని అడుగుతున్నాం. "మీరు మేజర్ ప్రాజెక్టు తీసికొంటున్నారు. దానికి 100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది." అనే వాదాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి త్రిప్పికొట్టటం సమంజసంగా లేదు. అందువల్ల మన ప్రభుత్వం తిరిగి కేంద్ర ప్రభుత్వంతో "ఇది మేజర్ ప్రాజెక్టుకాదు. 15 కోట్లతో అయ్యే మీడియమ్ సైజ్ ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు నిర్మాణంవల్ల రాష్ట్రానికి ఆర్థికంగా ఎటువంటి ప్రతిబంధకమూ లేదు. మేము ఖర్చుపెట్ట గలుగుతాం" అని గట్టిగా వాదించాలి. ఇప్పుడు ప్లానింగ్ కమీషనకు తాత్కాలిక అధ్యక్షులుగా త్రివేదీగారు వున్నారు. వారు మన రాష్ట్రానికి గవర్నరుగావుండి వెళ్లారు. వారు గవర్నరు పదవిలో వుండగా మా కరీంనగర్ జిల్లాకువచ్చి తమ నోటితో కరీంనగర్ జిల్లా ప్రజలకు ఒక వాగ్దానం చేశారు. "ఈ పోచంపాడు ప్రాజెక్టు మీకు ప్రాణప్రదమైన ప్రాజెక్టు. దీనిని అమలు పరుస్తాము," అని మాకు ఆనాడు వాగ్దానం చేసిననాడు ప్లానింగ్ కమీషన్‌లో మెంబర్‌గా వుంటూ-ఇప్పుడు తాత్కాలికంగా Chairman గా వున్నవారు-ఆనాటి వాగ్దానాన్ని మర్చిపోవటం, అంటే దానిపట్ల వారి బాధ్యతను విస్మరించి అది సాధ్యంకాదని ఆర్థిక సమస్యలను లేవదీయటం, న్యాయం కాదని ఈనాటి ప్లానింగ్ కమీషన్ వైఖరివల్ల స్పష్టపడుతున్నదని నేను చెబుతున్నాను. ఈ విషయాన్ని మరొక్కసారి ఖచ్చితంగా పరిశీలించి ఆంధ్ర ప్రజలు ఐక్యకంఠంతో అడుగుతున్న ఈ కోర్కెను తీర్చాలని మనవిచేస్తున్నాను. ఇక మైనర్ ఇరిగేషన్‌గురించి ఒకటి రెండు విషయాలను ప్రభుత్వదృష్టికి తీసుకు రావలసివుంది. మన రాష్ట్రంలో చిన్నరకం నీటిపారుదల సౌకర్యాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని అనేకసార్లు చెప్పుకొన్నాము. బ్లాకులకు సమితులకు వాటి బాధ్యతను అప్పగించి చెరువులు, కుంటల మరమ్మతులు చేయించి పంటలు పండించి ఉత్పత్తిని ఎక్కువ చేయటానికి అవకాశంవున్న ప్రతి స్కీమును వెంటనే తీసికోవాలని చెప్పటం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో మైనర్ ఇరిగేషన్ కొరకు వేరే ఒక సూపరింటెండింగ్ ఇంజనీరు వున్నారు. జిల్లాలలో అవసరమైన కార్యక్రమాన్ని చేయటానికి 3, 4 ప్రాజెక్టులు తీసుకోవటానికి ఒక సూపరింటెండింగ్ ఇంజనీరు, ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఒక అసిస్టెంట్ ఇంజనీరు, వీరి ముగ్గురిక్రింద కొంత staff వుంటే వీరు ఒక్క కరీంనగర్ జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాన్ని రెండు సంవత్సరాలలో సగం పనికూడా చేసే

పరిస్థితిలో లేరు. వారితో మాట్లాడితే, చర్చిస్తే నాకు తెలిసింది. "వేసుకొన్న స్కీములకు ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయటానికి, సర్వేచేయటానికి ఈ రెండు పనులతో రెండవ పంచవర్ష ప్రణాళికాకాలం దాటిపోతున్నది" అని. అవి మూడవ ప్రణాళికలో spillover schemes గా వస్తున్నాయి. కరీంనగర్ జిల్లాలో జ్యంత్యాల తాలూకాలో 'జంగిలనారా' అని, మెట్టపల్లి తాలూకాలో బొమ్మలవాగు అని ఇలాంటి ప్రాజెక్టులను రెండో ప్లానులో తీసుకొన్నాము. వాటికి అప్పటి మంత్రిగారైన శ్రీ J. V. నరశింగరావు గారు ప్రారంభోత్సవం చేశారు. వాటికి ఇప్పటికి ఎస్టిమేషన్సులేవు. కట్టటం ప్రారంభం కాలేదు. అలాంటి పరిస్థితులలో ఇర్రిగేషన్ కార్యక్రమం నడుస్తుంటే దానికి కారణం దానికివున్న సిబ్బంది ఏమాత్రం చాలకపోవటమే. Minor irrigation విషయములో శిర్సిల్ల తాలూకాలో నిమ్మపల్లివద్ద ఒక ప్రాజెక్టును కట్టటానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో include చేశారు. దానికి కావలసినటువంటి కార్యక్రమాలు జరుపుతున్నారు. కార్యక్రమాలు అంటే estimates వేశారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోగా ఆ పనులు పూర్తి కాకపోతే తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలములోకూడా అవి పూర్తి అవుతాయో, లేదో అనే అనుమానము కలుగుతున్నది. అందువల్లనే ఈ Irrigation demand క్రింద token grant గా నూరు రూపాయలను శాంతను చేయమని కోరుతున్నాను. ఈ కార్యక్రమములకు సంబంధించిన చర్యలు చాలా జాప్యముగ జరుగుతున్నవి గనుక ప్రభుత్వం ఇకముందు అయినా జోక్యము కలుగజేసుకొని, అవి త్వరలో పూర్తి అయ్యేటట్లుగా చూడమని కోరుతున్నాను. ఈ సంవత్సరములో ఈ పనులు కనీసము నూటికి 60 వంతులు అయినా పూర్తిచేయవలసిందిగా కోరుతున్నాను. పోచంపాడు ప్రాజెక్టు విషయమును గురించి తెలంగాణా ప్రజలకు ఆశాభంగం కలుగకుండా చేయాలని, ప్రభుత్వము శ్రద్ధ వహించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. నరసింగరావు : (హుజూరాబాద్-జనరల్) అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన supplementary demands లో భూసమస్యలువర్గాలనుగురించిచెప్పబడియున్నవి, ఇవిచాలా ముఖ్యమైనవిషయములుగనుక వారు వాటినన్నింటినిinclude చేసినందుకు వారిని నేనుప్రత్యేకంగాఅభినందించుచున్నాను. ఈ demands లో ఇంకను Technical Education గురించి లావుణీ భూములనుగురించి చెప్పబడియున్నది. లావుణీ భూములను ఒక సంవత్సరము లోపలనే పేదవారికి పట్టాలిచ్చి కార్యక్రమము పూర్తిచేయమని ఉత్తరువులు ఇచ్చినట్లు రెవిన్యూమంత్రిగారు చెప్పియున్నారు. అందుకు ప్రత్యేక సిబ్బంది వేయుటానికి, financial commitment ఈ supplementary demands లో

provide చేసినందుకు ఆర్థిక మంత్రిగారిని అభినందిస్తున్నాను. మిత్రుడు శ్రీ సి హెచ్. రాజేశ్వరరావుగారు పోచంపాడు ప్రాజెక్టుయొక్క ప్రాముఖ్యతను గురించి ఇప్పుడే చెప్పియున్నారు. ఆ ప్రాజెక్టునుగురించి నేనుకూడ మాట్లాడవలెననే ఉద్దేశ్యముతో నేను మాట్లాడటానికి అనుమతి ఇవ్వవలసిందిగా అధ్యక్షుల వారిని కోరియున్నాను. వారు అనుమతి ఇచ్చినందులకు సంతోషిస్తున్నాను పోచంపాడు ప్రాజెక్టునుగురించి నాకు తెలిసినంతవరకు ఇప్పటికి 20 సంవత్సరముల పైగా ప్రజలు ఆందోళన చేస్తూఉన్నట్లు నేను గుర్తించగలిగాను. నా చిన్నతనములో నేను కరీంనగర్ హైస్కూలులో నాలుగు, అయిదు తరగతులు చదువుకున్నప్పుడు నేను కరీంనగర్ నుంచి వరంగల్లుకు పోయేరోడ్డు పొడుగునా Godavari North Canal Crossing అని బోర్డులమీద వ్రాసి తగిలించి ఉండడము చూచేవాడిని. దీనినిబట్టి ఈ ప్రాజెక్టునుగురించి అప్పటికే ఆలోచనలో ఉన్నదని నేను గుర్తించగలిగాను. కాబట్టి ఈ ప్రాజెక్టునుగురించి ప్రజలు ఆందోళన చేయడము సుమారు 25 సంవత్సరములకుపైగానే ఉన్నట్లుగా మనకు బోధపడుతున్నది. ఇంత కాలము జరిగిపోయినను ఈ ప్రాజెక్టునుగురించి ప్రభుత్వము శ్రద్ధ తీసుకున్నట్లు కన్పించదు. ఈ ప్రాజెక్టును కట్టించినట్లైతే తెలంగాణా ప్రాంతములో సుమారు ఆరుజిల్లాలకు ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టుద్వారా కరీంనగర్, వరంగల్లు, నల్గొండ, ఖమ్మం, నిజామాబాదు, ఆదిలాబాదు, ఈ ఆరు జిల్లాలకు నీరు పారుదల చేయించగల అవకాశము ఉన్నది. అటు నాగార్జునసాగర్ ప్రాజెక్టు. నిజాంసాగర్ ప్రాజెక్టు మాదిరిగా, ఇదికూడ మన ఆంధ్రప్రదేశ్ కు ఎంతో ముఖ్యమైనది, పెద్ద ప్రాజెక్టులలో పెద్దదిగ ఏర్పడగలదు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే. మన ఆంధ్ర ప్రదేశ్ కు ఆహార ధాన్యాదులను పండించుకోటానికి, రాష్ట్రమును సశ్యశ్యామలముగ చేసుకునే అవకాశము ఏర్పడుతుందనే ఆశాభావము వెల్లడిస్తున్నాను. తిండి గింజలకు కొరత అనేది ఉండదు. Surplus State గా ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టుద్వారా First crop క్రిందనే 20 లక్షల ఎకరములు Second crop లో 5, 6 లక్షల ఎకరములలో సేద్యము జరిగే అవకాశము లున్నవని గట్టిగా చెప్పగిలను ఇంతే కాకుండా Powerproject కూడ తయారు చేసుకోవచ్చును. ఒక లక్ష 25 వేల కిలోవాట్ల పవర్ ను తయారు చేసుకోవచ్చును. ఈ ప్రాజెక్టును గురించి ఇదివరకు ఎన్నోసార్లు సర్వే చేయించారు. ఇంత జరిగినను, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వము అంగీకరించినట్లులేదు. ఈ పెద్ద ప్రాజెక్టుకోసము సుమారు నూరుకోట్లు ఖర్చు చేయవలసి వచ్చినందువల్ల, ఇంత సొమ్ము మేము ఖర్చుచేయలేము, దీనిని Medium size Project గా కట్టించుకోమని కేంద్రప్రభుత్వము వారు చెప్పడము జరిగింది. Medium Project కోసము సర్వే చేయించి కట్టించటానికి సుమారు 15 కోట్లదాకా ఖర్చుచేస్తే, అది తయారు అవు

తుందని estimates తయారుచేయించి ప్లానింగుకమిషనకు పంపించడముజరిగింది. అయిదు కోట్ల రూపాయలతోనే మూడు సంవత్సరములలోగా దీనిని తయారు చేసుకోవచ్చు. Medium Size Project ను తయారు చేసుకుంటే సుమారు 3 లక్షల60 వేల ఎకరములు సేద్యము అవుతుంది. అదిగూడ ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 5, 6 తాలూకాల ఆయకట్టు తయారు అవుతుంది. ఈ మొత్తము భూమిలో 3/4 వరి పంట దీనివల్ల మన ప్రభుత్వానికి అయిదుకోట్ల రూపాయల విలువగల ధాన్యము పండుతుంది. ఇటీవల అమెరికా నుంచి 500 మిలియనుల టన్నుల ధాన్యం మన ప్రభుత్వము దిగుమతి చేసుకోబోతున్నదని పత్రికలల్లో చూచాను. అలాగైతే మనకు Foreign Exchange ఎంతో అవసరమై యుంటుంది. ఇంతటి ప్రాజెక్టులు నిర్మించుకుంటే, మనము విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన అవసరమే ఉండదు. Foreign Exchange కోసము మన ప్రభుత్వం ఎంత ఒత్తిడి పడవలసి వస్తుందో గుర్తించ గోర్తాను. ఈ ప్రాజెక్టును త్వరలో నిర్మించుకుంటె మూడు సంవత్సరములలోనే 3 × 5 = 15 కోట్లు Foreign Exchange సంపాదించ వచ్చును. నేను మంత్రులతో మాట్లాడినప్పుడు పది పదిహేను సంవత్సముల నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినను వారు ఒప్పుకోకుండా ఉన్నారని అర్థము చేసుకోగలిగాను. కొద్ది రోజుల క్రిందనే ఒరిస్సా ప్రభుత్వము వారితో ఈ ప్రాజెక్టు విషయములో ఒప్పందము కుదిరిందని తెలిసింది. ఏది కుదిరినను కేంద్ర ప్రభుత్వము ఒప్పుకోనవలసి యున్నది గదా! Technical Objections ఏమీ లేవని ఒప్పుకున్నారు. ఇకపోతే financial Commitment ను గురించే ఆలోచించాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ విషయములో తృతీయ పంచవర్ష ప్రణాళికలో spill-over schemes క్రింద సుమారు అయిదారు కోట్ల రూపాయలు కావలసియున్నది. ఇవి గాక ఇంకా ఇతర స్కీములు ఉన్నవి. అది గాక తుంగభద్ర హైలెవెల్ కాలవ- వంశధార ప్రాజెక్టు ఉన్నది. ఇన్ని ప్రాజెక్టులు ఉన్నప్పుడు వీటన్నిటికి డబ్బు ఎక్కడినుంచి వస్తుంది, మేము భరించలేము అని కేంద్ర ప్రభుత్వమువారు అంటున్నారు. అందువల్ల ఈ పోచంపాడు ప్రాజెక్టును తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద కూడ నిర్మించుకోటానికి కేంద్ర ప్రభుత్వము అంగీకరించేటట్లు లేదు. దీనివల్ల మన ప్రభుత్వాలు చేసే ప్రయత్నము చాలడము లేదనే నా అభిప్రాయము-ఇది దృష్టిలో పెట్టుకొనే, ఇటీవల కరీంనగర్ జిల్లాలో, తెలంగాణా నుంచి వస్తున్న అందరు M. L. A. లు, ఇతరులు అందరము సమావేశమై, ఒక పెద్ద ఆందోళన ప్రజలలో లేవదీయాలని నిర్ణయించుకున్నాము. ప్రభుత్వము కూడ Financial aspect ను కూడ దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టు విషయమై ఒక strong case ను తయారు చేసి కేంద్ర ప్రభుత్వం ఎదుట పెట్టవలసిందిగా కోరుతున్నాను. మనకు తెలంగాణా securities ఉన్నవి. వీటితోపాటు

మన ఆర్థిక మంత్రిగారు కూడ మాకు ఒక నోటు వ్రాసిఇచ్చారు. దానివల్ల ద్వితీయ పంచ వర్ష ప్రణాళిక ద్వారా మిగులు సొమ్ము సుమారు, 20 కోట్లదాకా ఉండ వచ్చునని తెలుస్తున్నది. ఇంతే కాకుండా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలము లోనే దేవనూరు ప్రాజెక్టుకూడ చేర్చబడియున్నది. ఇప్పుడు దానిని defer చేశారు. అది defer చేసినందు వల్ల దాని కోసము allot చేసినది. 10 కోట్లుకూడ మిగులు తుంది. అదియేమవుతుంది దానిని కూడా పోచంపాడుకు ఉపయోగించ వచ్చునని ఆశపడుతున్నాము. మనవి ఉన్న మొత్తము 14 ప్రాజెక్టులలోను 3 ప్రాజెక్టుల కొరకు మాత్రమే డబ్బు శాంక్షను అయినది. మిగిలిన 11 ప్రాజెక్టులు కూడా Consideration లో ఉన్నట్లు తెలిసింది. ఇందులో కొన్ని యింకా investigation stageలో ఉన్నవి. తెలంగాణాలో కావలెనని అనుకున్న medium project ముఖ్య మైనది దేవనూరు ప్రాజెక్టు. ఇప్పుడు దానిని defer చేశారు. అదిగూడ తీసుకోకుండా ఉన్నప్పుడు, ఈ మిగిలే సొమ్మునంతయు పోచంపాడు ప్రాజెక్టుకు ఖర్చు చేయ వచ్చును. ఇలాంటి పరిస్థితులు ఉన్నవని ప్రభుత్వానికి తెలిసి ఉన్నప్పుడు మన ప్రభుత్వము పోచంపాడు విషయమై ఒక strong case కేంద్ర ప్రభుత్వము ఎదుట ఎందువల్ల పెట్టలేక పోయిందో అర్థము కావడము లేదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద defer అయ్యేటటువంటి ప్రాజెక్టులు, ఇతర స్కీములు take up చేయడము లేదని తెలుస్తున్నది. ఇప్పటికే కొంతసొమ్ము ద్వితీయ ప్రణాళిక క్రింద preliminay investigation క్రింద ఖర్చు చేసినట్లుగా తెలుస్తున్నది. ఇప్పుడు అవి అన్నీ ఆపివేయదలచు కున్నారు. కాబట్టి వాటి క్రింద శాంక్షను చేసిన allotmets అన్ని మిగిలి పోతున్నవి. అవి అన్ని కేంద్ర ప్రభుత్వము అంగీకరించక పోతే, వాటి కోసము ఖర్చు చేయవలసిన సొమ్మును ఈ ప్రాజెక్టు క్రింద ఖర్చు చేయటానికి వీలుగా ఉంచే శాసనసభ యొక్క ఏకగ్రీవముగా అంగీకరించే ఒక తీర్మానము ద్వారా కేంద్ర ప్రభుత్వము యొక్క అంగీకారమును పొంద వలసిందిగా కోరుతున్నాను. దీని వల్ల తెలంగాణాలో ఉన్న ఆరు జిల్లాలకు ఉప యోగించ గలదని కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్ప గోరుతున్నాను. ఈవిషయమును మన రాష్ట్ర ప్రభుత్వము అంగీకరిస్తే, ఒక Non-official resolution ను ప్రవేశించ పెట్టి చర్చించవచ్చు. ఈ విధముగచేస్తే. కేంద్ర ప్రభుత్వానికి ఏలాంటి ఆక్షేపణ ఉండదని నాకు గట్టి నమ్మకముగ ఉన్నది. "Where there is a will there is a way" అన్నట్లు ప్రభుత్వము కొంత శ్రద్ధ తీసుకుని మనకు financial గా గాని, technical గా గాని ఏలాంటి objections లేవని కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేసేటట్లైతే, కేంద్ర ప్రభుత్వము తప్పకుండా అంగీకరిస్తుందను కుంటాను. ఇంతకు తప్ప వేరు మార్గము లేదని నా విశ్వాసము. ఈ సూచనను ముఖ్యంగా తెలంగాణా శాసన సభ్యులు పార్టీ విభేదాలు లేకుండా అందరు ఏక

గ్రీవముగ అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. ఈ పోచంపాడు ప్రాజెక్టు విషయములో పార్టీ విభేదాలు ఏమీ లేవు. అందరము కలసి ఏకగ్రీవముగ తీర్మానము ప్యాసు చేయవచ్చు. తద్వారా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయటానికి అవకాశ మేర్పడుతుంది.

తరువాత లావునీ భూముల విషయమును గురించి ఒక్క విషయము మనవి చేయదలచుకున్నాను. ఈ భూములను assign చేయటానికి ప్రభుత్వము special staff ను నియమించింది Special staff కోసము అయ్యే ఖర్చుకూడ ఆర్థిక మంత్రిగారు ఈ supplementary demands లో provide చేశారు.

భూముల assignments విషయములో నేను కూడ కొన్ని సూచనలను ఇచ్చాను. ఇదివరకు తెలంగాణాలో, గత హైదరాబాదు ప్రభుత్వము క్రిందలావునీ కమిటీలను ఏర్పాటు చేశారు. వారియొక్క సూచనలను ఆ ప్రభుత్వము అంగీకరించటానికి ఒప్పుకున్నది. ఈ ప్రభుత్వము ఏర్పడిన తరువాత ఆ కమిటీలు అనవసరమని వాటిని తీసివేశారు. ఈ భూములను assign చేసే విషయములో ప్రభుత్వోద్యోగస్థులలో, ముఖ్యంగా Lower levels లో corruption ఎక్కువగ యున్నది. ఈ corruption ఏవిధముగ పరిణమిస్తున్నదంటే, భూములయొక్క occupation ఒకరికి ఉంటే, వారిని తప్పించి ఆ భూములు ఇంకొకరికి ఇవ్వడము, ఒకరి పేర కబ్జా ఉంటే అది తప్పించి కబ్జా ఇంకొకరికి మార్చడము ఈవిధమైన ఇబ్బందులు కలుగజేయడం కూడ జరుగుతున్నది. రికార్డులుకూడ చూపించకుండా మాపు జేయడము కూడ జరుగుతున్నది. నాకు అనుభవము ఉన్నంతవరకు కొన్ని కేసులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినాను. తహశీలుదారుకు, కలెక్టరుకు కూడ చెప్పియున్నాను. ఆ కేసులలో occupation ఒకరికి ఉంటే, ఖబ్జా ఒకరిపేరట ఉంటే అవి మార్చి పట్టాలు ఇంకొకరికి ఇచ్చారు. ఆ విషయములో వారు అప్పీలు చేసుకోలేకపోవడమువల్ల, చివరికి దెబ్బలాట దాకా పోయి కొంతమంది చావడము కూడ జరిగినది. అలాంటి పొరబాట్లు జరగకుండా చూడాలి. గతములో ఏర్పాటు చేసిన Lavuni Committees ను వేయటానికి ప్రభుత్వము అంగీకరించకపోతే, కనీసము ఆయా Constituencies లో ఉన్న MLA లతోనైనా వారితో సంప్రదించి assign చేసే అవకాశము అయినా కల్పించాలని కోరుతున్నాను. రెవిన్యూ అధికార్లు, ఆయా గ్రామాలకుపోయి, అక్కడ భూములు ఎవరిపేరట కబ్జా ఉన్నదో, ఎవరి occupation లో ఆయా భూములు ఉన్నవో అవి అన్నీ లోకల్‌గా విచారించి, న్యాయ సమ్మతముగ assign చేసే ఏర్పాటు చేయటానికి ప్రభుత్వము ఉత్తరువులు ఇవ్వాలని కోరుతున్నాను. Assignment final గా చేసే ముందు వీలుఅయినంతవరకు భూముల కబ్జాలు, occupation గురించి

బహిరంగపరచి assignment confirm చేయడము మంచిది. ఈ assignment కొరకు నియమించబడే రివిన్యూ అధికార్లకు strict instructions ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

తరువాత Corruption ను గురించి ఒక్క విషయము మనవిచేస్తున్నాను. దీని నివారణకు ఎవరినో Special Officer ను నియమిస్తున్నామని గత సమావేశములో ముఖ్య మంత్రిగారు చెప్పియున్నారు. ఈ మధ్య కేరళ ప్రభుత్వమువారు కొన్ని చర్యలు తీసుకొన్నట్లుగా పత్రికలలో చూచాము. రాష్ట్రమును divisions గా విభజించి corruption officers ను headquarters లోనే ఉంచే ఏర్పాటు చేశారని వింటున్నాము.

Anti-corruption Department వారు కేవలం headquarters లోనే ఉంటారు. కొన్ని కొన్ని విషయాలు వాళ్ళ నోటీసుకు తీసుకొని వచ్చి, ప్రభుత్వము వాటిని refer చేసినట్లయితే, వారు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతే కాకపోయినా, ప్రతి జిల్లాకు కాకపోయినా, కనీసం 2,3 జిల్లాలకొక కేంద్రమైన ఏర్పాటుచేసి, దానికొక special staff నియమించి వారిద్వారా ఈ కార్యక్రమాన్ని సాగించినట్లయితే, అందరికి చాలా అందుబాటులో ఉంటుంది. చాలా తొందరగా ఈ corruption అరికట్టె అవకాశం ఉంటుంది. కేవలం లంచాలు తీసుకునే వాళ్ళనే శిక్షించడం కాకుండా, dereliction of duty కి కూడా, అంటె ఏమీపని చేయకుండా, వ్యవహారాలు dispose off చేయడంలో చాలా జాగుచేయడం, ఇటువంటి విషయంలో కూడా తగిన చర్య తీసుకొని అటువంటి వారిని శిక్షించవలసి యుంటుంది. ఈ విషయంలో కూడా మనం తగుచర్య తీసుకోకపోతే, లాభంలేదు. ఎక్కడైతే purpose గా అనవసరంగా delays జరుగుతాయో అటువంటి చోట్ల ఆయా concerned parties డబ్బుఇవ్వడం జరుగుతుంది.కనుక అటువంటి delaysకూడా జరగకుండా,ఆఫీసర్లు స్వయముగా కల్పించుకొని చూడవలసియున్నది. రెండవది,complaints ఏవైన వచ్చినట్లయితే, వాటిమీద enquiry చేయవలసి యుంటుంది. ఈ విషయంలో కేరళలో అనుసరిస్తున్నటువంటి విధానం చాలా బాగున్నదని నాకు అనిపిస్తున్నది. మనం ఆవిధంగా చేస్తే బాగుంటుంది. అంతేకాదు అటు బొంబాయి ప్రభుత్వములో ఉన్న పద్ధతిని కూడా study చేసి, ఆ రెండు పద్ధతులను క్రోడీకరించి ఈ corruption ను రూపుమాపే కొరకు ప్రభుత్వము మంచి సంస్కరణలు నెలకొల్పవలెనని కోరుతున్నాను.

తరువాత, medical college గురించి, తిరుపతిలో రేపు 25వ తేదీన మన మాజీ ముఖ్యమంత్రిగారు ఒక collegeకు ప్రారంభోత్సవం చేయబోతున్నట్లు

పత్రికలలో చదివాము. అది చాలా సంతోషించవలసిన విషయము. దానికి కావలసిన provision కూడా ఇందులో పెట్టారు. అంతేకాకుండా, తెలంగాణాలో, వరంగల్లులో private bases మీద వద్దైతే Medical College ప్రారంభించారో దానికి ఇందులో 50 సీట్లు తీసుకొన్నందుకు ప్రత్యేకంగా ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ 50 సీట్లు తీసుకోవడం మాత్రమే కాకుండా, వచ్చే సంవత్సరంకూడా కొన్ని సీట్లు, ఇంకొక సంవత్సరం కూడా మరికొన్ని సీట్లు తీసుకొని దానిని ఒక మంచి College గా రూపొందించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక Co-operative Department లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. కేవలం official stage లోనే కాకుండా, non official stage లో కూడా, చాలా అవకతవకలు జరుగుతున్నాయి. Non-official interfere అయి, అవకతవకలు చేస్తూఉంటె, officials ఊరికే ఉండడంకూడా తప్పే. మనం ప్రజలకు ఈ co-operative movement పైన చక్కని విశ్వాసం కలిగించాలంటె ఈ సొసైటీలను చాలా బాగుగా నడిపించవలసిన అవసరమున్నది. అందుచేత ఇతరచోట్లకూడా ఈ co-operative movementను establish చేయవలసి ఉంటుంది. ఇప్పుడు tappers విషయంలో Marketing socities విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. vested interests తయారవుతున్నాయి. దీనివల్ల ప్రత్యేకంగా ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వస్తుంది. ముఖ్యంగా tappers societiesలో group societies ఎప్పుడైతే పెట్టారో, అప్పుడు అవి సక్రమంగా నడుస్తున్నట్లు లేదు. లక్షలకొలది వేలకొలది రూపాయలు arrears పెట్టడం, వాళ్ళ ఇష్టం వచ్చినట్లు ఆ సొసైటీలలో పనిచేసి డబ్బు ఖర్చు పెట్టడంవల్ల ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వస్తుంది. అందుకొరకు అటువంటి group societies కు ఇవ్వకుండా, individual societiesకు ఇచ్చినట్లయితే, బాగుంటుందనే విషయం నేను మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. గున్నయ్య(పాతపట్నం-రిజర్వుడ్): అధ్యక్షా, ఈ బడ్జెటును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. నాకు సుస్తీగా ఉన్నప్పటికీ, డాక్టరు మాట్లాడవద్దు అన్నప్పటికినీ, ఇది అతిముఖ్యమైన విషయం కాబట్టి మాట్లాడుతున్నాను. పూజ్యులు మంత్రిగారు ఈ విషయంలో సరియైన సమాధానం చెప్పుతారని ఆశిస్తున్నాను. మా జిల్లాకు సంబంధించినంతవరకు, వంశధారనది ఉన్నది. దానికి regulators కట్టాలని మా జిల్లా ప్రజలందరికి ఎన్నోతరాలనుంచి ఆశ ఉన్నది. కాని ఇప్పుడు గొట్టదగ్గర

Reservoir కట్టిస్తారని అంటున్నారు. అది వద్దనలేదు. కాని దానివల్ల 30
గ్రామాలు మునిగిపోతాయి. అది ఇద్దరి అసెంబ్లీ సభ్యులకు సంబంధించినటువంటి
ప్రాంతము. దాన్నిగురించి ప్రభుత్వానికి టెలిగ్రాములు వస్తున్నాయి. అవి
ప్రభుత్వానికి అందిఉంటాయని అనుకొంటాను. ఇదివరలో పూజ్యులు సంజీవరెడ్డి
గారు, జె. వి. నరసింగరావుగారు అక్కడ tour చేసి మా కష్టసుఖాలు చూసి
వచ్చారు. గొట్టదగ్గర, సంగడిదగ్గర regulators కట్టినట్లయితే, లక్ష ఎకరాలు
భూమి కలిసివస్తుంది, దానికి 6 కోట్లు అయితే చాలు. ఆవిధంగా చేసినట్లయితే,
50 వేల ఎకరాలలో రెండవపంటకూడా వస్తుంది. ఇంకొక 6 కోట్లు ఖర్చుపెట్టి
నట్లయితే, మా జిల్లాలో ఉన్నటువంటి చిన్నచిన్న ప్రాజెక్టులన్నీ కట్టవచ్చు.
Regulators ముఖ్యంగా అవసరం. ఇప్పుడు రెండు నియోజక వర్గాలలోని
గ్రామాలు; సుమారు 26 వేల ఎకరాల భూమి మునిగిపోతుంది. వాటికి 6, 7,
కోట్ల రూపాయలు, నష్టపరిహారంగా ఇవ్వవలసియుంటుంది. 30 గ్రామాలలో
మంచి మంచి భవనాలు కట్టుకొన్నారు. వాటికి 1, 2 కోట్లు ఇచ్చుకోవాలి.
ఈలాంటి ప్రాజెక్టుకు ప్రభుత్వము పూనుకోవడం అంతమంచిది కాదని నా అభి
ప్రాయము. కనుక, 6, 7 కోట్ల రూపాయలతో దయచేసి గొట్ట, సింగడిదగ్గర
బ్యారేజిలుకట్టి లక్ష ఎకరాలు భూమి కలిసి వచ్చేటట్లు చేయవలెనని కోరుతున్నాను.
అదేకాకుండా ఇంకా శ్రీకాకుళంలో ఇచ్ఛాపురం దగ్గర నుంచి ఉన్నటువంటి
ప్రాజెక్టులన్నీకూడా ఈ డబ్బుతోటి కట్టి ఇవ్వవచ్చు. అందుచేత మా జిల్లాలో
తప్పకుండా ఈ రెండు బ్యారేజీలు కట్టి, మెలియాపుట్టిదగ్గర ఒక రిజర్వాయరు
కట్టి ఆ తాలూకాలోఉన్న ప్రజల క్షేమమునకు తోడ్పడవలెనని పూజ్యులు ఆర్థిక
మంత్రిగారిని నేను హృదయపూర్వకముగా ప్రార్థిస్తున్నాను. అవిధముగా మా
ఇద్దరి నియోజక వర్గములకు సహాయం చేయివలెనని కోరుతున్నాను. ఈ రోజున
మేము M.L.A. లు అయినప్పటికిని, తరువాత ఇంకెవరైనా రావచ్చును.
ఎవరు ఉన్నానరే, ఆ నియోజక వర్గములకు ఆ విధమైన సహాయం తప్పక చేయ
వలసియున్నది. అందుచేత ఈ విషయాన్ని పునరాలోచించి, మా జిల్లాకు అటువంటి
నీటి సౌకర్యాలను కలిగించడానికి తగిన ఏర్పాట్లు చేస్తారని వినయపూర్వకముగా
ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ యస్. వెంకయ్య (అద్దంకి): అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ డిమాం
డ్సులో ధాన్యం సరఫరాచేయుటకు కొంత మొత్తము ప్రత్యేకించబడిఉన్నది. ఆహార
ధాన్యాలు చౌక డిపోలద్వారా సరఫరా చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని
సూచించారు. అందుకు కొంత మొత్తం కూడా కేటాయించారు. చౌక డిపోలు
అనవసరం అని అనడం లేదు, ఎక్కువగా కావలసినదే; కాని ప్రభుత్వం ధాన్యం

కొనడం డిసెంబర్ నెలలోనే ప్రారంభించాలి. డిసెంబరు, జనవరి నెలలలో తగినంత ధాన్యం లభిస్తుంది, ఎక్కువ డబ్బు వృధాగా తగలేయాల్సిన అవసరం ఉండదు. డిసెంబరు నెలలో పంట రాగానే ఎంత ధరకు కావాలంటే అంతకు అమ్మడానికి రైతులు సంసిద్ధముగా ఉంటారు. అటువంటి సమయంలో ధాన్యం కొనకుండ తరువాత విపరీతంగా ధర పెట్టికొని ఎందుకు డబ్బు ఖర్చు చేయవలెనో నాకు అర్థం కావడంలేదు. అందువల్ల డబ్బు వృధాగా దుబారా చేయవలసిన అవసరం లేకుండ, ధాన్యాన్ని డిసెంబరు, జనవరి నెలలలో కొనవలెనని కోరుతున్నాను.

తిరుపతిలో హోమియోపతి కాలేజి నెలకొల్ప బోతున్నారని, విజయవాడలో ఒక పెద్ద హాస్పిటల్ నిర్మాణం జరగ బోతుందని, ముమ్ముందు కళాశాల స్థాపనకు అవకాశం ఉంటుందనే సూచనలు చాల సంతోషకరమైనవి. అయితే గ్రామాలలో వైద్యుల కొరత చాల ఎక్కువగా ఉన్నది; వైద్యుల సంఖ్యను పెంచాలి. అందువల్ల మెడికల్ కాలేజీలను ఎంత హెచ్చుగా పెంచుతూఉంటే అంత వైద్యుల సంఖ్య హెచ్చి చౌకగా వైద్యం ప్రజల అందుబాటులో ఉండేందుకు వీలున్నది. దేశంలో లాయర్సు చౌకగా తమసలహాలను అందించడానికి ఎట్లా అవకాశం వస్తోందో అట్లాగే తమవైద్యాన్ని ప్రజలకు సులభముగా అందించుటకు డాక్టర్సు హెచ్చు సంఖ్యలో చదివి ఉత్తీర్ణులు అయి ప్రాక్టీస్ పెట్టుకొనుట అవసరం. అందువల్ల వైద్యకళాశాలలు పెంచుతున్నందుకు నేను సంతోషపడుతున్నాను. అయితే యిప్పటికీ మనదేశంలో హెచ్చు మంది ఆయుర్వేద వైద్యం ద్వారానే చికిత్స పొందుతున్నారు. అనేక జిల్లాలలో ఇంగ్లీషు వైద్యశాలలకన్న, ఆయుర్వేద వైద్యశాలలు హెచ్చుగా ఉన్నవని ప్రభుత్వానికి తెలిసే ఉంటుంది. గుంటూరు జిల్లాలో ఆయుర్వేద వైద్యశాలలు హెచ్చుగా ఉన్నవి. అందువల్ల ఆయుర్వేదంలో విలేజి వైద్య ట్రైనింగ్ రెండు మూడు మాసాలు ట్రైనింగ్ యిచ్చిగాని, లేక అనుభవం ఉన్న వారినిగాని అక్కడ వైద్యులుగా నియమించడం జరుగుతోంది. తగిన శిక్షణ లేనందువల్ల ఆ వైద్యం ఎక్కువ ఉపయోగం లేకుండా ఉంటోంది. అలాంటప్పుడు ఆయుర్వేద కళాశాలలు స్థాపించడం ఎంతో అవసరంగా కనపడుతోంది. ఆయుర్వేద వైద్యం వల్ల లాభం ఉన్నదా, లేదా, అనే ప్రశ్న వస్తే మా గ్రామంలో నా అనుభవంలో చూస్తే ఆయుర్వేద వైద్యశాల బాగా పనిచేస్తోంది. L. I. M. డాక్టర్ పని చేస్తున్నాడు. అక్కడ అనేక మంది డాక్టర్సు వచ్చారు. స్వచ్ఛమైన ఆయుర్వేద వైద్యులు వచ్చారు. తరువాత రెండు వైద్యాలు తెలిసిన డాక్టర్సు వచ్చారు. కాని అల్లోపతి వైద్యంవల్ల నివారింప బడని రోగములు ఆయుర్వేద వైద్యం వల్ల నివారింప బడటం చూస్తున్నాము. కాని ఆయుర్వేద వైద్యం శక్తి వంతంగా ఉండాలి అంటే శిక్షణ పొందిన వైద్యులు ఉండాలి. అన్ని విధాల అను

భవం, శాస్త్ర పరిజ్ఞానం ఉండాలి. లేనియడల, ఈ వైద్యం హాస్యాస్పదం అయితే కావచ్చును. అందువలన సమగ్ర పరిజ్ఞానం కలవారు కావలెను.

హోమియోపతి మెడిసెన్ నేనుకూడా తీసుకునేవాడిని. అల్లోపతి వైద్యంలో కుదరని వ్యాధులు హోమియోపతి వల్ల కుదిరినవి. కనుక ఆయుర్వేదం, హోమియోపతి, ఈ రెండింటినీ కూడ అభివృద్ధి చేయడం అవసరమని భావిస్తున్నాను. వీటికికూడ ప్రభుత్వం కళాశాలలు స్థాపించాలి. ఇక్కడ ఒక ఆయుర్వేద కళాశాల ఉన్నది.ఇంగ్లీషు వైద్యానికి సంబంధించిన అంశాలుకూడ ఉండి.11 subjects ఉండి యింకా రెండు అంశాలు మాత్రం లేని ఒక ఆయుర్వేద కళాశాల ఉన్నది. ఇంగ్లీషు వైద్యం, ఆయుర్వేద వైద్యం కూడా సమగ్రంగా బోధింప బడే అవకాశాలున్నా, యిందులో ఇంగ్లీషు వైద్యానికి సంబంధించిన అంశాలు ఉండకూడదనే భావం ఉన్నది. అలా ఉన్నప్పుడు ఒక ఆయుర్వేద కళాశాలను ఏర్పాటు చేసి దానికి తగిన వనమూలికలు యితర పరికరాలు యిచ్చి ఆయుర్వేద వైద్య విజ్ఞానాన్ని పెంపొందించడానికి అవకాశాలు కల్గించాలి.

తిరుపతిలో బ్రహ్మాండమైన మూలికా వనం పెంచుటకు అవకాశాలుంటాయి. అలాంటి చోట ఆయుర్వేద కళాశాల ఏర్పాటు చేసి, తగిన విధంగా పరిశోధనలు జరిపి ఆయుర్వేదం వల్ల కలిగే సమగ్ర ఉపయోగాన్ని పొందుటకు మన ప్రభుత్వం ప్రయత్నిస్తే ఎంతో బాగుంటుంది. కాని అక్కడ అల్లోపతి వైద్యానికి కళాశాలను పెట్టాలని అనుకొంటున్నారు గనుక మరొకచోట, ఏలూరులో గాని పెద్ద హాస్పిటల్సు ఉన్నచోటగాని ఒక ఆయుర్వేద కళాశాలను స్థాపించాలి. లేక ప్రత్యేకంగా ఆయుర్వేద హాస్పిటల్సును ఏర్పాటుచేసి, ఒక కళాశాలను స్థాపించి, అక్కడ పరిశోధనలు జరిపి, సుశిక్షితులైన ఆయుర్వేద వైద్యులను తయారు చేయడానికి, ఆవైద్యాన్ని అభివృద్ధి చేయడానికి ఒక కళాశాలను ఏర్పాటు చేయుట చాల అవసరం. అట్లా జరిగినప్పుడే ఆయుర్వేద వైద్యం సమగ్రంగా ఉపయోగంలోకి రావటానికి అవకాశం ఉంటుంది. అల్లోపతి వల్ల లాభం పొందాలంటే ఎంత విపరీతమైన ఖర్చో, ఆయుర్వేదం వల్ల ఎంత సులభమో అందరికీ తెలుస్తుంది.

ఇప్పుడు హోమియోపతి కళాశాలలు రెండు ఉన్నవి. ఒకదానికి గ్రాంటు యిస్తున్నారు. గుంటూరులో ఉన్నదానికి గ్రాంటు యివ్వకుండ అనేక బాధలు పెడుతున్నారు. గ్రాంటు యిస్తామని రికగ్నైజ్ చేయబడిన కళాశాలలకు గ్రాంటు యివ్వకుండ అవస్థపెట్టి దానిని మూసివేసే పరిస్థితులు కల్పిస్తున్నారు. ఆయుర్వేదం, హోమియోపతి, వైద్యాలను దృష్టిలో ఉంచుకొని తప్పక వాటి ఉపయోగం ప్రజలు చౌకగా పొందడానికి ప్రభుత్వం కృషి చేయాలి. ఈ దరిద్ర దేశంలో వైద్యంకూడ చౌకగా ప్రజలకు అందుబాటులో ఉండుటకు ఆ రెండు

వైద్యాలను బాగా విస్తరింపచేయాలని కోరుతున్నాను. అయితే నూటికి నూరు పాళ్లు ఈ రెండు వైద్యాలే పనికి వస్తాయని అనను. శస్త్ర వైద్యానికి అల్లోపతి ఉండి తీరాలి.

కుమ్మమూరు కాలువను ఇప్పటికైనా అభివృద్ధి చేయడానికి కొంత గ్రాంటు ప్రత్యేకించినందుకు సంతోషం. కృష్ణానదిలో నీరు ఉన్నది. ఆనకట్ట మరల కొత్తగా కట్టారు. అదనంగా భూములు సాగుఅవుతున్నాయి. కాని ఈ కాలంలో నీరులేక పైర్లు దెబ్బతింటున్నాయి. అందువల్ల ఈ కాల్వను త్వరగా అభివృద్ధి చేయడం అవసరమని కోరుతున్నాను.

చినగంజాంనుంచి ఒంగోలుకు 20 మైళ్ళ దూరం. రైలులో రావడానికి మాత్రమే అవకాశం ఉన్నది. రోడ్డుమీద రావాలంటే 80 మైళ్ళు తిరిగి రావలసి వస్తోంది. అందువల్ల సెంట్రల్ గవర్నమెంటు పూర్తి గ్రాంటు ఆ రోడ్డుకోసం యిచ్చి వెంటనే దాని నిర్మాణం పూర్తి చేయాలి. అక్కడ ఇప్పటికీ 5, 6 సంవత్సరాలనుంచి పని జరుగుతోంది. పూర్తికావడం లేదు. అక్కడ ముసుగు వాగుకు వంతెన కట్టడానికి estimates తయారయినవి. అయితే ఆ పని P.W.D. వారు చేయాలా, High-ways వారు చేయాలా అనే వివాదాలతో అది అట్లాగే ఉంచారు. అందువల్ల పూర్తిగా సెంట్రల్ గవర్నమెంటు గ్రాంటు యిచ్చి ఆ రోడ్డును పూర్తి చేయుటకు ప్రభుత్వం తప్పక శ్రద్ధ తీసుకోవలెనని కోరుతున్నాను.

ఎరువుల విషయంలో కొంత allotment ఉన్నది. కాని ఎరువులను ప్రజలకు ఎంత విస్తారంగా అందిస్తే అంత ఎక్కువ పంటలు అభివృద్ధి చెందుతాయి. ఎక్కువపంటలు పండించడానికి ఎంత ఆసక్తి ఉన్నా ఎరువులు అందకపోయి నట్లయితే అభివృద్ధికి అవకాశాలు ఉండవని అందరికీ తెలుసు. అందువల్ల ఎరువుల ఫ్యాక్టరీసు విషయం, చేపలపిండి ఫ్యాక్టరీ, సూపర్ ఫాస్ఫేట్, అమోనియం సల్ఫేట్-వీటికి యింకా హెచ్చుగా ఫ్యాక్టరీస్‌కు అవకాశం యివ్వవలసినదని కోరుతున్నాను.

*శ్రీ పి. నరసింహప్పారావు (పాలకొండ) : అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి ప్రవేశ పెట్టిన సప్లిమెంటరీ డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తున్నాను. శ్రీ కాను బ్రహ్మానంద రెడ్డిగారు సుమారు మూడు సంవత్సరాలనుండి ఆర్థిక మంత్రిగాఉంటున్నారు. వారు ఆర్థికమంత్రి అయి, సుమారు మూడు సంవత్సరములపైన అయినది. మేము శాసనసభ్యులుగా యీ అసెంబ్లీలో ప్రవేశించి ఐదు సంవత్సరములైనది. ప్రతి సంవత్సరము మేము మా శ్రీకాకుళం జిల్లాగురించి

ఇక్కడ చెబుతూనే ఉన్నాము. శ్రీకాకుళం జిల్లాగురించి ప్రభుత్వంవారు కేవలం మాటలు చెబుతున్నారు తప్పితే, అక్కడ చేస్తున్న పనులేమీ కనబడటంలేదు. ఒక చోటనే కోటానుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రాజెక్టులు కడుతున్నారు.ఒకచోటనే పెద్ద ప్రాజెక్టు కట్ట అందుకొరకు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే బదులు, ప్రతి జిల్లాలో రెండుకోట్లు చొప్పున ఖర్చుపెట్టి మీడియమ్ ప్రాజెక్టులు నిర్మిస్తే, వెంటనే వాటివల్ల మనకు ప్రయోజనం కలిగే అవకాశము ఉన్నది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ప్రభుత్వం మీడియమ్ ప్రాజెక్టులకు, చిన్నచిన్న ప్రాజెక్టులకు 50 లక్షలు, 40 లక్షలు చొప్పున ఖర్చు పెట్టి వాటిని నిర్మిస్తే ఇమీడియట్‌గా వాటివల్ల మనకు ఫలితం రావటానికి అవకాశం ఉంటుంది. ఒకేచోట కొన్నికోట్లు ఖర్చుపెట్టి ఒకేపెద్ద ప్రాజెక్టు కట్టితే, దానివల్ల ప్రజలకు ఫలితం పది సంవత్సరాల వరకు అందదు. పెద్ద ప్రాజెక్టులవల్ల వెంటనే మనకు ఫలితంరాదు. ఈనాడు మనం వందలకోట్లు ఖర్చుపెట్టి నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మిస్తున్నాము. మనం ఆపని మొదలుపెట్టి ఐదు సంవత్సరాలైనది. ఇంతవరకు మనకు దానివల్ల ఏమి ఫలితం వచ్చింది అన్నది ఆలోచించాలని మనవి చేస్తున్నాను. దాని ఫలితం మన బిడ్డలు అనుభవిస్తారేమో అన్నట్లు ఉన్నది. ప్రభుత్వం ఇప్పుడు నిర్మిస్తున్న ప్రాజెక్టువల్ల సత్వర ఫలితాలు రావటం లేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఫలితాలు ఇచ్చే మీడియమ్, మైనర్ ప్రాజెక్టులను నిర్మించటానికి శ్రద్ధ వహిస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఒక్కొక్క జిల్లాలో నాలుగైదు మీడియమ్ మైనర్ ప్రాజెక్టులు చొప్పున నిర్మిస్తే, వాటివల్ల మన రాష్ట్రంలోని ప్రజలందరూ ప్రయోజనం పొందటానికి అవకాశం ఉంటుంది. మన రాష్ట్రంలోని ప్రజలందరకూ దానివల్ల సంతృప్తి కలుగుతుంది. ఎక్కడో పెద్ద ప్రాజెక్టు కడుతున్నారంటే, మా ప్రాంతం ప్రజలకు ఏమి ఆనందంగా ఉంటుంది? కాబట్టి యీ విషయాన్ని మంత్రిగారు గుర్తించాలని కోరుతున్నాను. 1958లో మా ప్రాంతంలో వరదలు వచ్చాయి. మా శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకాలో నాగావళినదికి పంకిలిదగ్గర బ్రిడ్జి కొట్టుకుపోవటమేగాక సెకండ్ రివర్ ఫారమ్ అయినది. దానిని ఇంతవరకు తిరిగి కట్టలేదు. కొంచెం కొంచెం కడుతున్నారు. మళ్ళీ నిన్న రివర్‌కు వరదలువచ్చి, అదికాస్తా కొట్టుకు పోయింది. అక్కడ 13 లక్షల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నాగావళి సెకండ్ రివర్ ఫారం అయినది. ఆ నీరు కట్టుకాలేదు. దానికి నందివాడదగ్గర వెంటనే బ్రిడ్జి ఆనకట్ట కట్టితే ఇమీడియట్‌గా 50 వేల ఎకరాలు పాలకొండ తాలూకాలో సాగులోకి వస్తుంది. చీపురుపల్లి తాలూకాలో 50 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. ఆ ప్రాజెక్టు కట్టటానికి 54 లక్షలు మాత్రమే ఖర్చు అవుతుంది. ఆ ప్రాజెక్టు అంచనాలు ఇదివరకే పూర్తి చేశారు.అటువంటి మీడియమ్ ప్రాజెక్టులకు

శ్రీకాకుళం జిల్లాలో ఎందుకు పెట్టలేదో నాకు బోధపడలేదు. ఎక్కువ కాలేజీలు శ్రీకాకుళం జిల్లాలో పెట్టవలసిందిగా మంత్రిగారికి మనవిచేస్తూ విరమిస్తున్నాను.

**Sri P. Anthony Reddy* (*Anantapur*): Mr. Speaker, Sir, I am really happy that the AndhraPradesh Government has at last given some sort of impetus to minor irrigation. For a very long time, minor irrigation has been neglected. It was under the Revenue Department who had no staff and who rarely did anything for the development of minor irrigation. In my own experience, for the last 4 years I have been trying to get a small irrigation scheme costing not more than Rs. 40 or Rs. 50 thousands being executed. Still for the last 4 years estimates have not been prepared. Hereafter at least, when a Special Superintending Engineer is appointed to give a better impetus to minor irrigation schemes I am sure that such schemes shall be easily executed and the benefit to the ordinary people will be greater.

Coming to the Treasury Department, 3 or 4 years ago, the Treasury Department was separated from the Revenue Department. At that time, all those people who were working in the Treasury Department were given the option to choose either to work in the Treasury Department or in the Revenue Department. A good number of officials did choose to work only in the Treasury Department. Later on, when the matter of promotions came in, if there were vacancies in the Treasury Department, claims of people from the Revenue Department were considered and they were given promotions in the Treasury Department. On the other hand, in the case of those who have opted to work in the Treasury Department, when they had a chance of promotion in the Revenue Department, their claims were completely overlooked. Two years back, those people who are working in the Taeasury Department have been representing to the Government that at least a separation should be made and that the people from the Revenue Department should not be promoted in the Treasury Department. Here again, the whole mischief is done by the Revenue Board. That mysterious body where wonderful things are done, if there is a G. O. adverse to a particular individual, will issue a Standing Order by which the G. O. will be suppressed. This mischief is being done. I am sure that

at least hereafter our Finance Minister will see that nobody from the Revenue Department will have any claims for promotion in the regular Treasury Department.

Coming to the Large-sized Societies, the present policy of the Government is to bring in almost everything under co-operative movement. For the last 4 or 5 years, they have started largesized societies but as they are composed and conducted to-day, I am doubtful whether the large-sized societies will prosper. A large-sized society will have the capacity of one lakh rupees and the Supervisors who have to look after theseSocieties are appointed by theCentral Bankand he will normally cost about Rs. 1500 i.e. 12 months pay, one month's bonus and other things make up this Rs. 1500. This Rs. 1500 will be the maximum that any large-sized society will or can gain out of the loan capacity of one lakh and how are they going to gain at all. Unless the Government leaves the working of the large-sized societies and completely changes the constitution of these Societies, I am sure no large-sized society in this State will gain anything and ultimately it may happen that their share-capital will be dwindled year after year. Therefore I request the Government to review the question of these large-sized societies completely and see that every large-sized society will gain a few hundred rupees every year and that their financial position does not suffer hereafter.

Coming to schools, our Government are increasing the number of schools at every stage. Every year over a thousand elementary schools are started. They are absolutely necessary and they are very useful, but along with this numerical increase of these schools, should we not also consider whether the knowledge we impart in these schools is properly done, whether they are done efficiently, whether our schools are properly equipped and whether our schools are occupying decent buildings. My own experience is that our elementary schools are the least attractive schools in the State. Especially boys in villages dislike going to elementary schools because the teachers are not efficient, secondly the school building is not attractive and thirdly there is nothing with which the boys can play, by which they can learn something. I request the Government to make a special note. At present our buildings are costly things. You must have some special type of schools which can be constructed with Rs. 1000 or Rs. 1500. By that

method, I am sure, you can construct more schools and serve the needs of more villages. In the matter of equipment, our schools are most neglected. 95 per cent of the schools have no equipment at all, except probablya black b oard, a piece of chalk. I wish to draw the attention of the Government to see that every school is provided with minimum equipment. Unless this is done, the imparting of knowledge in the elementary schools will be an absolute failure. Our teachers are not up to the mark. Most of them have been trained some years back when the system of education was completely different. Now we are wedded to some sort of basic type of education. Besides teaching the three Rs we have to teach them some sort of love for labour, handicrafts, skill int some sort of craft. For these our teachers should have refresher courses. Their knowledge has been almost old-fashioned and their knowledge of psychology is almost nil. Unless we give them new spirit by which they have to train our little children, I am sure our elementary schools will not be up to the mark. Therefore, it is absolutely necessary that the Government should conduct refresher courses for all elementary school teachers every year during summer and even during the winter season and see that every year 10 or 15 teachers are taught new methods of teaching, some sort of basic craft and how to attract children and how to impart knowledge and make useful and dutiful citizens of the State. Thank you Sir.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, ప్రతిసారి budget ప్రవేశ పెట్టేటప్పుడు, Supplementary Grants ప్రవేశపెట్టేటప్పుడు రాష్ట్రంలోని నిరుద్యోగనివారణ కొరకు కొన్ని సూచనలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. ఆంధ్ర దేశం వ్యవసాయక దేశంగానే ఉండిపోతున్నది. వ్యవసాయం మీదనే ఒత్తిడిఎక్కువ అవుతున్నది. దీనినిపారిశ్రామిక దేశంగామార్చాలని అందరు చెప్పడం మాత్రమే జరుగుతూ ఉన్నది. ఇంతవరకు ఆంధ్రదేశంలో చెప్పుకోదగిన పరిశ్రమలుఏమి లేవు అనేది అందరికీ తెలిసిన విషయమే. పూర్వపు Hyderabad Stateలో కొన్ని పరిశ్రమలు పెట్టారు. వాటిని public రంగం నుంచి ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం జరిగింది. మొదటి పంచవర్ష ప్రణాళికలో, రెండవ పంచవర్ష ప్రణాళికలో 'పరిశ్రమలు కావాలి. అంటె-ఇదిగో అక్కడ పెడుతున్నాం, యిక్కడ పెడుతున్నాం' అని ఊరించారే గాని ఒక్క పరిశ్రమ కూడా ఆంధ్ర దేశంలో పెట్టలేదు. గత మార్చి సమావేశంలో ఆంధ్ర దేశాన్ని పారిశ్రామిక

వంతం చేయాలని, ప్రధాన పరిశ్రమలు కొన్ని ఆంధ్రదేశంలో పెట్టాలని, అందుకు ముందుగా steel industry ని ఆంధ్ర దేశంలో పెట్టాలని మనం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఆ తీర్మానం ఏమైనదో తెలియదు. ఆ తీర్మానాన్ని అమలు జరపడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో కూడ తెలియదు. కాని ఆనాడు ఉన్నటువంటి పారిశ్రామిక మంత్రిగారు ఢిల్లీకి వెళ్ళి మూడవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర దేశంలో నాలుగు ముఖ్య పరిశ్రమలు నెలకొల్పాలి అని అడిగినట్లుగాను, కేంద్ర ప్రభుత్వం ఒక synthetic drug factory యిస్తామని చెప్పినట్లుగాను ఈ మధ్య ప్రశ్నల సందర్భంలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ను ఎంత చిన్న చూపు చూస్తోందో దీనిని బట్టి అర్థం అవుతున్నది. ఈ నాడు వ్యవసాయం మీద ఒత్తిడి ఎక్కువ అవుతున్నది. పల్లెలలో ఉండే నిరుద్యోగ నివారణ కొరకు, పట్టణాలలో ఉండే నిరుద్యోగ నివారణ కొరకు పరిశ్రమలు స్థాపించాలనే కోరికను గాలిలో విడిచిపెట్టడం జరుగుతోంది. దేశాన్ని పారిశ్రామిక వంతం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు మాత్రం చాల కుంటి నడక నడుస్తున్నాయని చెప్పక తప్పదు. బోధన్‌లో కాగితం పరిశ్రమ అన్నారు. News-print factory అన్నారు. ఇది అన్నారు, అది అన్నారు. రెండు సంవత్సరాల నుండి వస్తున్నది, వస్తున్నది అని చివరికి ఈ నాడు experts లాభం లేదు. సాధ్యం కాదు అన్నారు అని చెపుతున్నారు. private రంగంలో ఎక్కడో paper మిల్లు పెడతారు అని చెపుతున్నారు. అదికూడ యింతవరకు ప్రారంభం కాలేదు. ఎప్పుడు పెడతారో ఎక్కడ పెడతారో అర్థం కాదు. పెట్టడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు అని చెపుతున్నారు. ఆ ఆలోచనలు ఎన్ని సంవత్సరాలు సాగుతాయో అర్థం కావడం లేదు. Drug Factory విషయంలోకూడా నాకు అనుమానం కలుగుతున్నది. ప్రశ్నల సందర్భంలో Synthetic Drug Factory Hyderabad లో పెడతారా అంటే "వారు వచ్చారు, స్థలం చూశారు" అని చెప్పారు. చివరకు ఆంధ్ర దేశంలో electricity కొరవనో, నీటి కొరవనో ఏదో సాకుచెప్పి మనకు లేకుండా చేసే ప్రమాదం ఉన్నది. కనుక కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని పారిశ్రామిక వంతం చేయలేక పోతున్నారనే విషయాన్ని వారి దృష్టికి మరొక సారి తీసుకురావాలని, ఆంధ్ర దేశంలో పరిశ్రమలు నెలకొల్పడానికి గట్టిచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాజమండ్రిలో ప్రభుత్వం నిర్వహిస్తున్న paper mill ఉన్నది. దానిని joint stock company గా మారుస్తాము అని చెప్పారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో పబ్లిక్ రంగాన్ని విస్తరింప చేయాలని స్పష్టంగా చెప్పారు. కాని పబ్లిక్ రంగంలో ఉన్న పరిశ్రమలనన్నిటినీ ఒకటి తరువాత ఒకటి Joint stock Company అని ఇంకొకటి, యింకొకటి అనే పేరుతో వ్యక్తులకు అప్పజెప్పడానికి ప్రభుత్వం పూనుకొంటోంది.

ఇది ప్రభుత్వం పోషలిష్టు స్టేట్‌ను లేకపోతే ఆ తరహా సమాజాన్ని నిర్మిస్తామని చెప్పినదానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నదని చెప్పక తప్పడం లేదు. ఈ విధానాన్ని మార్చి ఆంధ్ర దేశాన్ని పారిశ్రామిక పంతం చేయడానికి పూనుకోవాలి. Electricity విషయంలో ప్రభుత్వం చాల ఉదాసీనత వహిస్తున్నది. Estimates తయారు చేయడంలో తెలంగాణా ప్రాంతంలో ఒక విధానం, ఆంధ్ర ప్రాంతంలో ఒక విధానం అవలంబిస్తున్నది. తెలంగాణాలో horse power కు 30 రూపాయలు అని estimates వేస్తున్నారు. ఆంధ్ర దేశంలో 45 రూపాయలు L. P. returns అని లెక్క వేస్తున్నారు. ఈ estimates వల్ల తెలంగాణాలో ఏ స్కీము తీసుకొన్నా 10% return రావడంలేదు అని మూలపెట్టడం జరుగుతోంది. ఇది చాల అన్యాయం. ఆంధ్రకు, తెలంగాణాకు ఒకే పరిమితిలో basic rates ఉండే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోక పోవడం చాల విచారకరం. వ్యవసాయానికి, చిన్న చిన్న పరిశ్రమలకు కావలసిన current యివ్వాలి. అట్లా యిచ్చేటప్పుడు 10 % అని కాకుండా వ్యవసాయానికి, చిన్న పరిశ్రమలకు 10 %ను కొంత వరకు తగ్గించి యివ్వాలని యిదివరకు అనేకసార్లు శాసన సభలో వచ్చినది. Domestic purpose అన్నప్పుడు కొంచెం పెంచడానికి ప్రయత్నం చేసినా అభ్యంతరంలేదు కాని వ్యవసాయం విషయంలో మాత్రం దానిని మార్చాలని కోరుతున్నాను.

Civil Works కు సంబంధించి నూజివీడు- గంపలగూడెం అనే పేరుతో ఒక రోడ్డు వేయడం జరుగుతోంది. 3 లక్షలు sanction చేశారు. దీనిని మేము చాల సంవత్సరాలనుంచి కోరుతూఉన్నాము. ఈ నాడు ఈ supplementary grants లో ఈ మొత్తం చూడడం చాల సంతోషం. ఇది 5, 6 గ్రామాలకు దారి సౌకర్యం ఏర్పాటు చేస్తుందని నేను చాల సంతోషిస్తున్నాను. ఈ పనికి వెంటనే పూనుకుంటారని ఆశిస్తున్నాను. బెజవాడ నుంచి విస్సన్న పేటకు వెళ్ళేరోడ్డు ఉన్నది. అక్కడ బుడమేరు వల్ల అనేక యిబ్బందులు పడుతున్నారు. బుడమేరు వచ్చినప్పుడల్లా ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి గ్రామాలకు దారులు లేక వెళ్ళే సౌకర్యం లేక యిబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డును కూడ మరమ్మతు చేస్తే ప్రభుత్వం కృష్ణా జిల్లాలో వెనకబడ్డ ప్రాంతాలకు చాల సేవ చేసినది అవుతుంది, 10, 12 గ్రామాలకు దారి సౌకర్యం కలుగ జేసినది అవుతుంది. కనుక వెంటనే దీనిని కూడ తీసుకోమని కోరుతున్నాను. ఇంక ప్రైవేట్ కార్మికుల విషయమున్నది. భారత దేశంలోని 20 లక్షల మంది కార్మికులు, పుద్యోగస్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించి అనేక సార్లు పే కమిషన్‌లను నియమించడం, నిర్ణయాలు తీసుకొనడం జరిగింది. కాని, ప్రైవేట్ కార్మికుల విషయంలో మాత్రం పుదాసీనత వహించడం జరిగింది. బెజవాడ

లోను, రాజమండ్రిలోను యీనాడు అనేక మంది హైవేస్ కార్మికులు పని చేస్తున్నారు. కాని, ఇంతవరకు వారి స్కేళ్ల నిర్ణయం జరుగలేదు. వారు ఎన్నోసార్లు కోరినారు. ఒకసారి సమ్మెనోటీసు కూడా యిచ్చారు. ప్రభుత్వం వెంటనే అమలు జరుపుతామని వాగ్దానమిస్తే ఉపసంహరించుకున్నారు. ఈ విషయమును దృష్టిలో వుంచుకుని అయినా వెంటనే వారి జీతాల నిర్ణయానికి పూనుకోనవలయునని నేను కోరుతున్నాను.

ఇలాగే రోజువారి కూలీలు వున్నారు. వారి విషయంకూడా యింతవరకు ఆలోచించలేదు. కనీసం తెలంగాణా ప్రాంతములో యిస్తున్న వేతనాలైనా వారికి వర్తింపజేయవలసిందిగా వారు కోరుతున్నారు. ఆ ప్రాంతానికి, యీ ప్రాంతానికి వేతనములలో ఎంతో భేదం వున్నది. మన ప్రభుత్వం యీనాడు ఆంధ్రలోని అనేక చట్టాలను తెలంగాణాకు వర్తిపచేసినది. ఇక్కడవున్న సీలింగు చట్టమునకు తిలోదకాలిచ్చి ఆంధ్ర చట్టాన్ని అమలుపరుస్తున్నారు. కాని, తెలంగాణా ప్రాంతములోని కార్మికుల వేతనాలు ఆంధ్ర ప్రాంతములోని వారికి కూడ వర్తింపజేయడానికి ప్రభుత్వం యింతకాలం ఎందుకు ఆలోచిస్తున్నదో నాకు అర్థంకావడంలేదు. ఇతర కార్మికుల విషయం ప్రభుత్వం ఆలోచించింది కాని, వీరి విషయంలో మాత్రం ఉదాసీనత వహించింది. దానినివదలి, వెంటనే వీరి విషయంకూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

విద్యాభివృద్ధికి సంబంధించి శ్రీ ఆంథోనిరెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. అయితే ఒక విషయంతో మాత్రం ఏకీభవించాలి. ఈనాడు గ్రామీణ పాఠశాలల అభివృద్ధి ఎక్కువగానే వున్నది. మాధ్యమిక పాఠశాలలు కావాలని కోరుతున్నారు. ఎలిమెంటరీ స్కూళ్లువుండి, హైస్కూల్సు అందుబాటులో లేకపోవడంచేత తలిదండ్రులు అనేక యిబ్బందులకు గురికావలసి వస్తోంది. First form లో చేరడానికి జిల్లాలలో తగు సౌకర్యములు లేవు. మాధ్యమిక పాఠశాలల స్థాపనకు ప్రభుత్వం చాలా నియమాలు పెట్టినది. ఈ నియమాలు అభివృద్ధికరంగా లేవు గనుక వాటిని సవరించి, మాధ్యమిక పాఠశాలలను ఎక్కువ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇంక technical education వుంది. దీని ఆవశ్యకత ఎంతోవుంది. ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ కాలెజి కావాలని కోరుతున్నారు, అందుకు ప్రభుత్వం పూనుకోవలయును. తద్వారాను, industrial centres ఎక్కువగా రాష్ట్రంలో open చేయుటద్వారాను దేశాన్ని పారిశ్రామికవంతం చేయవచ్చును.

Medical and Engineering Colleges యొక్క అవశ్యకతకూడ ఎంతో వున్నది. అగ్రికల్చర్ బి. యస్. సి., వెటెరినరి బి. యస్. సి. మొదలగు కాలేజెస్‌లో సెలక్షను ఎందుకు ఏర్పాటు చేశారో అర్థం కావడంలేదు. తెలంగాణాలో రీజియనల్ కమిటీ కోరినందనే కారణంతో ఆ విధానము యొక్కడ లేకుండాచేశారు. ఇక్కడ విద్యార్థుల యొక్క మార్కులపైననే ఆధారపడి ప్రిన్సిపాల్ కాలేజెస్‌లో సీట్లు యిస్తారు. ఆంధ్రలో మాత్రం ప్రత్యేకంగా సెలక్షన్ కమిటీలను ఏర్పాటు చేశారు. తెలంగాణా విధానాన్ని ఆంధ్రకు ఎందుకు వర్తింపజేయరు? 540 సీట్లుకు 2 540 దరఖాస్తులు వచ్చాయని 5, 6 రోజులలో వారిని interview చేయడమవుతుందని పత్రికలలో వొచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. 5, 6 రోజులలో వారి మంచి చెడ్డలు ఏవిధంగా తెలుస్తాయి? ఇది సరియైన విధానమేనా! ఎందుకు యిది ప్రవేశ పెట్టవలసిన అవసరం కలిగింది? దీనిని మార్చేందుకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వం అనేక సందర్భాలలో ఒక విషయం చెబుతూ వొస్తున్నది. గత గవర్నరుగారి ఉపన్యాసములోకూడ ఆవిషయం వున్నది. కమ్యూనిస్టుల పరిపాలనలో వుండే సెంట్రల్ బాంక్సు, కో-ఆపరేటివ్ సొసైటీల విషయములో ప్రభుత్వం పక్షపాత వైఖరి అవలంబిస్తున్నది. అందుకు సమాధానంగా పరిపాలనలో లోట్లు వున్నాయనే సాకు చూపుతున్నది. గుంటూరు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీగురించి అనేక complaints వస్తున్నాయి. ఆ విషయం పత్రికలలోకూడ రోజూ వస్తున్నది. ఆ విషయమై యం. టి. రాజుగారు విచారణ చేశారు. వారి విచారణ ఏమిటి? రిపోర్టు శాసనసభముందు పెడుతుందా ప్రభుత్వం? మంతెనవారిపాలెంలో మెన్యూర్సు పంపకం సక్రమంగా జరుగలేదని, కొన్ని వేల టన్నులు అమ్ముకున్నారని complaints వున్నాయి. దాని విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారు?

అలాగే, ఆంధ్ర వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ వున్నది. దానిమీద అనేక complaints వున్నవని, మంతెన వెంకటరాజుగారు, మొదలగువారు అనేక reports యిచ్చినట్లు చెబుతున్నారు. దానిపై ఏమి చర్య తీసుకున్నారు?

లంచగొండి విధానాన్ని నిర్మూలించడానికి మేము కంకణం కట్టుకున్నామని ప్రభుత్వం చెబుతున్నది. కృష్ణా జిల్లానుండి ఒక complaint వచ్చింది. అక్కడ ఒక Health Officer ప్రభుత్వం డబ్బును దుర్వినియోగ పరుస్తున్నాడని, లంచాలు తీసుకుంటున్నాడని తగు ఆధారాలతో నెలరోజులక్రిందట ప్రభుత్వానికి తెలియబరిచారు. Director of Public Health కు తెలియబరిచారు ఇంత వరకు దానిపై చర్య తీసుకోలేదు. విచారణకూడ జరపలేదు. ఈ విధంగా

జరుగుతుంటే ఎవరైన ముందుకువచ్చి ఫలానావారు ఈవిధంగా ప్రవర్తిస్తున్నా రని ధైర్యంతో చెప్పగలరా? ఈ విషయాలను ప్రభుత్వం ఆలోచించాలని, అప్పుడే ఎవరైనాసరే ముందుకువచ్చి ఆసక్తితో పనులు చేయడానికి వీలు వుంటుందని తెలియజేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీమతి సి. అమ్మన్నరాజా(అత్తిలి) : అధ్యక్షా, ఈనాడు మన ప్రభుత్వం అనేక విషయాలను శ్రద్ధతో పరిశీలిస్తూ ఎక్కడెక్కడ లోపాలున్నవో గ్రహించి, వాటి విషయాలు ఆలోచించి అవసరమైన కమిటీలను నియమించి, అభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్నారని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. ముఖ్యంగా, కొత్త మంత్రివర్గం చాలా శ్రద్ధతో శక్తికొలది రాష్ట్రాభ్యుదయం కొరకు కృషిచేస్తున్నందుకు వారికి నా అభివందనాలు తెలియజేయుచున్నాను. ఎన్ని విషయాలలో అభివృద్ధికొరకు ప్రయత్నిస్తున్నప్పటికి, సాధారణంగా, లోపాలు కనిపిస్తూనే వున్నాయి. ఇందుకు కారణం కొంతవరకు ప్రజలలో నీతి లోపిస్తున్నందువలన అనిపిస్తున్నది ఈనాడు అనేక రంగాలకు సంబంధించి అనేక కమిటీలు నియమింపబడుతున్నాయి. Agricultural implements, fertilizers మొదలగు వ్యవసాయ సామగ్రి రైతుకు అందుబాటులోకి తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇన్ని ప్రయత్నాలు జరుగుతున్నప్పటికి పంపకాలలో ఏవో లోపాలు వస్తూనే వున్నాయి. ఇది చాలా విచారకరమైన విషయం.

*శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ): On a point of order, Sir.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : నేను ఏమీ చెప్పినదానిలో point of order కు అవకాశంలేదు.

(Sri P. Narasinga Rao in the chair.)

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : నేను ఏమీ చెప్పందే ఆమె రూలింగ్ యివ్వడం దారుణంగా వుంది.

ఇంతవరకు తెలుగులో ఉపన్యాసాలు రెండు మూడు జరిగాయి. సభ్యులు చెప్పే విషయాలను మంత్రులు note చేసుకోవలసిన అవసరం ఎంతోవుంది (Interruptian) లక్ష్మణ్ బాపూజీగారు యిప్పుడే వొచ్చారు. వారురావడం నేను చూశానుకూడా. విశ్వేశ్వరరావుగారు మాట్లాడినప్పుడు వారు లేరు. ఈ సమయంలో మంత్రులు అందరూ వెళ్లిపోయి, యిప్పుడే కొద్దికొద్దిగా తెలుగు నేర్చుకుంటున్న మంత్రిగారిని యిక్కడ కూర్చోబెట్టడం సమంజసంగా లేదు. తెలుగు

వచ్చిన యిద్దరు, ముగ్గురు మంత్రులు యిక్కడ వుండేట్లు వుత్తర్వులు తయారు చేయవలసిందిగా కోరుతున్నాను.

డెంపొరరీ చైర్మన్ : మీరు point of order raise చేసిన సందర్భంలో తెలుగువచ్చిన మంత్రిగారుకూడా వున్నారు. ఇవాళ question hour లో మాసుమాబేగంగారుకూడా తెలుగులో సమాధానములు యిచ్చారనే విషయం గౌరవ సభ్యులు గుర్తించుకోవాలి.

శ్రీమతి మాసుమాబేగం : అధ్యక్షా, సెక్రెటరీగారు note చేస్తున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : సెక్రెటరీన note చేస్తువుంటే మంత్రులందరూ యిళ్ళకు వెళ్ళిపోవచ్చును గదా !

మిస్టర్ చైర్మన్ : మంత్రిగారు వున్నారు లెండి.

శ్రీమతి సి.అమ్మన్నరాజా: అంతేకాకుండా ఊరికే మంత్రులు ఇండ్లకు వెడితే ఏమైనా అనవచ్చును. కాని అక్కడ కవున్సిలు మీటింగు జరుగుతోంది. అక్కడకూడా వారికి బాధ్యతలున్నాయి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : బ్రహ్మానందరెడ్డిగారు ఇక్కడే కూర్చున్నారు.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : కవున్సిలు మీటింగు ఉందని వెళ్ళి ఉంటారు. ఈ విషయంలో కమిటీలు వేస్తున్నారు: సహకార సంఘాలకు అప్ప జెప్పారు, ఎక్కువగా రాబడుతున్నారు; పాకేజి ప్రోగ్రామ్ను పెట్టారు—అయినా సరిగా పంపకాలు జరగడంలేదు. రామచంద్రారెడ్డిగారు ఏవో కమిటీలు వేసినట్లు చెప్పినప్పటికి మనకు తెలుసు సరిగా జరగడం లేదని. ఏవిధంగా చేస్తారో నాకు తెలియదు. Human intelligence ఎంత కట్టుదిట్టమైన శాసనం చేసినా దానిని circumvent చేసే తెలివితేటలు వున్నాయి. వాటిని అపక్రమంగా ఉపయోగించుకుంటున్నారు. శాసనసభ్యులుగా మనకు బాధ్యత ఉంది. ప్రభుత్వానికి బాధ్యత ఉంది. మానవులుగా మనకు బాధ్యత ఉంది. నేను అందరికి appeal చేసేది ఏమిటంటే—మనం త్యాగం చేయనక్కరలేదు; దేశంకోసం ఎటువంటి పాట్లు పడనక్కరలేదు; దేశానికి వ్యతిరేకంగా ఏ చర్యలు చేయకుండా ఉంటే చాలును. ఆవిధంగా అందరూ ప్రవర్తించిననాడు ఏ వర్గానికి ఎక్కువ హక్కులు ఇవ్వవలసిన పని ఉండదు. ఎవరిధర్మం వారు నిర్వహించడానికి ప్రతివారు ప్రయత్నించాలి. తప్పులుచేసేవారే అందరికి లోపాలు వెతుకుతూ వుంటారు. తప్పులు

చేయనివారు లోపాలు వెతికినా పరవాలేదు. నేను 1937 లో శాసనసభలో చేరినప్పటినుంచి ప్రతి బడ్జెటులోను బుడమేరు సమస్య వస్తూనే ఉంటోంది. ఏదో అలాట్‌మెంటు ఉంటుంది. మద్రాసులో అరవవారి ప్రాముఖ్యత ఎక్కువగా ఉండడంవల్ల సరిగా జరుగలేదేమో అనుకున్నా. ఆంధ్రరాష్ట్రం వచ్చినతరువాతనైనా floods రాకుండా సరియైన చర్యలు తీసుకుంటారేమో అనుకుంటే ఒక డైవర్షన్‌కు సంబంధించి మాత్రమే ఇందులో చూపెట్టారు. వర్షాలు వచ్చాయంటే మనుష్యులకు, పశువులకు, పంటలకు, రోడ్డు రాకపోకలకు ఎంత అపారమైన నష్టం జరుగుతున్నదో మంత్రివర్గానికి తెలియనిది కాదు, పి.డబ్ల్యు. మంత్రిగారైన అల్లూరి సత్యనారాయణరాజుగారు ఆ ప్రాంతంవారైనందున, అక్కడి కష్టసుఖాలు తెలిసినవారైనందున floods రాకుండా గట్టి చర్యలు తీసుకుంటే ఆ ప్రాంతంవారికి న్యాయం కలుగజేసినవారు అవుతారు. ఈ విషయం ఆలోచించి floods circle ఒకటి ఏర్పాటు చేసారు. అందుచే ప్రభుత్వాన్ని అభినందించ కలసి ఉంది. ఈలోగా ప్రత్యేకమైన చర్య తీసుకొని రిజర్వాయరువంటి దానినేదో పట్టి నష్టం జరుగకుండా ఆ నీటిని అంతా ఉపయోగించుకొని లాభం పొందేటట్లు చేస్తే సంతోషించవచ్చును. నాగార్జున సాగర్ డాము కడుతున్నామంటే దానివల్ల దేశానికి చాలా మేలు కలుగుతుందన్న సంగతి అందరికి తెలిసినదే. కోట్లకొలది డబ్బును నాగార్జునసాగర్ మీద ఖర్చుపెట్టి చిన్నచిన్న ప్రాజెక్టులను అశ్రద్ధ చేస్తున్నారని చాలామంది శాసనసభ్యులు చెప్పారు. మా జిల్లాకు ఏమీ లేదు, మా ఊరికి ఏమీలేదు అని చెబుతారనుకోండి. ఆవిధంగా చెప్పడం న్యాయమైనదికాదు. ఆహారమనేది జనరల్ ప్రాబ్లెమ్. అందరికీ కావలసినదే, ఒకగని ఉన్న చోటనే త్రవ్వుతాముగాని లేనిచోట త్రవ్వముకదా! ఆహారసమస్య అనేది జాతీయసమస్య కాబట్టి నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటే మన ప్రభుత్వం ఇరిగేషన్‌క్రింద డబ్బును ఇతరత్రా ఖర్చు పెట్టడానికి వీలుగా ఉంటుంది. ఇది పెద్ద ప్రాజెక్టు. దానికే డబ్బు అంతా ఖర్చుపెడితే మిగిలినవాటికి నష్టం కలుగుతుంది. మీరే తీసుకోవడం ధర్మం అని కేంద్రంవారికి చెప్పి కొంతవరకైనా ఆ రకంగా లాభం పొందాలని కోరుతున్నాను. రైల్వే సౌకర్యాల విషయంలో మన ప్రాంతంలో బాధపడుతున్నంతగా ఏ ప్రాంతంలోను బాధపడడం లేదని నా అభిప్రాయం. అది మన సబ్జెక్టు కాదనుకోండి, కేంద్ర ప్రభుత్వంతో ఏవో ఆలోచనలు చేసామని అన్నారు. ఏ ఆలోచనలు చేసారో, ఏమి కాబోతున్నదో ఒక స్టేటుమెంటు తయారుచేసి ఇస్తే ఎవరైనా అడిగితే ఏమిచేస్తున్నామో చెప్పడానికైనా వీలుంటుంది. మనకు ప్రత్యేక రైల్వే జోను చాలా అవసరం. రిజర్వేషన్సు సరిగా దొరకవు. మూడవక్లాసు కంపార్టుమెంటులలో పశువులమాదిరి ప్రయాణం చేస్తున్నారు కాని ఏవిధమైన సౌకర్యం

లేదు. ఈవిషయంలో తగిన శ్రద్ధ వహించకపోతే మన ప్రాంతానికి చాలా అన్యాయం చేసినవారము అవుతావు. ఈ విషయంలో పట్టుపట్టి ఏవిధమైన నిర్లక్ష్యం జరుగకుండా చూడాలని కోరుతున్నాను. మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు మొదలైనవాటికి సెలక్షన్లు జరుగుతున్నాయి. ఇందుకై ప్రాంతాలుగ నిర్దేశించారు. ఒక్కొక్క ప్రాంతమైతే తక్కువ మార్కులు వచ్చినా పరవాలేదు. మరొక ప్రాంతం అయితే 'ఎక్కువ మార్కులు రావాలి. ఏవిధంగా చూచినా ఇది logical ప్రయత్నం ఎట్లా అవుతుందో నాకు అర్థం కావడంలేదు. ఇది చాలా అన్యాయం, మెరిట్ కావాలని అంటే ఒక్కొక్కచోట తక్కువ మార్కులు కావాలి, మరొకచోట ఎక్కువ మార్కులు కావాలని అనడంలో అర్థంలేదు. మాలాంటివారు కర్నూలులో వుంటే 40 మార్కులు, విశాఖపట్నంలో వుంటే 40 మార్కులు చాలును. సెంట్రల్ జిల్లాలవారు అయితే 60 మార్కులు కావాలి. ఇందులో ఏమైన న్యాయం ఉందా? ఒకరు ఒకచోట ఉండడం, ఇంకొకరు మరొకచోట ఉండడం అనేది—it is only an accident. విశాఖపట్నంలో ఎన్నేళ్ళనుంచో 'యూనివర్శిటీ ఉంది. ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ ఆ ప్రాంతంవారికి తక్కువ అనా—ఏ ఉద్దేశంతో తక్కువ మార్కులు పెట్టారో అర్థంకావడంలేదు.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): చదువుతున్న విద్యార్థులు, పాసు అవుతున్న విద్యార్థులు జిల్లాల వారిగా ఎంత పరసెంటేజి ఉంటారో కూడా చెబుతారా?

శ్రీమతి సి. అమ్మన్నరాజా: పరసెంటేజి అనేది according to the population చూచుకోనండి. పోలిటెక్నిక్ వంటి వాట్లలోనైనా మెరిట్‌ను బట్టి కాకుండా poverty ని బట్టి family cicrumstances బట్టి అవసరాలను బట్టి అవకాశం కలుగజేస్తే బాగా ఉంటుంది. అందరికి అవసరమేఅని బ్రహ్మానందరెడ్డిగారు అంటున్నా—బ్రహ్మానందరెడ్డిగారికి నాలుగు వేల రూపాయలు అవసరం లేదు; పిల్లలూ లేరు: ఎవరూ లేరు. I am sorry to say that. రు. 300 జీతం తెచ్చుకుంటూ 10 మందిని పోషించ వలసిన వారుంటారు ఎవరో ఒకరు ఉద్యోగం చేస్తేనే కుటుంబ పోషణ జరుగుతుంది. family cirumstances ను తీసుకోనకుండా backward communities అని అంటూండడం బాగాలేదు. అందులో ఏమీ న్యాయం కనిపించడంలేదు. Family circumstances.ను బట్టి ఇవ్వడానికి కొన్ని సీట్లనైనా ఏర్పాటు చేస్తే కొంతవరకైనా న్యాయం జరుగుతుంది. లేకపోతే నిరంతరం బీదతనంతోనే బాధపడవలసి ఉంటుంది. పోలీసు పరిపాలనలో కొన్ని అరాజకాలు జరుగుతున్నాయి. జనరల్‌గా జరుగుతున్నాయని లేదు. వారిలో కొంతమంద త్రాగడంవల్ల డ్యూటీ మరచిపోయి

రక్షించ వలసినవారే అనేక అన్యాయాలు చేస్తున్నారు. పోలీసు వారిలోనైనా ప్రొహిబిషన్ అమలు చేస్తే, senses లో ఉండి డ్యూటీ చేసుకోవాలి కనుక—

శ్రీ జి. లచ్చన్న : పోలీసులకు ఇప్పుడు ప్రొహిబిషన్ లేదా ?

శ్రీమతి సి. అమ్మన్న రాజా : లేనిచోట లేదు. ఆవిధంగా చేయకపోతే రక్షించవలసినవారు బక్షించే పరిస్థితిలో ఉంటున్నారు. తరువాత హాస్పిటల్సు ఉన్నాయి. సాధారణంగా గొప్పవారికొరకు కాదు, హాస్పిటల్సు నిర్వహించేది బీదవారికి. గొప్పవారు డాక్టర్లను పిలుచుకోవచ్చును. డబ్బు చెల్లించి అయినా treatment తీసుకొనవచ్చును. బీదవారిని హాస్పిటలుకు వెళ్ళమంటే "మమ్ములను ఎవరు చూస్తారు ?" అంటారు. అది న్యాయంకాదు. వారికి confidence కలిగేలాగ చేయాలి. స్వానుభవము చెబుతున్నాను. గొప్పవారికి మందులు, treatment యిస్తున్నారు. అవి బీదవారికి దొరకడంలేదు. గొప్పవారిని చూడక పోయినా ఇబ్బందిలేదు. బీదవారికి ఇంజక్షనులు ఇవ్వక, మందులున్నా లేవని. చూచేవారులేక ప్రత్యేకంగా డాక్టర్లకొరకు వెళ్లుతున్నారు. హాస్పిటల్సులో బీదవారికి కావలసిన treatment దొరుకుతుందనే confidence యివ్వడం ప్రభుత్వమువారి బాధ్యతై ఉన్నది. ఏవిధముగా యీ మార్పు తీసుకవస్తారో నాకు తెలియదు, మార్పు తప్పకుండా తీసుకొనివచ్చి బీదలను రక్షించడానికి కంకణం కట్టుకొన్నామనే అభిప్రాయం వాళ్లలో కలుగజేయాలి. తరువాత అనేక స్త్రీలకు blood transfusion అవసరం. చాల హాస్పిటల్సులో దొరకడం లేదు. Blood banks ను popularize చేయడంగురించి నేను శ్రీ పి. వి. జి. రాజు గారితో చెప్పాను. ఇదివరకు టీకాలు వేయించినట్లు ఒకరోజు ప్రత్యేకించి blood bank పెట్టి ఎవరైనా డొనేషన్ యిస్తే తీసుకుంటే ప్రజలలో "అయ్యో, ఈ శాసనసభ్యులు తమ సుఖాలు అనుభవించడానికే ఉన్నామనుకొన్నాం. వారు తమ రక్తమును దానము చేశారు. ఎంతోమంది ప్రాణాలను రక్షించడానికి సహాయం చేశారు" అనుకోడానికి వీలుంటుంది.

ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) : ఇప్పుడు ఎవరైనా ఇస్తే వద్దన్నారా ?

శ్రీమతి సి. అమ్మన్న రాజా : అలా కాదండీ ; టీకాలు ఎవరు పడితే వారు వేయించుకోలేరా ; ఒకరోజు ప్రత్యేకంగా ఇక్కడ ఏర్పాటు చేశారుకదా. అదేవిధముగా ఒకరోజు ప్రత్యేకించి blood bank ఏర్పరిస్తే శాసనసభ్యులు ఆదర్శప్రాయంగా తమ రక్తమును దానంచేస్తే సంతోషిస్తాము. తరువాత సెలెక్షన్సు విషయంలో కమిటీలు వేశారు. దానివల్ల మాకు ఏమీ కావాలనికాదు.

అది పెద్ద troublesome affair. అది కోరుకోతగిన విషయంకాదు. పాలసీ ప్రకారం అడుగుతున్నాం. అడ్మిషన్సుకి సెలెక్షను కమిటీలు వేస్తున్నారు. అందులో lady members లేరు. Strict గా ఉండి న్యాయంగా తమ విధులను నిర్వహిస్తారనే భయమా, లేక చేతకాదనా? కొంచెం ఆలోచించి ఇకముందైనా సెలెక్షను కమిటీలు ఉంటే—అనేకమంది బాలికలు వస్తుంటారు కాబట్టి కమిటీలలో ladies ను వేయాలని కోరుతూ టైము ఇవ్వడంలేదు కనుక ముగిస్తున్నాను.

*శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్): అధ్యక్షా, సప్లమెంటరీడిమాండునుబలపరుస్తూకొన్ని విషయాలను మనవి చేయదలచుకొన్నాను. మన ప్రభుత్వం చాలఇరిగేషనుప్రాజెక్టులునిర్మించినది. కొన్నికారణాలచేతకొన్ని ఆలస్యముగాజరిగాయి. వంశధారగురించి ఒకవిషయం మాత్రం చెప్పదలచుకొన్నాను. వంశధార ప్రాజెక్టు కావాలని చాల సంవత్సరాలనుంచి ప్రజలు కోరుకుంటున్నా జరగలేదని ప్రభుత్వం మీదను మరి కొందరిమీదను అక్కడి ప్రజలకు అపోహలు కలిగి ఉండవచ్చు. కాని వంశధార విషయంలో ఒరిస్సా ప్రభుత్వానికి ఆంధ్ర ప్రభుత్వానికి మధ్య ఉన్న ఆటంకాలు కొంతవరకు కారణం. ఆంధ్రదేశంలో గొట్ట దగ్గర రిజర్వాయరు కట్టుకుంటే 25 వేల ఎకరాల మాగాణి భూమి ముంపుడు అయిపోతుంది కాబట్టి ఒరిస్సాలో కట్టడానికి అవకాశం ఉంటుందేమోనని క్రిందటి ప్రభుత్వం వారుపరిశీలన జరిపించారు. మనఇంజనీర్లు,ఒరిస్సా ఇంజనీర్లు పరిశీలన జరిపించి గుడారి దగ్గర రిజర్వాయరు కట్టుకోడం చాల ఉత్తమమైన మార్గమని, ఆస్థలం చాల బాగుంటుందని ఒక నిర్ణయానికి వచ్చారు. దురదృష్టవశాత్తు ఒరిస్సా ప్రభుత్వం గుడారి దగ్గర స్థలం ఇవ్వము. కట్టుకోడానికి అవకాశంలేదని త్రోసి పుచ్చడం, గొట్టదగ్గర రిజర్వాయరు కట్టాలని ఒక ప్రతిపాదన వచ్చినట్లు పేపర్లో పడడంవల్ల ప్రజలు ఆందోళనచెంది శాసనసభ్యులమైన మాకు టెలిగ్రాములు పంపిస్తున్నారు. అయితే జిల్లా అంతటికి అవసరమైన వంశధార ప్రాజెక్టు కట్టడం విషయంలో ఎవరికీ అభిప్రాయభేదాలు లేవు. కాని 25 వేల ఎకరాల మాగాణి భూమిని ముంచి వేయడంవలన ప్రజానీకానికి కలిగే బాధలు గమనించవలసినదిగా మనవి చేస్తున్నాను.సింగిడి దగ్గర ఒక barrageకట్టడానికి నిర్ణయంచేసి అదేవిధంగా గొట్టదగ్గర barrage కట్టుకుంటే శ్రీకాకుళం జిల్లాలో 2,50,000 ఎకరాలకు నీటిసరఫరా మొదటి పంటకు జరుగుతుంది. రెండవ పంటకు అనుకున్నంత జరుగకపోయినా 25 వేల ఎకరాల ముంపువల్ల 5 కోట్ల రూపాయలు ఇచ్చుకునే అవస్థ తప్పుతుంది. సింగిడి దగ్గర barrgae కట్టుకుంటేచాల బాగానే ఉంటుంది. ఈ విషయములో ప్రభుత్వము పరిశీలన చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మైనరు ఇరిగేషను గురించి చాల ధనాన్ని ఖర్చు పెడుతున్నాము, అయినప్పటికీ సక్రమమైన మార్గంలో జరగడం లేదు. పేకెన్ ఓవర్ గ్రామాలలో ఇనాం గ్రామాలలో ఏన్ని

కొన్ని అడ్డంకుల వల్ల పది ఏళ్లనుంచి శ్రీకాకుళం జిల్లాలో మైనరు ఇరిగేషను ఉప యోగం లేకుండా పోతున్నది. ఇప్పుడు వాటిని సమితులకు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేస్తున్నది. పదిఏళ్లనుంచి రిపేర్సులేని చెరువుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దీనికి నేను ఒక సూచన చేస్తున్నాను. ఇప్పుడు స్పెషల్ ఎగ్జిక్యూటివు ఇంజనీరు, రెగ్యులరు ఎగ్జిక్యూటివు ఇంజనీరు, ఫ్లడ్సు ఎగ్జిక్యూటివు ఇంజనీరు అని మాజిల్లాలో ముగ్గురు ఎగ్జిక్యూటివు ఇంజనీర్లు ఉన్నారు. అలా కాకుండా డివిజనుకి ఒకే ఎగ్జిక్యూటివు ఇంజనీరు క్రింద మైనరు, మేజరు అన్నీ ఆయన చేతులలో ఉంచి చెరువుల రిపేర్సు అన్నిటిని పూర్తిచేసిన తరువాత పరిషత్తులకు ఇవ్వండి, సమితులకు ఇవ్వండి. బాధలేదు. కాని ఇప్పుడున్న ప్రకారం పరిషత్తులకు, సమితులకు యిస్తే వారికి staff లేకపోవడంవల్ల ఎన్నో అవకతవకలు జరుగుతాయి. అందుచేత ఒక డివిజనుకి ఒక ఇంజనీరును వేసి ఆయనచేత చెరువుల రిపేర్సు చేయించాలి. దీనిని ప్రభుత్వం పరిశీలన చేయాలని నేను మనవిచేస్తున్నాను. తరువాత మెన్యూర్సు డిస్ట్రిబ్యూషను విషయంలో చాల అవకతవకలు ఉన్నాయి. వాటిని గురించి అనేక సార్లు శాసనసభలో రావడం, ఢిల్లీనుంచి వచ్చిన కమిటి ఇన్వెస్టిగేషన్ చేయడం జరిగింది. నిజముగా కోఆపరేటివ్ సంస్థలకు ఇవ్వాలని కోరిక ఉంటే కోఆపరేటివు సంస్థలకు యివ్వండి. కోఆపరేటివ్స్‌లో చెడ్డ జరుగుతోందంటే ఎవరికైనా ఇవ్వండి. ఒక ప్రక్క private merchants కు యివ్వడము, ఒక ప్రక్క సహకార సంస్థలకు ఇవ్వడమువల్ల సహకార సంస్థలు దెబ్బతింటున్నాయి. సహకార సంస్థలకు లైసెన్సు ఉండాలంటున్నారు. Private merchants లైసెన్సు లేకుండా వ్యాపారం చేసుకున్నాసరే ఉద్యోగులు వారిదగ్గర సేల్సుటాక్సు వసూలు చేస్తున్నారేగాని లైసెన్సు లేకుండా ఇంత manure ఎక్కడనించి వచ్చిందని అడిగిన పాపాన మాత్రం పోలేదు. అందుచేత ప్రభుత్వం ఖచ్చితంగా ఒక నిర్ణయానికి రావాలి. సహకార సంస్థలద్వారా చేయాలనే కోరికఉంటే వాటి ద్వారానే చేయించాలి. Merchants ద్వారా అంటే వారిద్వారా జరిపించాలి. కాని ఇన్ని రంగాలలో ఇంతమంది చేతులలో పెట్టడం వల్ల చాల అవకతవకలు జరుగుతున్నాయి. శ్రీకాకుళం మార్కెటింగు సొసైటీలో కార్డు సిస్టం ఇంట్రడ్యూస్ చేశాము. ప్రతి ఒక్కరికి ఇంత ఎలిజిబిలిటీ ఉందని చూపే ఎలిజిబిలిటి కార్డు ప్రకారం manure యివ్వాలనే నిర్ణయం చేశాము. ఆ మాదిరిగా ఏర్పాటు చేయండి. ఎక్కడయినా తప్పువున్నది అంటే, ఏ సొసైటీ అయినా తప్పు చేస్తూవుంటే దానిని పట్టుకొని శిక్షించి ప్రజలయెదుట పెట్టడం ధర్మముగాని, సహకార సంస్థలు సరిగా పనిచేయడము లేదని మనమే ఆందోళన చేయడము, ప్రైవేటు మర్చంట్సును ప్రోత్సాహం చేయడము మంచి పని కాదు. పాతపట్నం తాలూకాలో 50 మైళ్ళ రోడ్లు వున్నాయి. జమీం

దారులు ఏనాడో వేసుకొన్న రోడ్లు అవి. ఇంతవరకు మరమ్మత్తులు లేవు. జిల్లా పరిషత్తు వారిని అడిగితే వారు చేయలేము అని అంటున్నారు. ఈ రోడ్లను హైవేస్ డిపార్టుమెంటుకు అప్పగిస్తే వెంటనే బాగు అవడానికి అవకాశముంటుంది. విద్యావిషయములో పాలిటెక్నిక్ స్కూల్సును జిల్లాకొకటి స్థాపించడానికి ప్రభుత్వము నిర్ణయం చేసినందుకు అభినందిస్తున్నాను. వెనుకబడిన జిల్లాలకు డబ్బు రాలేదనో మరొక కారణముచేతనో ఆలస్యము చేయకుండా వెంటనే ప్రారంభించడానికి ప్రయత్నించాలి. శ్రీకాకుళం జిల్లాలో ఒక్కటే కాలేజి వుంది. శ్రీకాకుళం జిల్లాకు ఎందుకు preference ఇవ్వాలని అమ్మన్నరాజాగారు చెప్పారు. 20 లక్షల జనాభా కలిగిన జిల్లాకు ఇవాళ ఒకటే కాలేజి వుంది. అక్కడ చదువుకొన్న పిల్లల standard ఎంత తక్కువగా వుంటుందో గమనించాలి. అక్కడ ఒక అగ్రికల్చరల్ కాలేజీనికూడా స్థాపించాలని కోరుతున్నాను. శ్రీకాకుళంలో అవకాశము లేకపోతే విజయనగరం మహారాజావారి palace భూమి ఇస్తాము అన్నారు కనుక అక్కడయినా స్థాపించాలని కోరుతున్నాను. ఈ విషయములో శ్రద్ధ వహించాలని కోరుతూ ఈ అవకాశ మిచ్చినందులకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

*శ్రీ కె యల్. నరసింహారావు (ఎల్లందు-జనరల్): అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ డిమాండ్సుమీద మాట్లాడే విషయాలు చాల వున్నాయి. క్లుప్తముగా పాయింట్సునే చెపుతాను. నాగార్జునసాగర్ క్రింద పుల్లారెడ్డిగూడెం, కలస, లంబాడీ తాండ అనే 3 గ్రామాలు మునిగిపోయినవి. దాని మూలముగా అక్కడ 2 వేలు ఎకరాలు మునిగిపోయాయి. వారికి నష్టపరిహారముగా ఇతరచోట్ల భూమి చూపించవలెనా లేక నగదురూపముగా ఇవ్వవలెనా అనేది ప్రభుత్వానికి చాలకాలముగా ఆలోచనలో వుంది. ఆ భూమిఅంతా మునిగిపోయి 3 సంవత్సరాలయినా వారికి ఇంతవరకు ఇచ్చింది ఏమీలేదు. అయితే కళ్లగుంట అనే అడివిలోపల కొంతభూమిని చూపించారు. అక్కడ వారిభూమి ఎంతఅయితే మునిగిపోయిందో అంతభూమి ఇవ్వడానికిబదులు కుటుంబానికి 5 ఎకరాలు మాత్రమే ఇస్తామని చెప్పారు. 20 ఎకరాలలోపున వున్నవారికి మొత్తము భూములే ఇవ్వండి. అంతకుపైగా వున్నవారికి నగదుగా నష్టపరిహారము ఇవ్వవచ్చునని మేము కోరాము. కాని ఆనాడు ప్రభుత్వము కుటుంబానికి 5 ఎకరాలు మాత్రమే ఇస్తాను అన్నది. ఆ అడవిఅంతా కొట్టి వారు బాగుచేసుకొన్నారు. పెద్దపెద్ద చెట్ల మొదళ్ళు ముదిరివుండడంవల్ల సేద్యానికి యోగ్యము కావడంలేదు. నాగార్జునసాగర్ వద్ద నున్న బుల్‌డోజర్సును పంపించి సాపుచేయించి పెట్టండయ్యా అంటే వారు చేయడానికి వీలులేదని అంటున్నారు. అగ్రికల్చర్ డిపార్టుమెంటువద్దకు పొండి. అని అంటున్నారు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారివద్దకు పోతే గంటళ్ళు

రు. 35/—లు చెల్లిస్తేగాని బుల్డోజర్సు ఇవ్వము అని వారు అంటున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కడుతున్నందుకు ప్రజలు సంతోషిస్తున్నారు. ఈ సందర్భములో 3 గ్రామాల ప్రజలకు నష్టము కలిగి వారు బాధపడుతూవుంటే అది మన దేశానికి ఏమి మేలో అర్థముకావడం లేదు. అందుచేత డామ్‌వద్దవున్న బుల్డోజర్సును పంపించి వారికి ఇచ్చిన మేరకయినా సాగుచేసుకోడానికి అనుగుణముగా సాపుచేయించవలెనని కోరుతున్నాము. అడవిలోపల 25 మైళ్ళ దూరమున వారికి భూములు ఇచ్చారు. అక్కడకు రోడ్డు వేస్తామన్నారు. ఇంత వరకు వేయలేదు. భూమికి నష్టపరిహారం ఇచ్చేంతవరకు crop compensation ఇవ్వవలసి వుంటుంది. వారికి 3 సంవత్సరాలకు crop compensation ఇవ్వవలసి వుంటుంది. వారికి ఒక సంవత్సరముయొక్క crop compensation మాత్రమే ఇచ్చారు. తతిమ్మాది ఇవ్వకుండా అట్లానే ఆలస్యము చేస్తున్నారు. అధికముగా అక్కడ ఏదయినా భూమి కావాలంటే market value కి ఇస్తామంటున్నారు. మునిగిపోయిన భూములు నిమిత్తముగా వారికి ఇచ్చిన భూమి 400 ఎకరాలే. ఇంకా భూమి కావాలంటే ఎకరము ఒకటింటికి రు. 200/—లు వరకు charge చేసేటట్లుగా వినికిడి. కొన్ని తరాలుగా సాగుచేసుకొంటున్న భూములకు ఎకరానికి రు. 80/—లు రు. 100/—లు ఇచ్చారు. రేపు 17-7-60 న నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు మీటింగు జరగబోతోంది కాబట్టి ఈవిషయాలన్నింటిని ఆలోచించి ఆ భూము లన్నింటిని సాపుచేయించడానికి కృషిచేయవలెనని కోరుతున్నాను. ఇక మైనర్ ఇరిగేషన్ విషయము. వెంసూర్‌దగ్గర మల్లకుంట అనే ఒక చిన్న కుంట వుంది. దానిని మరమ్మత్తు చేయవలసిన అవసరముంది. ఆఫీసర్లు సర్వేచేసి technical reports పంపించినప్పటికి మంత్రిగారు ఏదో ప్రత్యేక రాజకీయ కారణాలతో దానిని వెనుకకు పెట్టివుంచారు. దానినిగూర్చి అప్పుడు మంత్రిగావున్న జె. వి. నరసింగ రావుగారికి represent చేశాము. తప్పనిసరిగా వారు permission ఇస్తాము అన్నారు. ఇస్తాను, ఇస్తాను అంటూనే ఆ పదవినుంచి వారు పోయారు. తరువాత మంత్రిగారికి represent చేశాము. కాబట్టి ఈ విషయ మాలోచించాలని కోరుతున్నాను. నరసింగరావుగారి కాలములో ఎదుళ్ళవాగు ప్రాజక్టు అని, బేతంపూడి గుట్టలచెరువు మొదలైన వాటన్నింటికి foundations వేయడము జరిగింది. కాని ఇంతవరకు పని ప్రారంభించలేదు. సంవత్సరాల తరబడి పని ప్రారంభించకుండా వుండడము ఎంత హాస్యాస్పదము. ఒక ప్రాజక్టును కట్టబోతున్నామని ప్రజలకు ఆశకొల్పి ఎన్నాళ్ళకు ఆపని పూర్తిచేయకుండా వుండడము ఏమీ న్యాయముకాదు. దానివిషయములో estimates sanction కాలేదని అంటున్నారు. ఈ విషయములో శ్రద్ధ తీసుకోవాలి. Public contri-

bution తో కుంటలు, చెరువులు మరమ్మత్తు చేయడమునుగురించి కొంత చెప్పవలసి వున్నది. 6, 7 సంవత్సరాల క్రితము మధిర తాలూకాలోని బీరవెల్లి వాగుకు అనకట్ట కట్టడానికి అక్కడి ప్రజలు తహశీలులో వల రు. 1800/–లు జమకట్టారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఇరిగేషన్ సమావేశములో మంత్రిగారితో ఈ విషయమును చెప్పుకొనడం జరిగింది. డబ్బుకట్టి 6, 7 సంవత్సరాలయింది. కాబట్టి పని ప్రారంభిస్తామని చెప్పారు. ఇంతవరకు దానికి estimations లేవు అని అంటున్నారు. చల్ల సముద్రం చెరువువుంది. నైజాము కాలములో దాని నిర్మాణము ప్రారంభించారు దాని estimations సక్రమముగా లేవని వాయిదా వేశారు. ఇంతవరకు pending లో వుంది.

ఇక ఆటవిక శాఖ విషయము. మా ప్రాంతం ముఖ్యముగా అడివి ప్రాంతము. అక్కడ గ్రామాలకు అనుకొని reserved forests వున్నవి. వాటిని కొంత దూరము తరలించండి అని అక్కడి ప్రజలు కోరుతున్నారు. తిమ్మారెడ్డి గారు మంత్రిగా వున్నపుడు చెపితే నిజమే అట్లా గ్రామానికి ఈ ఫారస్టు అంటుకొనివుంటే కొన్ని ఇబ్బందులున్నాయి. మృగాలు వచ్చి పశువులకు నష్టముకల్గిస్తాయి. ప్రాణహాని జరుగుతుంది, కాబట్టి వెనుకకు తరలించడానికి ఆలోచిస్తామని అన్నారు. ఆ ఆలోచన ఎంత కాలము సాగుతుందో ఎన్ని పశువులు చస్తేగాని ఆ boundary line వెనుకకు తగ్గనని అంటుందో తెలియదు కాబట్టి ఒక అరమైలు దూరమో లేక ఒక మైలు దూరమో ఈ reserved forests ను వెనుకకు తరలించడం అవసరమని మనవిచేస్తున్నాను. వరదలు వచ్చినపుడు గోదావరి ఒడ్డున వున్న గ్రామాలు కొట్టుకొని పోతున్నాయి. బూర్గంపాడు తాలూకాలోపల కొన్ని గ్రామాలు ఒడ్డునేవున్నవి, ఏమాత్రము వరదవచ్చినా అవికొట్టుకొని పోయే ప్రమాదము వుంది. దగ్గరలోవున్న అడవిలో ఎత్తయిన ప్రదేశము ఇస్తే ఇండ్లుకట్టుకొంటామని రాయగూడెం ప్రజలు అంటున్నారు. మంత్రిగారికి represent చేసుకొన్నాము. వారు ఆలోచిస్తామన్నారు. ప్రతి సంవత్సరం వరదలువచ్చి ఆవూళ్లు కొట్టుకొని పోతూనే వున్నాయి. మంత్రిగారు ఏమీ శ్రద్ధతీసుకొన్నట్లు కనపడ్డం లేదు. Co-operatives కొరకు మనం దీనిలో 3 లక్షల రూపాయలను ఇస్తున్నాము. ఈ మధ్యనే గవర్నరుగారి ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తు ముఖ్యమంత్రిగారు ఖమ్మం బ్యాంకు గురించి చెప్పటానికి ప్రయత్నించారు. "అనేక అవకతవకలున్నాయి. వాటిని సరిదిద్దుకోవటానికి ఎన్నో అవకాశాలనిచ్చాము. ఎన్ని అవకాశాలిమ ఇచ్చినప్పటికీ వారు సరిదిద్దుకోని కారణంగా మేము దానిని సూపర్‌సీడ్ చేశాము. అవక తవకలున్న వాటిని సూపర్‌సీడ్ చేయకపోతే ఏంచేయాలి?" అని ముఖ్యమంత్రిగారు అన్నారు. నేను ముఖ్యమంత్రి

గారిని కొన్ని ప్రశ్నలు అడుగుతాను. దీనిలో వున్న అవతవకలను సరిదిద్దుకోటానికి ఎన్నిసార్లు అవకాశాలను ఇచ్చారు? అసలు అవకాశం అనేది ఇచ్చారా? ఒకవైపు దుర్వినియోగం అయినదని రుజువుచేయగల పరిస్థితిలో వున్నారా? అని అడుగుతున్నాను. సిద్ధారెడ్డిగారు (M. L. C) గారి నాయకత్వం క్రింద బలం లేక ఎన్నికలలో walkout చేస్తే అది ఒక అవకతవకకు కారణంఅంటే నేనేమీ చెప్పలేను. తెలంగాణా ప్రాంతంలో అప్పులు ఇవ్వవలసిన పరిస్థితి వచ్చినపుడు షేర్ ధనాన్ని అప్పు శాంక్షన్ అయిన తరువాత మినహాయించుకొనే ఆచారంఅన్ని Central banksలోనూ వున్నది.ఒక్కదాని ముఖానమాత్రమే వ్రాసివుండలేదు. అయినప్పటికీ తెలంగాణాలోవున్న 10 banks లో దీని ఒక్కదానిమీద నేచర్య తీసికోవలసిన అవసరం ఎందుకు వచ్చిందంటే—అది కాంగ్రెసువారి చేతుల్లో లేదు, opposition వారి చేతుల్లోవుంది. ఆ కారణానికి మించి వేరేకారణం ఏమీలేదు. ఆ విషయం వచ్చినపుడు మిమ్మల్ని పిలిచి ఆలోచిస్తామని కోపరేటివ్ మినిష్టరుగారు వాగ్దానంచేశారు. కాని చేసిన వాగ్దానాలను చెల్లించుకొనే అలవాటు వారికిలేదు. కోఆపరేటివ్ ధనాన్ని దుర్వినియోగపర్చటానికి మన మంత్రిగారు ఏమాత్రం వెను దీయటంలేదు. భద్రాచలంలో దేవాలయ నిర్మాణం కొరకు రహస్యపు సర్క్యులర్స్ పంపిస్తున్నారు. ప్రతి కోఆపరేటివ్ సొసైటి ధనాన్ని దానికి అర్పించటానికి అవకాశం కల్పిస్తున్నారు. (bell). ఇక ఎక్కువ టైమ్‌లేదు కనుక పోలీసుల గురించి ఒక విషయం తెల్పి ముగిస్తాను. ఇది హైదరాబాదు- అంటే మనరాష్ట్రానికి రాజధాని. ఇక్కడ మంత్రులు వుంటారు, పెద్దపెద్ద ఉద్యోగస్తులువుంటారు, డిపార్ట్‌మెంటల్ హెడ్స్‌వుంటారు. కాని ఇక్కడ మేము వినేది 'ప్రత్యేకంగా ఆడవారిని అవమానించటానికి ఇక్కడి పోలీసువారు తయారౌతున్నారు' అని, ఎంత గౌరవనీయులైనప్పటికి బజార్లో పోతుంటే నిర్బంధంగాలాగి అవమానపర్చటానికి ప్రయత్నం చేస్తున్నారనేది స్పష్టమైన విషయం. అట్లాచేసినవారిని తాత్కాలికంగా అరెస్టుచేసి జామీనుమీద విడుదలచేశారు. ఆడవాళ్ళను అగౌరవపరచిన పోలీసువారికి జామీన్ ఇవ్వవలసిన అవసరం ఏమికల్గింది? డిపార్టుమెంటువారు నేరుగా కోర్టుకు అప్పగించకుండా ఎందుకు వుండవలసి వచ్చిందని అడుగుతున్నాను. ఇదివరకు బడ్జెటు సెషన్ లో 11 దోపిడి కేసులలో వున్న కరీంనగర్‌లో పనిచేసిన సబ్ఇన్‌స్పెక్టరు చింతకానిలో వున్నాడా? అనిఅడిగితే ఉన్నాడు అని మంత్రిగారు ఒప్పుకొని అతన్ని continue చేయిస్తున్నారు. అటువంటి వాడిని continue చేయిస్తుంటే మనదేశంలోని స్త్రీల పరువు మర్యాదలు నిలవవనీ హైదరాబాదు నగరంలో జరిగినదానిని మంత్రిగారు గుణపాఠంగా తీసుకొని ఇప్పటికైనా పొరపాట్లుచేస్తున్న ఉద్యోగస్థులను ముఖ్యంగా పోలీసువారు ఆడవారిమీద విరుచుకు

పడుతున్నప్పుడు వారిపై కఠినమైన చర్యతీసికొని శిక్షలు వేయాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ. కె. పున్నయ్య (చీపురుపల్లి—రిజర్వుడ్): అధ్యక్షా: ఆర్థికమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ సప్లిమెంటరీ డిమాండ్సును బలపరుస్తూ కొన్ని విషయాలను మీద్వారా వారికి తెలియజేయాలను కొంటున్నాను. సప్లిమెంటరీ డిమాండ్సులో కాంట్రవర్సీకి అవకాశం లేదు. అయినా ఈ అవకాశాన్ని పురస్కరించుకొని కొన్ని విషయాలు చెబుతాను.

ప్రభుత్వంవారు administrative reforms committee ని వేశారు. చాలా సంతోషం. దానికి స్వాగతం ఇస్తూ చాలామంది సభ్యులు మాట్లాడారు. Questionnaire అనేదానిని తయారుచేసి సమాధానాల నిమిత్తం సభ్యులకు పంపటంలేదు. Terms of reference పైన అభిప్రాయాలు సేకరించాలని 1వ తేదీన ఒక సర్క్యులర్ పంపిస్తూ 15వ తేదీలోపు పంపించాలి అని చెప్పారు. 15వ తేదీలోపు సాధ్యం కాదు కనుక అభిప్రాయ సేకరణకు నెలాఖరువరకు కాలాన్ని పొడిగించటానికి వారికి తగిన ఉత్తర్వులు ఇస్తారని నేను భావిస్తున్నాను. Questionnaire కూడా అదే సందర్భంలో వస్తే బాగుంటుంది. Terms of reference లో 5 points కన్పిస్తున్నాయి. ముఖ్యంగా Board of Revenue విషయం కన్పిస్తున్నది. అందువల్ల Questionnaire ను ప్రధానమైనదిగా కమిటీ భావించి సభ్యులకు పంపించినపుడే సభ్యులందరూ తమ అభిప్రాయాలను పంపించటానికి వీలుంటుంది.

ఇక ఆఫీసర్లపై ప్రజలు కొన్ని కంప్లయింట్స్‌ను పైఅధికారులకు పంపిస్తారు. ఉదాహరణకు తహసిల్దారుపై కంప్లైంట్ చేస్తు R. D. O కో లేక కలెక్టరుకో ఒక పిటిషన్ ప్రజలు పంపించి enquiry చేయవలసిందిగా కోరితే enquiry కొరకు ఆ పిటీషన్‌ను అదే తహసిల్దారుకు పంపటం జరుగుతున్నది. వెంటనే తహసిల్దారు మేల్కొని తన లోపాలు సరిదిద్దుకొంటాడు. అందుచేత ఆ procedure మార్చాలి. క్రింది ఆఫీసర్‌పై అప్పీలు చేస్తే పై ఆఫీసర్ ఎంక్వయిరీ చేయాలి. పిటిషన్ పంపించినవారిని పిలిపించి 'మీరు చేసిన ఎలిగేషన్ ఏమిటి? రుజువుచేయండి' 'అని అడిగి విచారణ చేయాలి. అందుచేత అటువంటి విధంగా పద్ధతిని మార్చటానికి ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ ఆలోచిస్తుందని నేను ఆశిస్తున్నాను.

జిల్లా పరిషత్తులను, పంచాయితీలను మనం ఏర్పాటు చేశాము. అవి చక్కగా పనిచేస్తున్నాయి. అవి ఇతోధికంగా ప్రజల అభిమానాన్ని చూరగొం

టున్నాయి. కాని వాటికి తగువిధంగా డబ్బు లేదని చెప్పక తప్పదు. ఎలిమెంటరీ స్కూల్స్ ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నారు. వాటికి buildings లేకుండా వున్నాయి. Buildings కట్టటానికి జిల్లా పరిషత్తులవద్ద తగినంత డబ్బు లేదు. L. D. scheme క్రింద ఈ buildings ను construct చేస్తే బాగుంటుందని పరిషత్ వారు అభిప్రాయపడుతున్నారు. పరిషత్కు వున్నడబ్బు, ఎలిమెంటరీ పాఠశాలల భవననిర్మాణానికి, రోడ్ల నిర్మాణానికి, మంచినీటి బావులు ఏర్పాటు చేయటానికి చాలకుండా వుంది. అందువల్ల వాటికి గవర్నమెంటు ఎక్కువడబ్బు allot చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాకు అన్ని విధాల సౌకర్యాలను కలుగచేస్తున్నందుకు సంతోషమే. కాని కొన్ని విషయాలలో 50% కంట్రిబ్యూషన్ ఇవ్వాలని చెప్పటంవల్ల చాలా కష్టంగావుంది. ¼ కంట్రిబ్యూషన్ అంటే ఏదోవిధంగా సేకరించటానికి ప్రయత్నించవచ్చు. ఇప్పుడు రోడ్లుకూడ జిల్లా పరిషత్ల క్రిందకు రావటంవల్ల వాటిని సక్రమంగా నిర్మించటాని, అవకాశం లేకుండా పోతున్నది. ఇవిగాక చిన్నచిన్న V. R. D. స్కీములు వున్నాయి. 12 మైళ్ళ పొడవువుండే రోడ్డుకు 50% కంట్రిబ్యూషన్ ఇవ్వాలంటే చాలా కష్టంగా వుంది. అందుచేత ¼ కంట్రిబ్యూషన్ చేస్తే ప్రతి సంవత్సరం 20, 26 మైళ్ళ రోడ్డు వేసుకోటానికి వీలు వుంటుంది కనుక ఆ విషయాన్ని మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. షెడ్యూల్ కాస్ట్ వారికి, వెనుకబడినవారికి స్కూల్స్లో seats ఇవ్వటంలో, హాస్టల్స్లో, house sites ఇవ్వటంలో ఇతోధిక సహాయం చేస్తున్నందుకు సంతోషమే. కేవలం అవి చేసినంత మాత్రాన వారికి అభివృద్ధి జరుగుతున్నట్లు కాదు. రిఫార్మేటివ్ ధోరణిలో కార్యక్రమం సాగాలి. అస్పృస్యతా నిర్మూలనకు ప్రోపగండా పెద్ద ఎత్తున జరగాలి. అటువంటిదేమీ జరగటం లేదు. ప్రతి గ్రామంలోనూ విరివిగా ప్రచారం జరగాలంటే ప్రభుత్వం social welfare department ను గట్టిగా వినియోగించుకోవాలి. నాన్ అఫీషియల్ ఆర్గనైజేషన్స్కు తగిన సహాయం చేయాలి. 'హరిజనడే' అని ప్రతి నెలా 30 తేదీని ఏర్పాటు చేశారు కాని ఆ కార్యక్రమంలో ఎవరూ పాల్గొనటంలేదు. వారు పెట్టే మీటింగ్స్కూడా హరిజనులు వుండే వీధులలో పెడుతున్నారు కాని ఇతర కులాలవారు వుండే ప్రాంతాలలో పెట్టటం లేదు. సాంఘిక చైతన్యంకోసం, హరిజనులుకూడ బాగుపడటంకోసం మీరంతా హృదయాలు మార్చుకోండి అని చెప్పి బహుమానాలుకూడ ఏర్పాటు చేయాలి. నాన్ అఫీషియల్ ఏజంట్స్కు ఎక్కువ ప్రోత్సాహం ఇచ్చి ఈ కార్యక్రమములను నడిపిస్తే మంచిది. అస్పృశ్యతా నివారణ శాసనాన్ని పోలీసు డిపార్టుమెంటువారు strict గా అమలుచేయాలి. కాఫీహోటల్లో ప్రవేశం లేకుండా వుంది. టిన్డబ్బాలలో కాఫీ ఇవ్వటం జరుగుతున్నది. పోలీసులుకి

S. I. లు చూస్తున్నారు కాని cases book చేయటంలేదు. రాడికల్ ఛేంజెస్ గురించి మన ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి. హరిజన ఆఫీసర్లు వున్నారు. రిక్రూట్‌మెంట్స్ సందర్భంలో వారికి ఇచ్చిన మార్కులు ప్రొమోషన్‌లోకూడా ఇవ్వటానికి ప్రభుత్వం పూనుకోవాలి. Candidates లేరనేపేరుతో ప్రొమోషన్స్ ఇవ్వకుండా వుండటం జరుగుతున్నది. అందుచేత ప్రభుత్వం వాటి విషయాలలో సరైన దృక్పథాన్ని అవలంబించాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా, నేను మాట్లాడే సమయములో విద్యాశాఖా మంత్రిగారు సభలోనికి దయచేసినందుకు వారిని నేనుఅభినందిస్తున్నాను. ముఖ్యంగా Backward Classes కు సీట్లను ఇచ్చే విషయములో (Interruption)

విద్యాశాఖ మంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు) : అసలు అన్నింటికీ సమర్థులైన వారు ఆర్థికమంత్రిగారు ఉన్నారు.

శ్రీ జి. లచ్చన్న : ప్రస్తుతము Backward Classes కు సంబంధించిన సమస్యలను గురించి మొన్న గవర్నరుగారి ఉపన్యాసము మీద అభినందన తీర్మాన సందర్భములో నేను చెప్పదలచిన విషయములను చెప్పినాను. ప్రస్తుతము ఒక్క విషయమును మాత్రము విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి తేవలసియున్నది. ఇప్పుడు selections జరుగుతున్నవి. Selections ను Regional Committees ద్వారా నడిపించుతున్నారు. ఇందులో మంత్రిగారికి కూడ తెలిసినటువంటి ఒక బహిరంగ రహస్యము జరుగుతున్నది. Selections లో సీట్లు సంపాదించటానికి bogus certificates ను సంపాదించి presenst చేస్తే వాటిని ఆమోదించిసీట్లు ఇస్తున్నారు. ఏ ప్రాంతాలలో ఉన్నవారు ఆయా ప్రాంతాలనుంచి వచ్చే backward class వారికి కొన్ని సౌకర్యాలను ప్రభుత్వము కలుగజేస్తూంటే, వారిని రానివ్వకుండా bogus certificates produce చేసినంత మాత్రాన, అవి నిజమైనవి అవునో కాదో విచారించకుండా bogus certificates తెచ్చినవారికి సీట్లు యిచ్చివేయడము ఎంతటి అన్యాయమో విద్యాశాఖ మంత్రిగారు గుర్తిస్తారని అంటున్నాను. నిజముగ backward class కు చెందినవారికి ఈబోగసు సర్టిఫికేట్లు తెచ్చినవారివల్ల సీట్లు దొరకడములేదు. దీనివల్ల చాలా అపకారము జరుగుతున్నది. ఈ విషయములో కోర్టులకు పోవడము, ప్రభుత్వము ప్రతిసంవత్సరము విచారించడము, విమర్శించడము జరుగుతున్నది. కాని అవి యథాప్రకారముగానే జరిగిపోవడము చూస్తున్నాము.

Engineering Committee సమావేశము కావడము ప్రారంభమైనట్లుగా కనబడుతున్నది. రేపు 12వ తేదీన Medical Committee సమావేశ ప్రారంభము కానున్నది. అందువల్ల reserved seats కొరకు select చేసిన candidates యొక్క list తయారుచేసి, Backward class Organization కు, Depressed Class League వారికి పదిదినములు అయినా time ఇస్తే వారు ఏదైనా point out చేయటానికి వీలుగా ఉంటుంది. నేను చెబుతున్నదానికి కారణము ఏమిటంటే, ఇదివరకు bogus certificates తెచ్చినవారు సెలెక్టు అయినారు. వారు కాలేజీలో చేరిపోయినారు. కాబట్టి వారిని ఎట్లా తప్పించి, ఇంటికి పంపివేసేది అని అంటున్నారు. జరిగిపోయేది జరిగిపోయింది. ఇకముందు అయినా అలాంటి పరిస్థితి రాకుండా select అయిన candidates కు final గా admission దొరకకముందు, కనీసము 10 దినములు గడువు ఇస్తే, League వారు, organization వారు ఫలానా వారివి bogus certificates కాబట్టి వారి admission cancel చేయవచ్చునని చెప్పే అవకాశము ఉంటుంది. అలాంటివాటికి తగిన rectification చేయటానికి వీలు అవుతుంది. Lists సప్లయిచేసే విధానము ప్రభుత్వమువారైనా అమలు జరపటానికి, అందుకు తగిన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ bogus certificates issue చేసిన ప్రభుత్వాధికారులే దీనికి కారకులని చెప్పటానికి వీలులేదు. అనధికార్లు చాలామంది బాధ్యులని చెప్పదగును. వారి యొక్క influence కు లోబడి అధికార్లు సర్టిఫికేట్లు issue చేయడము తప్ప మరేమి ఉండదు. గ్రామాధికార్లు కానివ్వండి, స్థానిక శాసనసభ్యులు కానివ్వండి, మరి ఇతరులు కానివ్వండి అధికార్లను influence చేసి ఇలాంటి సర్టిఫికేట్లను issue చేయించినందుకు, వారిపైన prosecution చర్య తీసుకోవడము అవసరము. ఇది ఒక policy గా ప్రభుత్వము declare చేస్తూ, దానిని ఆచరణలో పెట్టేటట్లు strict గా observe చేస్తే, ఈలాంటి bogus certificates ఇక ముందైనా రావు అని నా నమ్మకము. ఈ రెండు విషయములను విద్యాశాఖ మంత్రిగారు గమనించి, ఇలాంటి అక్రమ విధానాలను జరుపకుండా చేస్తారని ఆశిస్తున్నాను.

తరువాత అబ్కారీ విషయము ఒకటి ఉన్నది. ఈ విషయములో నేను రెండు సంగతులు చెప్పదలచుకున్నాను. ఈ అబ్కారీ విషయములో ప్రభుత్వం ఏదైనా ఒక policy ని నిర్ణయించి అమలు జరుపుతున్నదో, లేదో తెలియదు. అబ్కారీ విషయములో ప్రభుత్వము తరఫున ఒక Sub-Committee ని నియమించడము అవసరమని చెబుతున్నారు. అది ఎంతవరకు అవసరమో నాకు

కూడదు అనుకోండి. ఒకవేళ దానినిగురించి మాట్లాడినను, అది తప్పుగా భావించ వచ్చు. నేను మాట్లాడినదానిని కొట్టివేసినా నాకేమి అభ్యంతరము లేదు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: గౌరవ సభ్యులు లచ్చన్నగారు మాట్లాడిన విషయము నిజమైనదేనా ?

శ్రీ జి. లచ్చన్న : ఖచ్చితముగ నిజమనే అంటున్నాను. ఈ ఒక్క డిపార్టుమెంటుకే అలాంటి Sub-Committee ని వేయడము అవసరమని తోచి cabinet వేస్తున్నది. ఈ Abkari Sub-Committee ని గురించి నాకు ఒక అనుమానము కలుగుతున్నది. ఈ ఒక్క డిపార్టుమెంటుకొరకు Sub-Committee నియామకము special గా cabinet meet చేసి, జరుపడ మేమి ? మరి ఏ ఇతర డిపార్టుమెంట్ల విషయములోనైనను మంత్రులు సంతక ములు పెట్టి file circulate చేయడమనేది ఎందుకో, ఈ abkari Department ను గురించి మాత్రము special గా శ్రద్ధ తీసుకుని cabinet meet చేయడమనేది ఎందుకో అర్థము కాలేదు. దీనికి ఉన్న విశిష్టత ఇతర డిపార్టుమెంట్ల విషయములో మంత్రులకు ఎందుకు ఉండకూడదు ? అలాంటి దుర్గతి ఈ ఒక్క ఆబ్కారీ డిపార్టుమెంటుకు ఎందువల్ల పట్టింది. ఆబ్కారీ డిపార్టుమెంటునుగురించి ఇదొకగొప్పవిషయముగ మంత్రులు treat చేస్తున్నారు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, దీనికి కారణము మనవిచేస్తాను. Abkari విషయములో cabinet discuss చేసి policy ని నిర్ణయించవలసి యున్నది. ఇందులో చాలా difficult problems ఉన్నవి. పైగా ప్రతి ఒక్క విషయములోను మంత్రులు ఒకేసారి meet చేయాలంటే వీలుండకపోవచ్చు మంత్రులు అనేక పనులమీద వెళ్లుతూఉంటారు. వారివారి programmes అదివరకే fix up అయివుంటాయి. అవి అన్ని cancel చేసు కుని cabinet లో meet చేయ అంటే, కొంతవరకు కష్టసాధ్యము కావచ్చు. కాబట్టి time ను బట్టి, subject యొక్క అవసరముబట్టి meet చేయడము జరుగుతుంది. లేకపోతే ఒకొక్క సమయములో file circulation జరుపు కోవచ్చు. అందువల్ల Abkari విషయములో difficult problems ను గురించి discuss చేసి policy ని నిర్ణయించడము జరిగి ఉంటుంది, తప్ప ఇందులో ఎక్కువ విశేషము యేమీలేదు.

శ్రీ జి. లచ్చన్న : మంత్రిగారికి ధన్యవాదములు చెబుతున్నాను. కాని మిగతా విషయములలో, అది ఎంత బ్రహ్మాండమైన విషయము అయినా సరే, అది ఆఖరుకు G. A. D. కి సంబంధించిన విషయము అయినాసరే cabinet

మంత్రులు అందరు మూడు నిమిషములైనా సమావేశమై పరిష్కారము చేసు కోటానికి అవకాశము లేదని చెబుతున్నారు కాని, Abkari విషయములో మాత్రము మొత్తము cabinet కు time ను adjust చేసుకుని meet చేయ డము అంటే, అందులో ఎంత గంభీరమైనటువంటి, ఎంత అత్యున్నతమైనటువంటి. రహస్యాలు, విధానాలు ఇమిడి ఉన్నవో, అది లోకానికే అర్థముకావడములేదు! ఇప్పుడు అబ్కారీ విషయములో ఒక Sub-Committee ని వేయడము. నకు నాకేమి అభ్యంతరము లేదు కాని ఒక్క విషయము మనవిచేస్తాను. ఇందులో పెద్దపెద్ద గ్రూపులు ఏర్పడినవని నేను క్రిందటి సంవత్సరముకూడ ప్రభుత్వానికి మనవిచేశాను. అది ప్రభుత్వముయొక్క సహజధోరణి అనండి, మాకేమి? మాకు మెజారిటీ ఉన్నది. మమ్ము బైటవారు మమ్ములనుగురించి ఎన్ని అయినా చెప్పుకోనివ్వండి. మమ్ములను ఎవరు ఏమీ చేసేది లేదు అని అనుకుంటున్నదన్న భావము కలుగుతున్నది. దీనినిగురించి నేను ప్రభుత్వాన్ని ప్రశ్నించదలచుకో లేదు. పెద్ద గ్రూపులు అబ్కారీ సహకార సంఘములకు కంట్రాక్టుకు ఇవ్వకూడ దని, చిన్న గ్రూపుల సొసైటీలకే ఇవ్వడమనేది ఉంటున్నప్పుడు, పెద్దవి అన్నీ individuals కు ఇస్తున్నారు. దీనివల్ల మధ్యతరగతి వారిని దోపిడి చేయడము జరుగుతున్నది. ఈ విధానమును అరికట్టటానికి ప్రయత్నించడము అవసరము ఈ contracts కేవలము గీతగీసుకునే వారికే ఇవ్వాలి, ఆదచ్చేలాభము వారికే వచ్చేటట్లు చేయాలని వారు కోరినప్పుడు, వారు చిన్నచిన్న సొసైటీలను ఏర్పాటు చేసుకుని, contracts ఆ సొసైటీలకు ఇవ్వమని కోరితే, ఆవిధముగ చేయకుండా individuals ఇవ్వడము జరుగుతున్నది. ఇందులో జరుగుతున్న పరస్పర వైరుధ్యాన్ని మంత్రిగారు గుర్తించాలని కోరుతున్నాను. చిన్నచిన్నవి తీసుకోండి. పెద్దవిమాత్రము ముట్టుకోకండి అని చెబుతున్నారు. ఇందులో పరస్పర వైరుధ్యమును మంత్రిగారు గుర్తించవలసి యున్నది. పెద్దపెద్ద గ్రూపు లను చిన్నచిన్నవిగా చేయమని నేను ప్రభుత్వానికి మొదటినుంచి చెబుతున్నాను. కాని పెద్ద గ్రూపులకు ఇవ్వవలెనని అనడము మాత్రము వ్యక్తిగతముగ కొంత మందికి వ్యాపారస్థులకు ప్రభుత్వము మద్దతు ఇవ్వడమనేది స్పష్టముగ కనబడు తున్నది. దీన్ని ప్రభుత్వమువారు ఒప్పుకున్నా, ఒప్పుకోనకపోయినా, లోకము గుర్తిస్తుందని నమ్మాలి, దీన్నిమాత్రము లోకమునకు తెలియకుండా దాచుకో లేరని అంటున్నాను. సొసైటీలలో జరుగుతున్నటువంటి మోసములను అరి కట్టించటానికి ప్రభుత్వము శ్రద్ధ వహించాలి. "cooperation" అనేదానికి "Operation" అనే వాడుక పదమును ప్రభుత్వము మరచిపోకూడదు. దీనిని గురించి నేను ప్రస్తుతము చర్చించదలచుకోలేదు. అందువల్ల నేను ప్రభుత్వానికి మనవి చేయదలచుకున్నది ఏమిటంటే, ప్రభుత్వానికి ఇది ఒక policy గా పెట్టు

కున్నప్పటికి నీ సభ్యులు చెప్పేదానికికూడ కనీసము 50% అయినా విలువఇచ్చి honour చేయకపోతే, దీనికి ఫలితము ఏమిటని అనుకోవాలి? అసలు ప్రభుత్వ వాగ్దానాలన్నా, ప్రకటనలన్నా. దేశంలో ఎవరికైనా విశ్వాసం ఉండే దానికి అవకాశం ఉంటుందా అని నేను అడుగుతున్నాను. ఇప్పుడు తప్పనిసరిగా Sub-Committee వేసినారు. దాంట్లో ఆర్థిక మంత్రిగారు తప్పనిసరిగా ఉంటారని నానమ్మకము. అందువల్ల వారు తప్పనిసరిగా పట్టుపట్టి వెంటనే చేయవలెనని కోరుతున్నాను. ఇంకా time ఉన్నది. ఇప్పుడు జులై మధ్యలో ఉన్నాము. అక్టోబరు 1st నుంచి క్రొత్త అబ్కారీ ఏడాది వస్తుంది. అందువల్ల వెంటనే అన్నీ విడదీయండి. చిన్న స్థాయిలో చేయండి లేక పెద్ద groups ఇచ్చితీరాలి. ఇవ్వక పోతే, దాని పరిణామం చాల ఉంటుంది. అది అనుభవించినప్పుడు చాల ప్రమాదం, అనుకొంటారు. తెలంగాణాకు సంబంధించినంతవరకు నేను చెప్తున్నాను. నేను ఇటీవల కొంతకాలము అబ్కారీ సంఘానికి పెద్ద ప్రెసిడెంటుగా ఈ వ్యవహారాల పరిశీలనలో ఉన్నాను. దాని సమయం వచ్చినప్పుడు. దాని పరిణామం ఎట్లావస్తుందో చెప్పలేము. అప్పుడు మీరునేను బాధ్యత వహించడానికి అవకాశం ఉండదు. ఎవరిని నిందించే అవకాశం ప్రభుత్వానికి అంతకంటే ఉండదని నేను మనవిచేస్తున్నాను. దీనిమీద మాత్రం చాల serious గా ఆలోచించి తప్పనిసరిగా గ్రూపులు ఇవ్వండి లేక గ్రూపులైనా విడదీయండి. కాని గ్రూపులవల్ల కొంతమందికి reserve చేశామని చెప్పి మిగతావి ఏదో పడుస్తున్న వానికి కాస్తా బిసకత్తుపెట్టిన మాదిరిగా వ్యవహారం చేసే ఈ పద్ధతి మాత్రంతప్పు అని మాత్రం నేను మనవిచేస్తున్నాను. ఇక పోతే. ముఖ్యంగా decentralisation గురించి, నెహ్రూగారి నుంచి మన ప్రభుత్వానికి certificate కూడ వచ్చింది. జిల్లా పరిషత్తులు పంచాయితీ కమిట్ల చట్టము గురించి చాల పెద్ద ప్రకటనలు, editorials, papers లో వచ్చాయి. కాని ఇది centralisation అనాలో లేకపోతే decentralisation అనాలో లేక సంపూర్ణమైన centralisation తో కూడుకొన్నటువంటి ముఠాతత్వం అవునా కాదా అని ఒకటే మీకు మనవిచేస్తున్నాను. జిల్లా పరిషత్తులు ఉంటాయని, అన్నిఅధికారాలు వారికి ఉన్నాయని అన్నారు. కాని. జిల్లాపరిషత్తును సంప్రతించకుండానే గవర్నమెంటువారు ప్రతి జిల్లాకు ఒక Appointing Committee ని nominate చేశారు అంటే ఈ decentralisation principle ఎంత చక్కగా ఉన్నదో గమనించండి గవర్నమెంటువారు వారి ఇష్టంవచ్చిన ముఠావారిని nominate చేయడం జరిగింది. ఆ పని జిల్లా పరిషత్తుకు ఎందుకు అప్పచెప్పకూడదు? అది rules లో provide చేయండి. ప్రభుత్వము appointments ఒక సెలెక్ట్ కమిటీద్వారా జరగాలంటే, ఆ కమిటీని జిల్లాపరిషత్తు ఎన్నుకోవాలి అని

చెప్పితే, దానికి గౌరవం ఉంటుంది. అది వారికి మర్యాదగా ఉంటుంది. అప్పుడు decentralisation కు కొద్దోగొప్పో అర్థం కనపడుతుంది. అసలు వాళ్లకు పరిపాలనకు grants ఏమీ ఇవ్వకుండా, పనులన్నీ చేసుకొమ్మని అంటున్నారు. ఇదిగో చట్టము చేశాము, పనులు చేసుకొనేదానికి మీకు అధికారం ఇచ్చామని అన్నారు. ఒకప్రక్క నేమో, సంపూర్ణమైన అధికారాలు మీకు ఇచ్చామని చెప్పడము రెండవ ప్రక్క నేమో ప్రభుత్వము ఒక clause ను ఉంచుకొన్నారు. వారే ఒక కమిటీని nominate చేసుకొంటున్నారు. కనుక ఇది decentralisation కాదు, ముతాతత్వంతో కూడినటువంటి centraiisiction అని తప్పనిసరిగా చెప్పవలసియున్నది. కనుక అది సవరించుకోవలసిన అవసరమున్నది, వెంటనే సవరిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత famine గురించి. చిత్తూరు జిల్లాలో famine conditions విపరీతంగా ఉన్నాయని రాజగోపాలనాయుడుగారు కూడ చెప్పారు. క్షామం అనేది వచ్చిన తరువాతకూడ చర్య సక్రమంగా తీసుకోకపోవడం అసలు న్యాయం కాదు. వెనుక ఎప్పుడో తయారైన Revenue codes, famine codes కు, బూజుపట్టినటువంటి వాటినే అనుసరించి ఆ తత్వాలతోనే చేస్తున్నారు. ఇతరులను వెక్కిరించడంచేతనౌనుగాని ఈ బూజుపట్టిన rules ను పట్టుకొని వ్రేలాడడం తప్పలేదు. ఎప్పుడో తయారైనటువంటి ఈ famine codes ను, Revenue codes ను ఎందుకు మార్చకూడదు? Famine రాకుండా చేసుకోవలసిన ఆలోచన ప్రభుత్వము ఎందుకు చేయలేదు? కొంతమంది చస్తేనే, అప్పుడే మేము క్షామంగా పరిగణిస్తాము. అప్పుడే మేము వచ్చి రక్షిస్తాము అనే సూత్రం దుర్భిక్షానికి దారితీసే విధానమని చెప్పవలసియున్నది. కనుక వాటిని సవరించవలసిన అవసరమున్నది. ఇప్పుడు ఏవిధంగా Administrative Reforms Committee అనేది వేస్తున్నారో, అదేవిధంగా ఈ famine codes, revenue codes revision కొరకు ఒక special committee వేసి, వాటిని efficient గా చక్కదిద్దవలసిన అవసరమున్నది. ఇప్పుడు గవర్నమెంటు grant చేస్తున్నటువంటి డబ్బు నూటికి 80 వంతులు ఆ సిబ్బందికి పోతున్నది. ఆవిధంగా కాకుండా ఆ డబ్బు సక్రమంగా వినియోగపరచేటట్లు ఆ విధానాలు, ఆ పరిస్థితులు చక్కదిద్దుకోవాలని మనవి చేస్తున్నాను.

తరువాత, Housing schemes గురించి, ఇదివరకు బస్తీలలో ప్రత్యేకమైన సంస్థలలో ఇవి నిర్మాణమవుతున్నాయి. చాల సంతోషము. అందుకు అభినందిస్తున్నాను. బస్తీలలో ఉన్నటువంటి low income groups కుఆ facility ఇవ్వడం అనేది చాలా అవసరము. దానికేమీ అభ్యంతరం లేదు

కాని గ్రామీణ ప్రజలకు ఇటు low income group వారికిగాని, మధ్య తరగతివారికిగాని, అంతకంటె తక్కువ తరగతివారికి. హరిజనులకు ఉన్నటువంటి colony scheme అది ఎంతవరకు ఆచరణకు వస్తున్నదో నేను చెప్ప నక్కరలేదు ఆ స్కీము క్రింద హరిజనులకు ఏర్పాటైనా మొత్తము enquiries క్రింద ఖర్చు అయిపోతున్నది. ఆ స్కీము finalise అయ్యేసరికి. ఈ allotment క్రింద ఉన్న మొత్తము, ఆ ఆఫీసర్ల enquiries క్రిందనే ఖర్చు అయిపోతున్నవి. ఇళ్లుమాత్రం రూపం పొందలేక పోతున్నాయి. అది హరిజన సోదరులు అనుభవిస్తున్నటువంటి భాగ్యము. వెనుకబడిన తరగతులనండి లేక మిగతా పేదవారనండి, అసలు ఇంతవరకు,' పేదవారికి Housing scheme గురించి ప్రభుత్వం ఏమిచేసిందని అడుగుతున్నాను. మనకు స్వరాజ్యం వచ్చి 12 సంవత్సరాలు అయింది. మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తి అయిపోయింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికకూడా ఖతం అయిపోతున్నది. మూడవ ప్రణాళికకు పునాదులు సిద్ధం చేస్తున్నాము. ఇటువంటి పరిస్థితులలో వెనుకబడిన తరగతులకు. గ్రామీణ ప్రజలకు housing scheme గురించి, ప్రభుత్వము ఇంతవరకు ఎందుకు ఆలోచించలేదని అడుగుతున్నాను, కనుక కనీసం మూడవ plan లో నైనా దానికి ప్రత్యేకంగా provide చేసి backward classes కి, ఇతర బీదవారికి ఈ సహాయం చేయవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. ఏదో దానధర్మమని దిక్కులేనివారికి దమ్మిడీ పారవేసినా, దానిని వారు గొప్పగా పరిగణిస్తారనేవిధంగా ప్రభుత్వం ఉద్దేశం ఉంటే, దానియొక్క ఫలితముగురించి ఇప్పుడు నేను చర్చించదలచుకోలేదు. కాని villages లో ఉన్నటువంటి పేదవారికి Housing scheme కు గాను ప్రత్యేకమైన allotment తప్పనిసరిగా చేయవలసిన అవసరము ఉన్నదని, అది మూడవ ప్రణాళికలో తప్పక provide చేయాలని మనవి చేస్తున్నాను. తరువాత శ్రీకాకుళం జిల్లాలో coastal ప్రాంతము 130 మైళ్ళవరకు ఉన్నది. ఇచ్ఛా పురంనుండి ఇటు చీపురుపల్లి వరకు 130 మైళ్లు, ఉన్నది. ఈ coastal ప్రాంతములో ఉన్నటువంటి fisher-men, యాదవులు ఇంకా అనేకమంది agricultural labourers తినడానికి తిండిలేక చస్తున్నారు, ప్రభుత్వము fair price shops పెడతామంటున్నారు, పెట్టాము, declare చేశామని అంటున్నారు. కాని ఈ fair price shops వల్ల కొంతమందికి ఆ దుకాణాలు పెట్టుకొని సంపాదించుకోడానికి అవకాశం ఉన్నది తప్ప. ఆ fair price shops లో, అసలు fair లేదు price లేదు. సరుకు అసలే సరిగ్గా ఉండదు. ఉన్నా అవి సగం పురుగులుగా ఉంటుంది. ఇక ధర చూస్తామా అంటె, బజారుధర

కంటె అర్ధఅణా ఎక్కువగానే ఉంటుంది. ఈ విధముగా fair price shops ఉంటున్నాయి. వీటివల్ల ప్రభుత్వము యొక్క ఉద్దేశము అందువల్ల నెరవేరడం లేదు. ఇవి ఎందుకైతే నిర్మింపబడుతున్నాయో ఆ ఉద్దేశం పూర్తిగా నెరవేరే విధముగ చేయవలసివున్నది. దాన్నిగురించి ప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా ఈ coastal ప్రాంతాలలో fisher-men గురించి housing scheme లో first priority ఇచ్చి, వారికి గృహవసతి కలుగ జేయడం చాల అవసరము. Housing scheme విషయములోగాని, మంచినీటి వసతి విషయములోగాని మరి ఏ విషయంలో చూచినా ఈనాడు సమాజములో ఆ fisher-men యొక్క పరిస్థితి అందరికంటె అధోగతిలో ఉన్నదని చెప్పడం అతిశయోక్తి కాదు. అటువంటి పరిస్థితులలో ఉన్న వారిని గురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఇక పోతె, famine roads కొరకు allotment చూపించినారు. కాని ఈ allotment ఖర్చుపెట్టేసరికి technical difficulties అన్నీ వస్తున్నాయి. ఆ రోడ్డువేసి ఇప్పటికి సుమారు 12 సంవత్సరములు దాటిపోయింది. ప్రతియేట వాటికి immediate repairs లేనందువల్ల, ఆ రోడ్లు పూర్తిగా పాడైపోయి ప్రజలకు నిరుపయోగమవుతున్నాయి. Second World War సమయంలో కోట్లకొలది రూపాయలు ఖర్చుపెట్టి famine అనే పేరుతో యుద్ధంగురించి వేసుకొన్న రోడ్లు అవి. యుద్ధం వస్తుందేమోనని, అది coastal area కాబట్టి చాలడబ్బు ఖర్చుపెట్టి సుమారు 15 అడుగుల వెడల్పుతో కొన్ని మైళ్ల రోడ్డు వేసినారని నా గట్టి నమ్మకము. దానికి తగినటువంటి ఆధారాలన్నీ కూడ ఉన్నాయి. అయితే అదంతా famine relief అనే పేరుతో జరిగింది. ఆనాడు కోట్లకొలది రూపాయలు ఖర్చు పెట్టినటువంటివి వాటికి మరమ్మతులు లేక, దమ్మిడీకి కూడా పనికిరాకుండా పోతు న్నాయి. వాటినిగురించి ఈ అసెంబ్లీలో అనేకసార్లు మొరపెట్టుకోవడం జరిగింది. ప్రభుత్వము దానికి ఏవో technical difficulties ఉన్నాయని చెప్పుతున్నది. దానికి ఒక way out కనిపెట్టకుండా, delay చేస్తున్నందువల్ల ఆ రోడ్లు నాశనం అవుతున్నాయి. కనుక వీటినిగురించి ప్రభుత్వము వెంటనే తగినచర్యలు తీసుకోవలెనని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

*శ్రీ జి. యల్లమందారెడ్డి : అధ్యక్షా ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సప్లిమెంటరీ డిమాండ్సులో చాలవరకు ముఖ్యమైన విషయాలకు డబ్బు అడుగుతున్నారు. అది యివ్వడానికి ఎలాంటి సందేహం లేదు. ప్రతిడిమాండులో Symbolic గా రు 100/- లు చొ॥ అడిగారు. దానితోబాటు rough estimates కూడ యిస్తేబాగుండేది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : యిచ్చాము.

శ్రీ జి. యల్లమందారెడ్డి : Techincal education కొరకు ఈ సంవత్సరం నెల్లూరులో స్కూలు పెట్టారు. దానికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ విధంగా యీ స్కూల్సు లేని మిగతా జిల్లా లన్నింటిలోను స్కూల్సు పెట్టాలని కోరుతున్నాను.

ఇండస్ట్రీస్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వంవారు మనరాష్ట్రానికి సమీ చేయుటలేదు. ఏ ఇండస్ట్రీని యివ్వడంలేదు. మన ప్రభుత్వం కూడ అడుగుతూవున్న మాట వాస్తవమే. ఇందుకు మన పరిశ్రమలశాఖ మంత్రిగారు ఢిల్లీకి వెళ్లి కేంద్రప్రభుత్వమును అడిగినప్పుడు, వారు ఎన్నోప్రశ్నలు వేయడం, ప్రతిదానికి estimates ఖర్చులు, ఆదాయం అడగడం, వాటికి మన ప్రభుత్వంవద్ద వివరములన్నింటితో ఒకస్కీము, ఒకప్లాను లేక పోవడంవల్ల వారికి సరిగా నచ్చచెప్పలేకుండా ఉన్నారు. అందువల్ల పరిశ్రమలకు మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఎటువంటి అవకాశాలున్నాయో ఏ పరిశ్రమ పెడితే ఎంత ఆదాయం వస్తుందో, ఎంత ఉపయోగంగా ఉంటుందో ప్రత్యేకంగా ఒక నిపుణుల కమిటీని వేసి వివరాలు తయారుచేయించాలి. పరిశ్రమల గురించి information సేకరించడం చాలఅవసరం. లేనిచో కేంద్ర ప్రభుత్వం అది లేదనో యిదిలేదనో ఏదోవిధంగా సున్నాచుడుతుంది. ఇదివరకు పరిశ్రమల మంత్రిగారు చెప్పినట్లు ఒక నిపుణుల సంఘం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారు చెబుతూ ఒక Techno-Economic Survey Committee ఉందని, దానిద్వారా జరుగుతుందని అన్నారు. కాని పరిశ్రమలకు ప్రత్యేకంగా ఒక కమిటీని వేసి కావలసిన imformation అంతా సేకరించాలి. దీనిని గురించి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను.

Social Welfare వ్యవహారములో 1959-60 సంవత్సరానికి 9 లక్షల రూపాయల స్కీమ్సు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం శాంక్షన్ కోసం కోరారు అలాంటి స్కీమ్సులో నిర్లక్ష్యంగా ఉండకూడదు. నిర్దుష్టంగా స్కీమ్సు ఉంటె కేంద్ర ప్రభుత్వం గ్రాంట్స్ యిచ్చినప్పుడు ఖర్చుపెట్టుకోడానికి వీలుగాఉంటుంది, ఉదాహరణకు చెబుతాను. కూనవరం Scheduled tribes, ప్రాంతం. అక్కడ హైస్కూలు ఉన్నా బిల్డింగ్ లేదు. ఇటువంటి వాటికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్స్ సక్రమంగా వినియోగించుకోవాలి. తగిన స్కీమ్సు లేకుండ చేసుకొని వాళ్ళిచ్చే గ్రాంట్సును వదులుకొనకూడదు.

అన్నిటికంటె ఈ సప్లిమెంటరీ డిమాండ్సులో ముఖ్యమైనది ఆహార సమస్య క్రింద డబ్బు శాంక్షన్ చేయాలని అడిగారు. ఈ ఆహార సమస్య పరిష్కారం

కోసం గత 7, 8, సంవత్సరములనుంచి ప్రతి అసెంబ్లీ సమావేశంలోను మేము చెబుతున్నాము. ప్రభుత్వం కొంత ధాన్యం నిలవజేసి చౌకడిపోలు పెట్టాలని అనేకచోట్ల ఆందోళన చేస్తున్నారు. గత రెండుమూడు సంవత్సరాలనుంచి ఈ సమస్య మరీ తీవ్రరూపం దాల్చింది. ఈరోజున కొన్ని చౌకడిపోలు పెడతామని, మధ్యప్రదేశ్ నుంచి బియ్యం దిగుమతిచేసి దానిని చౌకడిపోలలో అమ్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇంతకుముందు కొందరు గౌరవ సభ్యులలో చెప్పారు. పంటలు వచ్చేకాలంలో డిసెంబరు, జనవరి నెలలలో ధాన్యం చౌకగా దొరుకుతుందని, ఆసమయంలో ప్రభుత్వం కొన్ని నిలవచేసి చౌకడిపోలద్వారా ప్రజలకు అందించుట సులువుగా ఉంటుందని చెప్పారు. అటువంటి సమయంలో ధాన్యం కొనకుండ ఏ మధ్యప్రదేశ్ నుంచో నిలవ ధాన్యం తెప్పిస్తే ఆ ధాన్యం సరిగా ఉండక పోవడం, ధర జాస్తీగా ఉండటం, దానివల్ల అమ్మకాలు సరిగా లేక చౌకడిపోల ప్రయోజనాన్ని ప్రజలు పొందలేక పోవడం, అటువంటి పరిస్థితులు ఏర్పడడానికి అవకాశం ఉంది. ఈ విధానంవల్ల ప్రభుత్వంయొక్క నిర్లక్ష్యభావం బయట పడుతోంది. ఈ ఆహారసమస్య పరిష్కారానికి తప్పనిసరిగా ఒక స్పెషల్ స్కీమ్ లేకపోవడంవల్ల యిది విపరీతరూపం దాలుస్తుంది. తక్కువ ఆదాయం గలవారికి, కార్మికులకు, పేదప్రజలకు ధరలు అందుబాటులో లేకుండా ఉన్నవి. అందువల్ల హెచ్చు జీతాలకు ప్రభుత్వంలో, పరిశ్రమలలో సమ్మెలు చేయవలసిన పరిస్థితిఏర్పడుతోంది. మనపంచవర్ష ప్రణాళికలఫలితంగా జాతీయాదాయం, వ్యక్తిగతఆదాయం పెరగాలనుకొంటున్నప్పుడు, ఆచరణలో ఆహారసమస్యరోజురోజుకూ క్లిష్టమౌతూ కార్మికుల wages సరిపోక పోవడం, ప్రణాళికలకు ఖర్చులు పెరిగి పోవడం జరుగుతోంది. పది సంవత్సరముల నుంచి రోజురోజుకూ పెరిగిపోతున్న యీ సమస్యను సక్రమ విధానం అవలంబించి ప్రభుత్వం పరిష్కరించలేక విఫలమయినది. ఇక ముందైనా సక్రమంగా పరిష్కరించుటకు వాస్తవ దృక్పథం అవలంబించ లేకపోవుట చాల విచారకరంగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ లో సమ్మెలు, hunger strikes చేస్తున్నారని మన లేబర్ డిపార్టుమెంటువారు కార్మిక సంఘాలకు నోటీసో, సర్క్యులరో జారీచేశారు. ఇలాంటి సర్క్యులర్సు ద్వారా, బెదరింపులద్వారా, ఆర్డినెన్సులద్వారా, అరెస్టుద్వారా, నిర్బంధాలద్వారా, ఏ సమస్యనూ పరిష్కారంచేయుట సాధ్యముకాదు. ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి చేయాలి. మూడవ ప్రణాళికకూడ రాబోతోంది. ఏ ప్రణాళికవచ్చినా, అన్నింటికంటె ముఖ్యమైనది, ప్రజలకు ప్రధానమైనది, ఆహారసమస్యను స్పష్టంగా పరిష్కారంచేయనిదే లాభంలేదు. ఆహారసమస్యను పరిష్కరించకుండ మిగతా ఏసమస్యలను పరిష్కరించలేము. పంటలురాగానే డిసెంబరు, జనవరి నెలలలో, ప్రభుత్వంవారు ధాన్యంకొని నిలవచేసి వాటిని no profit, no loss బేసిస్

మీద ఏక డిపోలద్వారా ప్రజలకు అమ్మిస్తే లాభదాయకంగా ఉంటుంది. సకాలంలో అటువంటి చర్యలు తీసుకోకుండా, అంతా అయిన తరువాత ఏ మధ్యప్రదేశ్ నుంచో తెప్పిస్తే, రవాణా ఖర్చులు, వారి గోడౌన్ ఖర్చులు, లాభాలు, యివన్నీ లెక్కవేస్తే చివరకు మనం ఏకడిపోలలో అమ్మిస్తున్నామని పేరు ఉంటుందిగాని దానివలన ఎవరికి లాభం ఉండదు. పాక లేకపోగా ప్రియంగా అమ్మవలసి వస్తుంది. ఆహార ధరలు, నిత్యజీవితావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నవి గనుక వానికి అనుగుణ్యంగా Wage structure, Dearness allowance మొదలైనవి కార్మిక సంఘాలు అడుగుతున్నాయి. ముఖ్యమైన ఆహారసమస్యను ప్రభుత్వం ఒక స్పష్టమైన ఆహారసమస్యను ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానం అవలంబించక పోవుటవల్ల పేద ప్రజలలో అసంతృప్తి కలుగుతోంది, దీనినినిర్బంధాలవల్లఅణచడంసాధ్యంగాదు. ప్రభుత్వంముందుకువచ్చి ఆహారసమస్యా పరిష్కారానికి స్పష్టమైన విధానం అవలంబించాలని కోరుతున్నాను.

నాగార్జునసాగరు ప్రాజెక్టు గురించి ఒక విషయం నేను మనవి చేయవలసి ఉన్నది. ఆ ప్రాజెక్టు రెండవ దశను కేంద్రప్రభుత్వము వ్యతిరేకించటము జరుగుతున్నది. మన ప్రజలు, మన ప్రభుత్వమువారు ఆ ప్రాజెక్టు రెండుదశలు కావాలని కోరటం జరిగింది. రెండు దశలు అమలు జరిగే పద్ధతిలో, దానికి కావలసిన కాలవలు, డామ్ యొక్క పునాదులు నిర్మించుకొంటూ వచ్చాను. కుడికాలవ పోయే ప్రాంతంలో రెండు టనెల్స్ త్రవ్వటానికి మన ప్రభుత్వంవారు ఎస్టిమేట్స్ వేశారు కాని ఇప్పుడు ఒక టనెల్ మాత్రమే త్రవ్వటానికి ప్రభుత్వమువారు అనుమతి ఇచ్చారు. తరువాత రెండవ టనెల్ ప్రారంభించటం టెక్నికల్‌గా అసాధ్యమని ఇంజనీర్స్ అభిప్రాయపడుతున్నారు. రెండు టనెల్సు ఒకేసారి తీసుకొని పూర్తిచేయకపోతే నాగార్జునసాగర్ యొక్క రెండవదశ పూర్తిగా వాయిదాపడే ప్రమాదం ఉన్నది. మొదటి నుండీ కేంద్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక దశ పూర్తిచేస్తే చాలుననే ఉద్దేశంతో ఉన్నది. ఒక టనెల్ ద్వారా నీరు వదలిన తర్వాత, రెండవ టనెల్ త్రవ్వటం టెక్నికల్‌గా అసాధ్యమైన పని. అక్కడ కాలవలో నీరు ప్రవహిస్తూఉంటుంది కాబట్టి, సంవత్సరంలో ఒకటి, రెండు నెలలుతప్ప, మిగతాకాలంలో రెండవ టనెల్ త్రవ్వటానికి అవకాశం ఉండదు. ఈ రెండవ టనెల్ బ్లాస్ట్ చేసే సందర్భంలో మొదటి టనెల్‌కు ప్రమాదం కలిగే పరిస్థితిఉన్నది. మొదటి టనెల్‌కు అవసరమైన రక్షణ తీసుకోకపోతే ఆ ప్రాజెక్టుయొక్క ఖర్చు విపరీతంగా పెరిగే అవకాశంఉన్నది. ఆ రెండు టనెల్స్ ఒకేసారి త్రవ్వటానికి అవకాశం ఇస్తే, కొంత రిబేట్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని పటేల్ కంపెనీవారు చెప్పినట్లు తెలుస్తున్నది. కాబట్టి ఆ రెండు

టనేల్సు ఒకేసారి త్రవ్విస్తే, మన ప్రభుత్వానికి కొంత ఖర్చు తగ్గుతుంది. ఈ కుడికాలువ యొక్క రెండు టన్నెల్సు ఒకేసారి ప్రారంభించి, ఒకేసారి పూర్తి చేయకపోతే, భవిష్యత్‌లో యీ ప్రాజెక్టు రెండవదశ ఫాయిదా వేయించుకొనే పరిస్థితి మనమే కల్పించిన వారము అవుతాము. కేంద్ర ప్రభుత్వముపై వత్తిడి తీసుకువచ్చి, మనమే ఒక నిర్ణయం తీసుకొని, అమలు జరిపితే తప్ప, మనం ఎంతో కాలం నుండి ఆందోళన చేస్తూవచ్చిన ఆ రెండవదశ వాయిదాపడే ప్రమాదం ఉన్నది అని మనవి చేస్తున్నాను. కాబట్టి తప్పనిసరిగా రెండు టనెల్స్‌ను ఒకేసారి తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో ప్రభుత్వము వారు కొన్ని ప్రాజెక్టులు నిర్మించారు. అవి ఏ విధంగా పని చేస్తున్నవి? అవి సక్రమంగా పని చేస్తున్నవా లేదా? వాటివల్ల ఎంత ఫలితం మనకు వచ్చింది? అన్నది ఎసెస్ చేయటానికి మన ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఉదాహరణకు ఒక సంగతి తెలియజేస్తాను. నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకాలో రెండు మీడియమ్ ప్రాజెక్టులు ఉన్నవి. అవి ప్రభుత్వంవారు తీసుకొన్నారు. అక్కడ ఆరు లక్షలు ఖర్చుపెట్టి సప్లయిఛానల్ తీశారు. అయితే, ఈ ఐదారు సంవత్సరాల కాలంలో ఒకసారి మాత్రమే చెరువులోనికి నీరువచ్చింది. తర్వాత నీరురాలేదు. దానికి కారణం ఏమిటో చూసి, అందులో ఏవైనా లోపాలు ఉంటే, దానిని రిపేర్ చేసో, రి-మోడల్ చేసో, ఆ లోపాలను తీర్చి, దానిని సద్వినియోగంలోకి తీసుకురావటానికి ప్రభుత్వం ప్రయత్నించిందా అంటే లేదు. ఈ విషయంలో అనేకమైన విజ్ఞప్తులు ప్రభుత్వానికి పంపించుకోవటం జరిగింది. మోరపాడు ప్రాజెక్టు ఉన్నది- ఇది చాల పురాతనమైన ప్రాజెక్టు. దానిని 50 సంవత్సరాల క్రితం కట్టారు. ఆరు సంవత్సరాలకు ఒక సంవత్సరం మాత్రమే ఆ ప్రాజెక్టు ఫుల్‌లెవల్‌లో నీరు వస్తుందితప్ప తక్కిన కాలంలో ఆ ప్రాజెక్టు క్రింద వున్నటువంటి భూములలో డ్రయిక్రాప్పు వేసుకోవలసి వస్తున్నది. ఇది చాల పెద్ద ప్రాజెక్టు. దీనిక్రింద 12 వేల ఎకరాలు సాగుకు లాయకైన భూమి ఉన్నది. దీని విషయంలో వేరే సప్లయిఛానల్ తీసుకురావాలని ప్రజలు చాలకాలంనుండి ఆందోళనచేస్తూ వచ్చారు. కాని, ప్రభుత్వం ఇంతవరకు దానికి సంబంధించిన చర్యలు తీసుకోలేదు. మనం ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి ప్రాజెక్టులు నిర్మించిన తర్వాత, వాటిక్రింద నీరు సక్రమంగా వస్తున్నదా లేదా, భూమి సక్రమంగా సాగు అవుతున్నదా, లేదా అని ప్రభుత్వం పరిశోధన చేయకపోవటం జరుగుతున్నది. ఆ విషయంలో ప్రభుత్వం శ్రద్ధతీసుకొని ఆ ప్రాజెక్టులు ప్రజలకు సద్వినియోగం అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను. వెంగళాపురం ప్రాజెక్టును ప్రభుత్వంవారు ఇన్‌వెస్టిగేట్ చేయించారు. దానిక్రింద నాలుగైదువేల ఎకరాలు

సాగయ్యే అవకాశం ఉంది. దీనిని మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా కోరుతున్నాను. దానినిగురించి ప్రభుత్వానికి వ్రాశాను. ప్రభుత్వం ఆ విషయంలో శ్రద్ధ వహించగలదని ఆశిస్తున్నాను.

ప్రభుత్వమువారు ఎలక్ట్రిసిటీ సప్లయిచేసే విషయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. ప్రాజెక్టులు లేని ప్రాంతాలలో, బావులకు ఎలక్ట్రిసిటీ సప్లయిచేసి, నీటి సౌకర్యాలు కల్పించినట్లయితే, బావులక్రింద భూమి సాగుచేసుకొని వ్యవసాయోత్పత్తి సాధించవచ్చును. కాబట్టి బావులకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయవలసిందిగా మేము ప్రతి సమావేశము లో చెబుతూఉన్నాము. కాని ప్రభుత్వము ఆచరణలో వెనుకబడిన ప్రాంతాలకు కాకుండా, ప్రభుత్వం పై వత్తిడి ఉన్నచోట్ల, పలుకుబడి ఉన్నచోట్లమాత్రమే ఎలక్ట్రిసిటీ ఇస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ఎలక్ట్రిసిటీ ఇస్తే అక్కడ, బావులద్వారా సేద్యం చేయటానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఆయుర్వేద వైద్యమునకు సంబంధించిన కోర్సు విషయంలో రోజు రోజుకు మార్పులు జరుగుతున్నవి. ఇంటిగ్రేటెడ్ మెడిసిన్‌గురించి మనం సిలబస్సు చేశాము. ఇదివరకు స్ట్రయిక్ చేసిన ఆయుర్వేద విద్యార్థులకు అనుగుణ్యంగానే సమస్యను పరిష్కారం చేస్తామని మంత్రిగారు చెప్పటం సంతోషించదగినది. ఆయుర్వేద కళాశాలలో ఏ డేట్ లోపల ఎడ్మిషన్స్ పూర్తి కావాలో యీరోజువరకు ప్రకటించ లేదు. ఈనాటివరకు సిలబస్ ప్రకటించలేదు. అందుకొరకు నియమించబడిన కమిటీవారు ఒక రిపోర్టు ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఆ కమిటీ రిపోర్టుపై ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకోకపోతే, ఆయుర్వేద కాలేజీలో చదివే విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుంది. దాని విషయంలో మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకోవా లని కోరుతున్నాను. చాలా ప్రాంతాలలో హాస్పటల్స్‌కు పెద్దపెద్ద బిల్డింగ్స్ కడుతున్నారు. అంతేగాని, హాస్పటల్స్‌కు అవసరమైన బెడ్స్ సంఖ్యను పెంచటం లేదు. అవసరమగు మందులు సత్వరం సక్రమంగా అందించటానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవటంలేదు. మా కనిగిరి హాస్పటల్‌కు నాలుగైదు సంవత్సరాల క్రితం ఒకటిన్నర లక్షలు ఖర్చుపెట్టి ఒక పెద్ద బిల్డింగ్ కట్టారు. ఆ హాస్పటల్‌కు అవసర మైన ఎక్విప్‌మెంట్ ఇంతవరకు పూర్తిగా ఇవ్వలేదు. ఒక సంవత్సరం నాలుగు మంచాలు పంపించేది, మిగతా సంవత్సరాలు ఏమీ పంపకుండా వూరుకొనేది. దీని వల్ల ఆ హాస్పటల్ యొక్క ఉపయోగం ప్రజలకు లేకుండా పోతున్నది. మనం హాస్పటల్స్‌కు అవసరమైన వసతులన్నీ ఏర్పాటు చేయవలసిఉన్నది. అవసరమైనన్ని బెడ్స్ ఏర్పాటు చేయవలసిఉన్నది. అప్పుడే ప్రజలకు ఆ హాస్పటల్ వల్ల ఉపయోగం ఉంటుందని మనవిచేస్తున్నాను.

నెల్లూరు జిల్లాలో చేకెన్‌ఓవర్ ఫారెస్ట్సు ఉన్నవి. పూర్వం జమీందార్లు చేకెన్‌ఓవర్ ఫారెస్ట్సులో కంచెలు వేలం వేసేవారు. ప్రభుత్వంవారు ఆ ఫారెస్ట్సు స్వాధీనం చేసుకున్న తర్వాతకూడ కంచెలు వేలం వేసే పద్ధతి చేపట్టినారు. అది వద్దని నెల్లూరుజిల్లా శాసనసభ్యులు విజ్ఞప్తి చేసుకోవటంవల్ల, ఆ సంవత్సరం పుల్లరి రద్దుచేశారు. అప్పటినుండి పుల్లరి రద్దుచేస్తూవచ్చారు. ఈ సంవత్సరం ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నాను. గత బడ్జెట్ సెషన్‌లో వివిధ శాఖా మంత్రులు అనేక వాగ్దానాలు చేశారు. కొందరు మంత్రులు చాలా ఉదారంగా సమాధానాలు చెప్పారు. మేము కొన్ని శాఖల డిమాండ్స్‌కు కట్ మోషన్స్ మూవ్ చేయలేదు. ఆనాడు మంత్రులు చేసిన వాగ్దానాలకు యీనాడు ఆచరణలో జరుగుతున్న విధానాలకు చాలా తేడావున్నది. నేడు ఆచరణలో జరుగుతున్నవి ప్రజలకు ఏమాత్రం సంతృప్తికరంగా లేకపోవటమే గాక, ఆనాడు మంత్రులు చేసిన వాగ్దానాలకు వ్యతిరేకంగా ఉన్నవి అనికూడ చెప్పటానికి చింతిల్లుతున్నాను. తాము ఏమి వాగ్దానాలు చేశారోకూడా మంత్రులకు జ్ఞాపకం ఉన్నట్లు లేదు. మేము కట్ మోషన్స్ ప్రవేశపెడుతూ మాట్లాడిన విషయాలు, చెప్పిన సూచనలు మంత్రులు గమనించి, తదనుగుణ్యంగా వ్యవహరిస్తారని ఆశించాము. కాని "ఇస్తినమ్మా వాయనం; పుచ్చుకోవమ్మా వాయనం;" అన్నట్లుగా ఏదో సాంప్రదాయసిద్ధంగా ప్రభుత్వ వ్యవహరించటం విచారకరమైన విషయము. ఈ విషయమై వాగ్దానం చేసిన మంత్రులలో మెజారిటీ మంత్రులు విఫలమైనారని, ఆ విషయం ఏమాత్రం కూడ పరిశీలించలేదనేది మనకందరకు స్పష్టమవుతున్నది. Budget సమావేశంలో ఏ సమస్యతైతే పరిష్కారం చేస్తామని వాగ్దానంచేశారో, ఏ cut motions ను అయితే పరిశీలించి సమాధానం పంపుతామని వాగ్దానం చేశారో, పక్షపాత దృష్టిలేకుండా సమస్యయొక్క merit చూసి పరిష్కారం చేస్తాము అని చెప్పారో ఆ సమస్యలన్నీ పునశ్చరణచేసి పరిష్కారం చేయడం కోసం మంత్రులు తప్పకుండా పూనుకోవాలని మీద్వారా విజ్ఞప్తిచేస్తు యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అధ్యక్షా, ఈ Supplementary పద్దుల విషయంలో గౌరవ సభ్యులు, ఏ పక్షానికి చెందినా, సమర్థించారు, అభినందించారు. చాల సంతోషం. నమస్కారాలు. ఇప్పుడు తీసుకువచ్చిన Supplementary demands గత సంవత్సరం చివరి కాలంలో వచ్చినవి. ఆలస్యం చేయకుండా, అతిశీఘ్రంగా శాసన సభముందుకు తీసుకువచ్చామని రాజేశ్వరరావుగారికి కూడ మనవి చేస్తున్నాను. ఇంత కొద్దికాలంలో Supplementary demands ను సభ ముందుకు తీసుకురావడం యిదే ప్రప్రథమమేమో. ఈ ఆచారం యికముందు

కూడ సాగితే బాగుంటుందని వారు, నేను: అందరము అనుకుంటున్నాము. మొట్ట మొదట నేను మనవిచేసినట్లు ఈ Supplementary demands లోని అన్ని items development expenditure కు సంబంధించినవే తప్ప అనవసరమైన పద్దు విమర్శ చేయదగిన పద్దు ఒక్కటికూడ లేదని మనవిచేస్తున్నాను. ఈ చర్చలో 13 మంది గౌరవ సభ్యులు పాల్గొని చాల విషయాలు చెప్పారు. ఒక విధంగా యిది small scale లో budget debate మాదిరే జరిగింది. ఈ discussion లో కొన్ని విషయాలు అప్రస్తుతం అనిపించినప్పటికీ కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, ఆంధ్రప్రదేశ్ అంతకు సంబంధించిన విషయాలు, స్థానికంగా ఆయా నియోజక వర్గాలలో ఉన్న యిబ్బందుల గురించి కూడ చెప్పడం జరిగింది. ఒక్క తెలంగాణా ప్రాంతానికే కాదు మొత్తం ఆంధ్రప్రదేశ్ కు సంబంధించినది పోచంపాడు ప్రాజెక్టు. 180 కోట్లు పై చిల్లర ఖర్చుపెట్టి పెద్ద ప్రాజెక్టుగా నిర్మాణం చేసుకోలేమనే నిర్ణయానికి వచ్చి 15 కోట్లు ఖర్చుతో మధ్యరకం ప్రాజెక్టుగా నిర్మాణంచేసుకొని తీరాలి అనే నిర్ణయించాము. ఇది తెలంగాణాలో ఉండే జిల్లాలకే కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ లో అధి కోత్పత్తికి తోడ్పడుతుంది. ఇది తీసుకరావాలనే దృఢ నిశ్చయంతోనే పోయిన మంత్రి వర్గం గాని, ఈ మంత్రి వర్గం గాని కృషి చేస్తున్నదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ పలుకుబడి, బలం, ఆంధ్రప్రదేశ్ శాసనసభ బలం, పలుకుబడి వినియోగించి ఈ ప్రాజెక్టును అమలు జరపాలనే సంకల్పం తప్ప వేరే అభిప్రాయం ఏమీ లేదని మనవి చేస్తున్నాను. కొన్ని యిబ్బందులు ప్లానింగ్ కమిషన్ వల్లగాని లేక యింకే sources నుంచి వచ్చినా వాటన్నిటిని ఎదిరించి కార్యాచరణలోకి తీసుకురావాలన్నదే మన అందరియొక్క స్పష్టమైన అభిప్రాయం. పోయిన Budget speech లో కూడ మనవిచేశాను. పోచంపాడు ప్రాజెక్టు క్రింద ప్లానింగ్ కమిషన్ యొక్క అంగీకారం లేకపోయినా 60 లక్షల రూపాయలు కేటాయించడం, preliminary works కొరకు సుమారు 5, 6 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. నేను Special Chief Engineer గారిని కలుసుకుని మాట్లాడినాను. Budget లో కేటాయించిన మొత్తాన్ని ఈ సంవత్సరం ఖర్చు పెట్టడానికి ఏమి ఆక్షేపణ లేదని వారు మనవిచేశారు. కొంతమందిలో అపోహలు ఉన్నాయి. Planning Commission నుంచో, యింకొకచోట నుంచో ఈ ప్రాజెక్టుపైన ఖర్చు పెట్టకూడదని ఉత్తరువులు వచ్చినాయని అనుకుంటున్నారు. అది పొరపాటు అని మనవిచేస్తున్నాను. Estimates sanction కాలేదు. చిన్న చిన్న విషయాలపైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూ ఉన్నాయి. అది బహుశః estimates sanction కు అడ్డం రాదేమోనని నేను అనుకుంటున్నాను. ఇటీవల పత్రికలలో చూచారు. Bombay Government వారు పెట్టినది frivolous

అని అనను గాని frivolous లాంటిదేనని చెప్పక తప్పదు. 1951వ సంవత్సరంలో ఈ ప్రభుత్వాలన్నీ కలిసి కృష్ణా గోదావరి waters ఎట్లా share చేయాలనే దాని పైన ఒక నిర్ణయం తీసుకుని award ఇవ్వడం జరిగింది. ఆ award కు కట్టుబడే ఉన్నాము. ఆ award ను ఎవరు, ఏ విధంగా మార్పించాలని ప్రయత్నం చేసినప్పటికీ ఈ ప్రభుత్వం తప్పకుండా దానిని ఎదిరించి తీరుతుంది. Reorganisation వల్ల మరాట్వాడా, హైదరాబాద్ ప్రాంతాలకు సంబంధించి ఏదైన slight adjustment కు అవకాశంఉంటే ఉండవచ్చు గాని మొత్తంమీద పైన 1951 లో వచ్చినటువంటి award ను revise చేయడానికి ఈ ప్రభుత్వం అంగీకరించదు. శాయ శక్తులా దానిని ఎదిరించడానికి సంసిద్ధంగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: States reorganisation ఫలితంగా మార్పువస్తే ఏమి అంటారు? అంతేకదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇదివరకు Hyderabad Government కూడ ఈ sharing of waters లో భాగస్వామిగా ఉన్నది కాబట్టి, యిప్పుడు మరాట్వాడా, కర్ణాటక ప్రాంతాలు వేరై పోయినాయి, కాబట్టి ఏదైన very small, negligible revision ఉంటేనే తప్ప 1951 లో వచ్చిన basic award కు మనం కట్టుబడి ఉండాలి. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు దానికి కట్టుబడి ఉండాలి, దానినే సమర్థించాలి. Revision జరగకుండా చూడాలనే ప్రయత్నంలో ఉన్నామని మనవి చేస్తున్నాను. ఈ మధ్య బొంబాయి ప్రభుత్వం వారు ఆక్షేపణ చెపుతున్నారు. నేను యిప్పుడే చెప్పాను చాల frivolous గా ఉన్నదని, ప్రభుత్వమే యిటువంటి ఆక్షేపణ పెట్టింది అంటే కొంచెం కష్టంగా, బాధకరంగా కూడ ఉన్నది. మనం కోరుతున్నది చాల తక్కువ నీరు. ఆ award లో మనం ఎంతకయితే entitle అయిఉన్నామో దానిలో చాల కొద్దివంతు ఈ ప్రాజెక్టుకు అవసరం అవుతుంది. దానికి ఏ విధమైన ఆక్షేపణ ఉండడానికి వీలులేదని మనం చెపుతూనే ఉన్నాం. వారు పెట్టిన ఆక్షేపణ సమర్థనీయం కాదు. బహుశః వారుకూడ సమర్థించుకోలేరనే నేను అనుకుంటున్నాను. అయినా మనమంతా ప్రయత్నించాలి. Third Plan లో కూడ వస్తుందోరాదో అనే అనుమానం ఉన్నదని నరసింగరావుగారు చెప్పినారు. దానికి నేను యిప్పుడు ఏమి చెప్పలేను గాని మొట్ట మొదట నేను మనవిచేసినట్లు ఈ ప్రభుత్వంయొక్క బలం, పలుకుబడి అంతా వినియోగించి తప్పకుండా ఆ ప్రాజెక్టును ఆచరణలోకి తీసుకురాగలమనే నమ్మకం నాకు ఉన్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : ప్లానింగ్ కమిషన్ వారియొక్క ఆక్షేపణ ఏమిటో తెలియ జేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇంతవరకు Planning Commission దగ్గరనుంచి మనకు ఆరోపణ ఏమిరా లేదు. బొంబాయి ప్రభుత్వం యిట్లా చెపు తున్నది. దానితో మీరు సంప్రదించండి, దాని సంగతి మాట్లాడండి అని అంటే మన P. W. D. మంత్రిగారు ఒకసారి బొంబాయి వెళ్ళి మాట్లాడిరావడం, మన అధికారులుకూడ సంప్రదింపులు చేయడం జరిగింది. అది పెద్ద ఆరోపణ అని కూడ నేను అనుకోను అని మనవిచేస్తున్నాను.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : బొంబాయి గవర్నమెంటునుండి వచ్చే objection ఏదోవిధంగా సర్దుబాటు చేసుకుంటున్నప్పటికి, Planning Commission కేవలం funds విషయములో object చేస్తున్నట్లు తెలుస్తున్నది. అదినిజమేనా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Planning Commission నుండి యింతవరకు ఏమీరాలేదని చెప్పాను. ఒక వేళ ఏదయినా funds విషయంలో గాని, యితర విషయాలలోగాని ఆక్షేపణ వస్తే దానిని meet కావటానికి ప్రభుత్వం సిద్ధంగావుందని మనవిచేస్తున్నాను.

పోతే, వంశధార విషయంకూడా వచ్చింది చర్చలో. అధ్యక్షా, యీవంశ ధార ప్రాజెక్టు విషయములో వెంటనే అమలు జరుపుతాం అని ఆంధ్ర ప్రజలకుచెప్పుకోడానికి కొంత కష్టంగా వుంది. ఇన్ని సంవత్సరాలుగా దీనిని అమలు జరుపలేక పోవడానికి కారణాలు వున్నాయి. మూడు, నాలుగు సంవత్సరాల నుండి యీ ప్రాజెక్టు విషయం చెబుతున్నాం. అది అమలులోకి రావాలి అనుకుంటున్నాం. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వంశధారకు ప్రొవిజన్ చూపాము. అయితే, ఆ విధంగా చూపినప్పటికి, రిజర్వాయరు ఎక్కడ కట్టాలి, బరాజ్ ఎక్కడ నిర్మించాలి అనే విషయాలు చర్చకువచ్చాయి. ఇది వరకు గొట్టవద్ద ఒక రిజర్వాయరు, సింగిడివద్ద బారాజ్ కట్టవలయునని అనుకోవడం, వీటికి ఎస్టిమేషన్సు మొదలగునవి తయారవడం కూడ జరిగింది. ఆతరువాత గౌరవ సభ్యులు లక్ష్మణదాసుగారు, గున్నయ్యగారు ఆక్షేపణలు తెలిపినట్లుగా గౌరవ సభ్యులనుండి కొంత public నుండి, యితర పెద్దలనుండి దానికి సంబంధించి ఆరోపణలు రావడం, తరువాత వారి సూచనలు యిన్వెస్టిగేట్ చేయవలసిన అవసరం ఏర్పడడం జరిగింది. ఇదికూడా ఆలస్యానికి కారణమని నేను మనవి

చేస్తున్నాను. గుడారివద్ద ఒక రిజర్వాయరు గనుక కట్టినట్లయితే పాతపట్నం తాలూకాలోని సుమారు 25 వేల ఎకరములు మునిగిపోకుండా రక్షింపబడు తుందని తెలియజేయడం జరిగింది. ఆ విషయం కాబినెట్ కూడా కొంతపరిశీలిం చారు. చర్చించారు. గుడారివద్ద గనుక కడితే మునిగిపోయేదంతా ఒరిస్సా ప్రభు త్వం వారిది. వారు సహజంగా, ఆక్షేపణ చెబుతూనే వున్నారు. మరొకవిషయ మేమంటే, గుడారివద్ద రిజర్వాయరు గనుక నిర్మించినట్లయితే—ఆ రిజర్వాయరుకు వచ్చేనీటిపై వారిపరియాలో వారుకొన్నిస్కీమ్సుయిన్వెస్టిగేట్ చేసే ప్రయత్నంలో వున్నారు. ఆ స్కీమ్సుగనుక అమలులోకి వస్తే మనం గుడారివద్దకట్టబోయే రిజ ర్వాయరుకు నీరుసరఫరాకాని ప్రమాదం కూడా జరుగుతుందని తెలిసిపోయింది. అందుకని ఈ మధ్య మన ముఖ్యమంత్రిగారు, పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రిగారు ఒరిస్సా ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడారు. నిజమే. దురదృష్టవశాత్తు, పాత పట్నం తాలూకాలో 25 వేల ఎకరాల మంచిభూమి, బాగాపండే భూమి మునిగి పోతుంది. ఇటువంటి పరిస్థితి వుంది. ఒక నిర్ణయానికి రావడానికి యింకా ఎంత కాలము పడుతుందో—ప్రజలనద్దకు ఫ్లైల్లి వంశధార ప్రాజెక్టు పేరుఎత్తడమే భయంగా వుంది. అందుకని మనం గొట్టదగ్గర రిజర్వాయరు, సింగిడి వద్ద బరాజ్ నిర్ణయం ప్రకారం ప్రొసీడ్ అయితే బాగుంటుంది. దానికి దాదాపు 11 కోట్ల రూపాయలు మొత్తం తృతీయ పంచవర్ష ప్రణాళికలో allot చేసి, ఆ period లోనే పూర్తిచేయవలయుననే సంకల్పం ప్రభుత్వానికి వుంది. తరువాత, యీస్కీ ముకు అయ్యే ఖర్చులో దాదాపు 4, 5 కోట్లరూపాయలు కేవలం compensation క్రిందనే provide చేయబడి వుంది అని మనవిజేస్తున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు :ఇప్పుడు గొట్టవద్ద బరాజ్ కట్టడంవల్ల మొదటి పంటకు రెండు లక్షల ఎకరాలు కలుస్తుంది, అయితే 25 వేల ఎకరాలు మునిగి పోతుంది అంటున్నారు. అయితే మొత్తం ప్రాంతానికి నీటి supply అవుతుంది కాబట్టి ఆ విషయం ప్రభుత్వం యోచిస్తుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : వారు raise చేసిన point కు నేను off-hand గా సమాధానం చెప్పలేను. ఆ విషయం మనం పరిశీలించవచ్చును.

తరువాత, రాజేశ్వరరావుగారు మనకు industries, తక్కువగా వున్నవి గనుక irrigation works విషయంలో ఎక్కువ శ్రద్ధతీసుకోవలయునని చెప్పారు. ప్రభుత్వం సంకల్పంకూడా అదే. Plan కు సంబంధించి, బహుశా, మనకు వచ్చే allotment లో దాదాపు 1/3 ఒక్క యిరిగేషన్ వర్క్సు—మైనర్, మీడియం, మేజర్ ప్రాజెక్ట్సు—క్రిందనే వుంటుందనే విషయం గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(శ్రీ) నరసింగరావుగారు అభివందనములు చెప్పారు. థాంక్స్. పోతే బంజరు భూములు పంపకం సందర్భంలో non-officials కు కూడా అక్కడ lower level లో యీ distribution కు సంబంధించి committee గా అనండి లేక సలహాలను అనండి తెలియజేసేఅవకాశం యివ్వాలని చెప్పారు, అది ఎంతవరకు మంచిదో, ఎంతవరకు మంచిదికాదో ఆలోచించాము. బహుశా అది అధికార్లకు వదలితే మంచిదేమో ననే ఒక అభిప్రాయం ప్రభుత్వానికి గలదు.

పోచంపాడు విషయం మనవిజేశాను. గున్నయ్యగారికి వంశధార గురించి మనవిజేశాను. నాగినేని వెంకయ్యగారు ఆయుర్వేద కాలేజీ సంగతి చెప్పారు. గుంటూరుకు సంబంధించిందే గనుక చినగంజాంనుండి ఒంగోల్ రోడ్డు విషయం నాకు కొంత తెలుసు. దీనికి Central Road Fund క్రింద కొంత allot చేశారు. అక్కడ ఒక బ్రిడ్జివుంది. దానికికూడా కొంత amount కేటాయించారు. బహుశా అదికూడా పూర్తిఅవుతుంది. అప్పుడు చినగంజాంనుండి ఒంగోల్ సరాసరి పోవడానికి ఏ విధమైన ఆక్షేపణ వుండదు నాగయ్యగారికి గాని, నాకు గాని.

పి. యస్. అప్పారావు గారు నందివాడ ప్రాజెక్టు విషయం చెబుతున్నారు. బహుశా అవకాశం దొరికి నప్పుడల్లా వారు ఆ విషయం వదలకుండా చెబుతూనే వున్నారు. ఇది సప్లిమెంటరీ డిమాండ్సుకు సంబంధించి కాబట్టి, ఆ details నాకు తెలియవుకాబట్టి నేను ఏమీ యిప్పుడు చెప్పలేక పోతున్నాను. ఇది పబ్లిక్ వర్క్సు శాఖమంత్రిగారి దృష్టికి తీసుకురావాలని మనవి జేస్తున్నాను. అయితే ఒక విషయం మాత్రం నేను చెప్పవలసివుంది. తృతీయపంచవర్ష ప్రణాళికలో మనకు వొచ్చే allotment లో 1/3 కేవలం యిరిగేషన్ వర్క్సుకు నిర్ణయించినప్పటికి కూడా, మన commitment లోగా మేజర్, మీడియం వర్క్సు విషయంలో ఎంత ఖర్చుపెట్టుకోగల మనే విషయంకూడా ఆలోచించాలి. నేనీవిషయం ఎందుకు చెబుతున్నానంటే-నాగార్జున సాగర్, తుంగభద్ర హైలెవెల్, వంశధార, పోచంపాడు, ప్రాజెక్టులు చేసుకోవలయునని అనుకుంటున్నాం.

(Mr. Speaker in the Chair)

నాగార్జున సాగర్ కు 56 కోట్లు, పోచంపాడుకు 15 కోట్లు, వంశధారకు 11 కోట్లు తుంగభద్ర హైలెవెల్ కు 11 కోట్లు యీవిధంగా 93 కోట్లు అయిపోతుంది. పోతే మైనర్ యిరిగేషన్ వుంది. తృతీయ పంచవర్ష ప్రణాళికలో సంవత్సరానికి కనీసం 3 కోట్ల రూపాయలైనా తక్కువగా కుండా మనం allot చేస్తే ఎక్కువ benefits పొందవచ్చుననే ఆశవున్నది.

ఆవిధంగా డబ్బువుపయోగిస్తే 111 కోట్లు అయిపోతుంది. ఇంకేమిమిగులుతుందో చెప్పలేము. ఈ విషయాన్ని తమరుకూడ కొద్దిమాసాలలో చర్చించగలరు. చర్చకు వచ్చినప్పుడు తాము సలహాలుయిస్తే శక్తివున్నంతవరకు వాటిని అమలు జరుపడానికి ప్రయత్నించవచ్చును (Interruption by Sri P. N.Appa Rao) లక్ష ఎకరాలకు వొచ్చేదైతే కనీసం కోటిరూపాయలైనా ఖర్చుపెట్టవలసి వస్తుంది. కనుక పరిశీలించి మూడవ ప్రణాళికలో include చేయడానికి వీలుందో, లేదో మనవిజేస్తాను.

పాలిటెక్నిక్ గుంటూరులో start చేశాము. నంద్యాల విషయములో ప్రయత్నాలు జరుగుతున్నవి. Supplementary demands లో ఆ information యిచ్చాము. ప్రతిజిల్లాకు వాటిని పెట్టుకోవాలనేదిప్రభుత్వం యొక్క సంకల్పమని యిదివరకు మనవిచేశాను. దానిలో ఏమీతిరుగులేదు. అందువలన వెనుకబడిన ప్రాంతాలు శ్రీకాకుళం, ఖమ్మం జిల్లాలు కొంత ముందుకు రావడానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఆంథోనిరెడ్డిగారు మైనర్ యిర్రిగేషన్ విషయం చెప్పారు. యిప్పుడే సమాధానం చెప్పాను. తరువాత విద్యావిషయకమైన విషయాలు వారికి ఎక్కువ తెలుసు కనుక classes ఎట్లా బాగుచేయవలయుననే విషయాలు చెప్పారు. దానికి ప్రత్యేకంగా నేను యిప్పుడు సమాధానం చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను.

తరువాత అమ్మన్నరాజాగారు చాలా సంగతులు చెప్పారు. కొన్ని అచరణయోగ్యమైనవి, కొన్ని ఆచరణ యోగ్యంకానివి కూడా. నాగార్జునసాగర్‌ను సెంటరు తీసుకోవాలని అన్నారు. మనం చెప్పి చెప్పి విసుగెత్తాము. ఎన్ని తీర్మానాలు చేసామో— ప్రభుత్వం ఎన్ని ఉత్తరాలు వ్రాసారో! ఈ మధ్యనే పేపర్లలో చూచాను— ప్లానింగు మంత్రిగారు ఈ విషయం చెప్పినందువల్ల ప్రయోజనం ఏమీలేదని అన్నారని, అదే correct position అవుతుందేమో అని వారికి ప్రత్యేకంగా మనవి చేస్తూన్నాను. నాగార్జునసాగర్ రోడ్డు స్టేటు సెక్టరులో నుంచి సెంట్రల్ సెక్టరులోనికి పోతే మనకు చాలా elbow room వస్తుంది. పరిశ్రమలకు, ఇతర సెక్టర్లకు ఎక్కువ డబ్బు కేటాయించడానికి అవకాశం వస్తుంది. ఇది ఇప్పటి ప్రయత్నంకాదు. కర్నూలులో ఉన్నప్పటి నుంచి ప్రయత్నం జరుతూనే ఉంది. 'No' తప్ప మరొకటిలేదు. వారు అనేక కారణాలు చెప్పారు అనుకోండి. ఏమైనప్పటికి అది అసాధ్యమని నేను అనుకుంటున్నాను. రైల్వే ప్రయాణీకుల ఇబ్బందులను గురించి చెప్పారు సుందరయ్యగారు. అనేక మంది గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చలో కూడా చెప్పారు. మనకు ప్రత్యేక జోను

కావాలని అడిగితే. అది ఏమి దురదృష్టమో, లేదు అని సమాధానం చెబుతున్నారు. జోను లేక పోయినా, ఉన్న ఇబ్బందులైనా తీర్చాలని మన ప్రభుత్వం గట్టిగా కేంద్రాన్ని కోరింది. దఫాల వారిగా వారి జనరల్ మానేజరు ఇక్కడకు రావడం, ముఖ్యమంత్రిగారిని కలుసుకుంటూ వుండడం జరుగుతూవుంటుంది. ఇదివరకే జగజీవన్ రామ్‌గారు కూడా ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారు. ముఖ్యమంత్రులను కలిసి ఇబ్బందులను తెలుసుకుని తొలగించడానికి ప్రయత్నం చేయాలని. ఇబ్బందులు తొలగగలవనే ఆశిస్తున్నాను, కాలేజీలలో అడ్మిషన్ల గురించి అమ్మన్నరాజాగారు చెప్పారు. రీజియన్సుగా విభజించకుండా మొత్తం రాష్ట్రం అంతా ఒకటిగా ఉండాలనిఅన్నారు. నాకు తెలిసినంతవరకు ప్రస్తుతప్రభుత్వ విధానం మాత్రం రీజియన్సువుండాలనే అనుకుంటున్నాను వెనుకబడిన ప్రాంతాలను మిగతాప్రాంతాలను ఒకటిగాచూడడానికి లేదు. హరిజనులకు, బాక్వర్డు తరగతులకు ఏవిధంగా రిజర్వేషన్ ఉందో అదే మాదిరిగా అడ్వాన్సు అయిన రీజియన్సు ఉన్నవి కాబట్టి బాక్వర్డు రీజియన్సుకు కొంచెం ప్రొటక్షన్ లేకపోతే అది కాంపిటేషన్‌లో నిలబడడం కష్టం కనుక ఈ పద్ధతి న్యాయమని అనుకుంటాను. ప్రభుత్వ విధానం ప్రస్తుతం ఇదేనని మనవి చేస్తున్నాను. పోలీసు అడ్మినిస్ట్రేషన్ గురించి చెప్పారు. దానికి ఎక్కువ సమాధానం అవసరం లేదేమో; పోలీసు అడ్మినిస్ట్రేషన్ బాగానే జరుగుతోంది. ఎక్కడైనా ఎవరైనా త్రాగిన వారుంటే ఏమి చేస్తాము? తగ్గించడానికి ప్రయత్నం చేస్తాము. లేడీ మెంబరు సెలక్షన్ కమిటీలలో లేరని అమ్మన్నరాజుగారు అన్నారు. లేడీమెంబర ఉండడం మంచిదే. కాని లేడీమెంబరు దురదృష్టవశాత్తు లేనంతమాత్రాన ఉన్న వారు అసమర్థులని తీసి వేయలేము. అంతవరకు అవకాశం రాలేదేమో. తప్ప లేడీమెంబరువుంటే చాలా సమర్థనీయంగా పనిచేస్తారు. చాలాగట్టిగా పనిచేస్తారు. అందులో ఏమీ అనుమానం లేదు. లక్ష్మణదాసుగారు వంశధార గురించి చెప్పారు. ఫర్టిలైజరు డిస్ట్రిబ్యూషన్‌కు కార్డు సిస్టమును ఇన్‌ట్రడ్యూసు చేసామని దానినే ప్రతిచోట అమలు చేస్తే మంచిదని అన్నారు. కార్డు సిస్టము బాగానేఉంది ఒక్కసారే ఫర్టిలైజరు కోటా అంతావస్తే కార్డు సిస్టము బాగా effective గా పనిచేస్తుంది. దఫాల వారిగా వచ్చేటప్పుడు ఈ కార్డు సిస్టమును పెడితే నుందులాగే డిస్ట్రిబ్యూషన్ అవుతుంది. ఈ రకమైన drawback ఉంది అయినా ఆలోచించవలసిన విషయమే. అచ్చన్నగారు శ్రీకాకుళం జిల్లాలోని famine roads గురించి చెప్పారు. గౌరవ సభ్యులు చాలా మంది శ్రీకాకుళం, అనంతపురం జిల్లాలను గురించి చెప్పారు అందుచేతనే ఈ సంవత్సరం 15 లక్షల రూపాయిలను ఇందుకై include చేసాము. అ యిదు జిల్లాలకు ఒక్కొక్క జిల్లాకు మూడు లక్షలు చొప్పున పంచాము దీనితోనే రోడ్లన్నీ బాగుపడుతాయని చెప్పడంలేదు. కాని మూడు లక్షల రూపాయలతో అయిదారు రోడ్లైనా బాగుచేస్తే వచ్చేసంవ

త్సరం కూడా ఇంతే amount కాని అవసరాలనుబట్టి ఇంకా కొంచెం ఎక్కువ కాని డబ్బు ఇస్తే—

శ్రీ పి. రాజగోపాలనాయుడు : చిత్తూరు జిల్లా famine area లోనిదే, ఆ జిల్లాకు ఎందుకు ఇవ్వలేదు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అనంతపురానికి ఇచ్చాము, శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలకు ఇచ్చాము, కడపకు ఎందుకు ఇవ్వలేదంటే—

శ్రీ పి. రాజగోపాలనాయుడు : కడపకు ఇచ్చారు, చిత్తూరుకే ఇవ్వలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : చిత్తూరుకే— ఎందుకు ఇవ్వలేదంటే గత సంవత్సరం తుఫాను వచ్చింది, లక్షల రూపాయలు అక్కడ ఇచ్చాము. రోడ్లు పోయాయని ఆరులక్షల రూపాయలు చిత్తూరు జిల్లాకు ఇవ్వడం జరిగింది. పోయిన సంవత్సరం; ఈ సంవత్సరం కాదు. ఆ విధంగా ఇచ్చాము కాబట్టి ఆ విషయం నోటు చేసుకొని ఇవ్వలేదు. అయితే మనవి చేసేది ఏమిటంటే—

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అక్కడ తుఫాను రాలేదు. ఆ జిల్లాలో **430** మైళ్ళ famine roads వేశారు. ఎక్కడైనా famine roads కు రిపేర్లు అవసరం ఉంటే చిత్తూరు జిల్లాలోనే అవసరం. ఇతర జిల్లాలకు ఇచ్చినప్పుడు ఆ జిల్లాలకు కూడా ఇవ్వాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : పోయిన సంవత్సరం నెల్లూరులోను చిత్తూరులోను floods రాలేదా, అధ్యక్షా. 'మా రోడ్లు కొట్టుకు పోయినాయ'ని అంటే ఆరు లక్షల రూపాయలిచ్చాము. అది కూడా మనస్సులో ఉంది, ఇచ్చామనుకోండి. వచ్చే సంవత్సరం చిత్తూరు సంగతి ఆలోచించవచ్చును. లక్ష్మణదాసుగారు శ్రీకాకుళానికి పోలీటెక్నిక్ కావాలన్నారు. అగ్రికల్చరు కాలేజీ కూడా కావాలన్నారు. అగ్రికల్చరు కాలేజీ విషయం చెప్పలేను కాని పోలీటెక్నిక్ తప్పకుండా వస్తుంది. కె. యల్. నరసింహారావుగారు పుల్లారెడ్డిగూడెం సంగతి చెప్పారు. అది పల్నాడుతోసి విషయం. నాగిరెడ్డిగారు దగ్గరఉండి prompt చేసారు. పుల్లారెడ్డిగూడెం అనేది నందికొండ ప్రాజెక్టులో మునిగిపోతుంది. మంచిభూమి, అడవి ప్రాంతంములోని భూమిని ప్రతి కుటుంబానికి **5** ఎకరాలు ఇచ్చి అక్కడ సెటిల్ చేసాము. అక్కడికి రోడ్డు వేయాలని అనుకుంటున్నాము. వేస్తాము కూడా— మరో సంవత్సరమో, ఆరు నెలలో పట్టవచ్చును. ట్రాక్టర్లు కావాలని అన్నారు. నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డు విచారించవలసిన విషయం అది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : బుల్‌డోజర్ల ద్వారా బాగుచేయించాలని —

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ట్రాక్టరువుంటే చాలును; బుల్‌డోజర్ అవసరంలేదు. నాకూ తెలుసు. ఇంకా స్కీమ్సు చెప్పారు. నల్లకుంటు, అవీ, అవి individual schemes కాబట్టి నేను సమాధానం చెప్పే స్థితిలో లేను, కొన్నింటికి మంత్రులు foundation stones వేసారు, పని సాగడంలేదని అంటున్నారు. పని సాగక పోవచ్చును. కాని foundation వేసిన తరువాత ప్రాజెక్టు, చిన్నదైనా పెద్దదైనా, తప్పక పూర్తి అవుతుంది. ఇది ఏమో మోసం చేయడానికో, అవసరాలకో చేసిన పనికాదు. తప్పకుండగా foundations వేసినవి ముందూ వెనుకగా అన్ని పూర్తి అవుతాయని మనవి చేస్తున్నాను. ఇది scare గానే ఉంది, అధ్యక్షా, హైదరాబాదులో స్త్రీలకు కాలేజీలకు వెళ్ళే స్త్రీలకు, రాత్రి సినిమా నుంచి ఏ 10 గంటలకో వచ్చేటపుడు vagabonds అనండి రౌడీలనండి, దొంగలనండి, ఎవరైనా అనండి– అటువంటి వారి నుంచి ప్రొటెక్షన్ సరిగా లేదేమో అనే మాట వినబడుతోంది. ఇదివరకే గౌరవ సభ్యులు, స్త్రీ సభ్యులు నాతో చెప్పారు. పోలీసు activity ని పెంచి బందోబస్తు చేయడమే కాకుండా పెద్ద ఆఫీసరను పెట్రోల్ డ్యూటీకి వేస్తే బాగుంటుందేమో ఆలోచించ వలసిన విషయం.

Mr. Speaker : A constable was caught red-handed.

Sri K. Brahmananda Reddy : He was put under suspension and naturally all steps will be taken.

శ్రీమతి సి. అమ్మన్నరాజా . అందుకే పోలీసువారైనా కనీసం త్రాగకుండా ఉంటే ఇంతకంటే బాగా జరుగుతుందేమోనని చెప్పాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : మనం ఇక్కడ కూర్చుని ఉపన్యాసములలో "వారు త్రాగకుండా ఉంటే" అంటే చెల్లదు. After all, the Police people are also a part of society. అట్లా ఆలోచించాలి. సాధ్యమైనంత వరకు నోటీసుకు వచ్చినప్పుడు తప్పకుండా శిక్షించాలి, సొసైటీ మొత్తంలో ఉండేదానికి త్రాగకూడదని చెబితే ఏమీ లాభంలేదు. తరువాత అడ్మినిస్ట్రేటివు రిఫారమ్సు కమిటీగురించి శ్రీ పున్నయ్యగారు చెప్పారు "మంచిదే కమిటీ వేశారు బాగానేఉంది" అన్నారు సాధారణంగా ఒక కమిటీనివేస్తే shelve చేసినట్టు అనే అభిప్రాయ కొంతమందిలో ఉంది. ఉటువంటి అభిప్రాయం ఏమైనా వస్తుందేమోనని అడ్మినిస్ట్రేటివు రిఫారమ్సు కమిటీ చేయగలిగింది మూడు మాసాలలో పూర్తి

చేయాలని వారికి ఆదేశం ఇవ్వడం జరిగింది. Questionnaire యిస్తే వాటిని draft చేసి జవాబులు వచ్చేసరికి అయిదారు నెలలు కావాలి. Questionnaire లేకపోయినా ఇబ్బందిలేదు. అందులో చాల experts ని అనుభవం కలిగిన ఆఫీసర్నునివేశాము. గౌరవ సభ్యులందరికీ ఆహ్వానాలు పంపారు. "దయచేసి మీరు ఏమైనా చెప్పదలస్తే స్వయముగా చెప్పవచ్చు వ్రాయవచ్చు" నని చెప్పాము. మా యొక్క ఇన్టెన్షను ఎక్స్పెడిషన్ "తొందరగా మూడు నాలుగు మాసాలలో రిఫారమ్సు సంఘంవారు, నివేదికనిస్తే గౌరవ సభ్యులు సూచనలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. Dilatory tactics అనే అభిప్రాయానికి అవకాశం యివ్వకుండా తొందరగా చేయాలి" అని చెప్పడం జరిగింది. లచ్చన్నగారు bogus nativity certificates ఏవో వస్తున్నాయనీ,college admissiosn సందర్భంలో backward classes కి అన్యాయం జరుగుతున్నదనీ చెప్పారు. వారు అనుకొన్నంతగా ఎక్కువ సర్టిఫికేట్లులేవు. ఈ మధ్య మన హెల్తు మినిస్టరు శ్రీ పి. వి. జి. రాజుగారితో జరిపిన చర్చలో తెలిసినది. మొత్తంపైన 7-8 కేసుల్లో bogus certificates వచ్చి ఉండవచ్చు, వీటిని check చేయడానికి ఆఫీసర్సు తో కమిటీవేసి సాధ్యమైనంత వరకు check చేయాలనే ప్రయత్నం జరుగుతోంది. దాంట్లో కొన్ని ఇబ్బందులున్నాయి. సర్టిఫికేట్లు ఇచ్చేవారు చాల రకాలుగా ఉన్నారు. అధికారులున్నారు. గౌరవ శాసన సభ్యులున్నారు. ఇతరులున్నారు. దీనిని restrict చేస్తే పిల్లలకు అటువంటి సర్టిఫికేట్సు అందుబాటులో ఉండవేమోననే భయం ఉంది. అందుకని దానిని దీర్ఘంగా పరిశీలిస్తూనే ఉన్నారు. Bogus nativity certificate వల్ల undue advantage తీసుకోని అవకాశం లేకుండా చేయడానికి వీలున్న అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. తరువాత tappers విషయంలో individual groups కి గ్రామాలలో ఇవ్వడానికి ఆక్షేపణ లేదని చెప్పారు. చాలసంతోషము. ప్రభుత్వ సంకల్పంకూడా అదే. Groups విషయంలో ఏమైనా భేదాభిప్రాయానికి అవకాశం ఉంది కాని దాంట్లో కూడా ప్రభుత్వం జాగ్రత్తగానే పరిశీలిస్తున్నదని మనవిచేస్తున్నాను. బ్లాకు కమిటీద్వారా డీసెంట్రలైజేషను అంటూ appoints mentsకు కమిటీన్ను ఎందుకువేశారన్నారు డీసెంట్రలైజేషను అంటే ఇక్కడఉన్న అధికారం lower levels కి ఇవ్వడం appointments కి కమిటీలను వేసి నంతమాత్రాన వచ్చిన నష్టం ఏమీ లేదని మనవిచేస్తున్నాను. Famine roads విషయం చెప్పాను. మనకు 130 మైళ్ళ కోస్తాఉంది. Fishermen యొక్క Housing conditions bad గా ఉన్నాయని చెప్పారు. నేనుఒప్పుకొంటాను. Backward classes కి housing schemes ఉన్నట్లు తోచడం లేదు. షెడ్యూల్డు ట్రైబ్సుకి, షెడ్యూల్డు కాస్ట్సుకి తప్ప back ward classes కి

ఉన్నట్లులేదు. ఇండివిడ్యువల్‌గా సహాయం చేయడానికి పీలుందో లేదో తెలియదు. శ్రీ యల్లమంద రెడ్డిగారు అన్ని డిమాండ్లను సపోర్టుచేశారు, అధ్యానా Thanks. నెల్లూరుకు పాలిటెక్నిక్కు వచ్చినందుకు వారికి సంతోషంగా ఉంది. నాకుకూడా సంతోషంగా ఉంది. "టెక్నో ఎకానమిక్ సర్వే చేశారు బాగానేఉంది. వారుకొంత information సేకరించారు. ఉపయోగంగానే వుంటుంది కాని ఒక టెక్నికలు కమిటీ లాంటిది వేస్తే మంచిదేమో" అని వారు సలహా ఇచ్చారు. అది ఆలోచించ తగ్గదేనని వారికి మనవిచేస్తున్నాను. "ఇక ప్రాజెక్టు విషయం—పెద్ద ప్రాజెక్టులు సరే ననుకోండి. మీడియం ప్రాజెక్టులను చాలా మొదలు పెట్టాం. దీనికి యుటిలిటీ వస్తుందా లేదా, నీరు రావడంలోగాని నీరువచ్చిన తరువాత వినియోగించడంలో గాని ప్రభుత్వం ఏమి శ్రద్ధ తీసుకొంటున్నారు అని అడిగారు. బహుశా డిపార్టు మెంటువారు తగు శ్రద్ధ తీసుకుంటున్నారనుకొంటాను. అయినప్పటికీ ఏదయినా అవసరం వస్తే ప్రాజెక్టుయొక్క యుటిలిటీని గమనించడానికి తనిఖీ చేసి సలహాలు యివ్వడానికి మన House తరపున ఒక కమిట్టీని వేసుకుంటే ఏమీ ఆక్షేపణ వుండ దేమో. అయినా యీ విషయం మా పి. డబ్ల్యు. మినిష్టరుగారికి మనవిచేస్తాను. మరల పరిశీలించి ఏదో ఒక నిర్ణయం తీసుకోడానికి అవకాశం వుంటుంది. వెంకటా పురం ప్రాజెక్టు విషయం చెప్పారు. Electricity to backward areas గురించి చెప్పారు. అదే ప్రభుత్వముయొక్క విధానము అని అనేకసార్లు మనవి చేశాను. ఇప్పుడు backward areas లో కేవలం ఆదాయమును బట్టి rural electrification ఇవ్వడంలేదు. కనీసం 10% return అయినా ఉంటే ఎక్కువ backward areas కు ఇచ్చే allotment లో ప్రాధాన్యత ఇవ్వబడు తున్నదని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: 10% return లేకపోయినా backward areas లో స్కీములు శాంక్షను చేస్తున్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: లేదండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: Prefer చేస్తున్నాం అంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: 10% వడ్డీ అనుకొంటున్నారేమో. అది కాదని ఖచ్చితంగ అనేకసార్లు మనవిచేశాను. 10% వడ్డీకాదు. దానికి ఖర్చులు న్నాయి. Working expenses, యితర ఖర్చులు ఉన్నాయి. వాటిని divide చేసి దీనికింత, దీనికింత, దీనికింత అని మొత్తం 10% minimum

పెట్టారు. ఇదివరకు 11% ఉండేది. Last year దానిని ఎంతో consider చేసి తగ్గించడం జరిగింది. అంతకంటే తగ్గించడానికి సాధ్యంకాదని నేను గౌరవసభ్యు లందరికీ మనవిచేస్తున్నాను. Backward areas—తెలంగాణా ప్రాంతంఅనండి. రాయలసీమ అనండి, శ్రీకాకుళం అనండి ఏ ప్రాంతంలో అయినప్పటికీ వెనుక బడిన ప్రాంతాలకు ఎలక్ట్రిసిటీ స్కీమ్సుకి ప్రాధాన్యత యివ్వబడుతూనే ఉందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పిన ముఖ్యవిషయాలపై సమాధానం చెప్పగలిగినంత, నాదగ్గర భోగట్టా ఉన్నంతవరకు మనవిచేశాను. గౌరవ సభ్యులం దరూ సప్లిమెంటరీ డిమాండును సమర్థించారు కాబట్టి కోతతీర్మానాలను ఉపసంహ రించుకుంటారనే నమ్మకం నాకుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, గుంటూరులో పాలీటెక్నిక్ కాలేజి పెట్టామంటున్నారు. బడ్జెటులో దానిగురించి ఎందుకులేదో కారణంచెబు తారా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: గుంటూరులో పాలిటెక్నిక్ వచ్చినట్లే నండి. కాలేజి పెడుతున్నాం. ప్రిన్సిపాలును వేశాము. స్థలంచూచాము. కుర్రవాళ్లను చేర్చుకోబోతున్నాం. గౌరవ సభ్యులు కొంతమంది డబ్బుయివ్వనూ ఇచ్చారు. ఇవన్నీ జరుగుతూనే ఉన్నవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: బడ్జెటులో ఎందుకు రాలేదని నా ప్రశ్న.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇదివరకే శాంక్షను అయినదో లేక ఇక ముందువస్తుందో, ఏమైనా నిరాక్షేపణీయమైన విషయం. పాలిటెక్నికు స్టార్టుకాబో తున్నది. విద్యార్థులు చేర్చుకోబడుతున్నారు. నేనుకూడా వెళ్లి స్థలం తనిఖీచేసి ప్రిన్సిపాలుకు టెంపరర్కీ లాడ్జింగు ఏర్పరచి ప్రయత్నంచేశాను.

శ్రీ నాగినేని వెంకయ్య: నరసరావుపేట తాలూకా, పల్నాడు తాలూకా వినుకొండ తాలూకా వెనుకబడిన ప్రాంతాలా ముందుపడిన ప్రాంతాలా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: చాలా వెనుకబడి ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: అందులోనూ వారి తాలూకాలు అవి.

శ్రీ జి. యల్లమందారెడ్డి: నాగార్జునసాగర్ కెనాల్సు గురించి వారుచెప్ప లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Off-hand గా చెప్పాలంటే చెప్పలేను. కావాలంటే ఉత్తరం వ్రాయండి. శ్రీ జి. ఏ. నరసింహారావుగారినీ శ్రీ జఫర్ ఆలీ గారిని అడిగి సమాధానం తెప్పించి పెడతాను.

Demand No. IV–Forest Department: Rs· 100/-

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 100/- for Forest Department by Re. 1/-

For not granting pattas to cultivators who are in possession since 20 years in the forest area.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Re. 1/-

For not allowing free grazing to goats and sheeps in forests.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Re. 1/-

For not giving wood free for agricultural instruments.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Re. 1/-

For not increasing the pay of Watchmen for the past 20 years.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Re. 1/-

అప్పర్ గోదావరి డివిజనులో ప్రభుత్వము యొక్క కలప నరుకుటకు గాను ఘగపుటడుగుకు 12 నయాపైసలు నుండి 8 నయాపైసలకు రేటు తగ్గించినందుకు బడ్జెటు సమావేశములో విమర్శించినందుకు గాను మంత్రిగారు 12 నయాపైసలకు పెంచుతానని హామీ యిచ్చి ఇంతవరకు రేటు పెంచక గిరిజనుల శ్రమను దోచుకుంటున్నందుకు.

The motions were negatived.

Demand No. VIII–Other Taxes and Duties Administration Rs. 62,000/–

Mr. Speaker: The quetion is:

To reduce the allotment of Rs. 62,000 for Other Taxes and Duties Administration by ... Re. 1/–

For not giving receipts to petitions given in the offices.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Administration by ... Re. 1/–

For not stopping the playing of cards in Officers' Clubs till 3-00 A. M.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Administration by ... Re. 1/–

For not stopping the playing of cards with money in the Officers' Club at Jogipet, Andole Taluq.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Administration by ... Re. 1/–

For not checking the late attendance of Gazetted Officers even though they are attending offices daily at 12 noon.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Adminstration by ... Re. 1/–

For not puting an end to the taking of bribes.

The motions were negatived.

Demand No. IX – Irrigation – Rs. 100/–.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 100 for Irrigation by ... ... Re. 1/–

For not starting the Devnor Project eventhough the Centre has sanctioned the amount.

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Re. 1/-

For not supplying water of Fatenahar to Andhole Taluq villages since 10 years even though water has been sanctioned to villages of Medak Taluk.

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Re. 1/-

For not repairing 100 tanks in Andole Taluk.

The motions were negatived.

Demand No. XVII.- Education - Rs. 200/-.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 200/- for Education by ... ... Re. 1/-

భద్రాచలం తాలూకా కూనవరం గవర్నమెంటు హైస్కూలుకు భవనములు కట్టక అచ్చటి విద్యార్థులను నానా యిబ్బందులు పెట్టుచు వారి విద్యాభివృద్ధికి అడ్డుతగులుచున్నందున ప్రభుత్వ విధానమును చర్చించుటకు

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 200/- for Education by ... ... Re. 1/-

For not opening High Schools in Andole Taluk, Medak District.

To reduce the allotment of Rs. 200/- for Education by ... .. Re. 1/-

For not implementing the scheme of Compulsory Education in Medak District.

To reduce the allotment of Rs. 200/- for Education by .. ... Re. 1/-

For not sanctioning sufficient staff to Jogipet High School.

To reduce the allotment of Rs. 200/- for Education by ... ... Re. 1/-

For not opening a primary school for every village in Andole Taluk.

To reduce the allotment of Rs. 200/- for Education by ... .. Re. 1/-

For not improving the High School at Jogipet during 1960-61.

To reduce the allotment of Rs. 200/- for Education by .. ... Re. 1/-

To impress upon the Government the urgent need for starting primary schools in Andole Constituency.

To reduce the allotment of Rs. 2.0/- for Education by ... ... Re. 1/-

To know at what stage the opening of the Polytechnic Institute at Guntur, this year itself.

The motions were negatived.

Demnad No. XVIII - Medical - Rs. 100/-

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 100/- for Medical by ... ... Re. 1/-

భద్రాచలం తాలూకా - కూనవరం గ్రామములోనున్న ఏజన్సీ జిల్లాబోర్డు వారి డిస్పెన్సరీని హాస్పిటలుగా మార్చి కనీసం 8 మంచములతోనైన నడుపక సదరు గ్రామమునకు చుట్టుపట్లనున్న బీద ప్రజలకు వైద్య సదుపాయము ఉచితముగా కల్పించనందుకు.

To reduce the allotment of Rs. 100/- for Medical by .. .. Re. 1/-

For not posting Doctors to Primary Health Centres in Andole Taluk and Medak District.

To reduce the allotment of Rs. 100/- for Medical by ... .. Re. 1/-

For not opening hostels for every high school.

To reduce the allotment of Rs., 100/- for Welfare of Scheduled Tribes, Castes, etc., by ... Re. 1/-

For not giving aid to the sinking of wells and construction of houses in Andole Taluq.

To reduce the allotment of Rs. 100/- for Welfare of Scheduled Tribes, Castes, etc., by ... Re. 1/-

For not sanctioning sufficient money to the welfare of Scheduled Castes in Andole Taluq during 1960.

To reduce the allotment of Rs. 100/- for Welfare of Scheduled Tribes, Castes, etc., by ... Re. /1-

For not using the hostel at Jogipet till now.

The motions were negatived.

Demand No. XXVII - Civil Works - Rs. 1,01,300/-

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

For not constructing roads in villages whose population is 3,000.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

To express regret at the poor construction by the Public Works contractors.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

For not checking corruption in the department.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

For slow progress in Public Works Department work in Medak District.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil Works by ... ... Re. 1/-

To impress upon the Government to metal the road of Nekarakullur to Reddigudem and Krovur to Dodleru (via) Bellamkonda in Sattenapalli Taluq, Guntur District.

The motions were negatived.

Demand No. XXVIII-Electricity - Rs. 100/-

Mr. Speaker **:** The question is:

To reduce the allotment of Rs. 100/- for Electricity by ... ... Re. 1/-

For not supplying electricity to agricultural purposes.

To reduce the allotment of Rs. 100/- for Electricity by ... ... Re. 1/-

For not supplying electricity to the villages in Andole Taluq whose population is 4,000.

To reduce the allotment of Rs. 100/- for Electricity by ... ... Re. 1/-

For not giving replies to members' letters.

To reduce the allotment of Rs. 100/- for Electricity by ... ... Re. 1/-

భద్రాచలం తాలూకా కూనవరం గ్రామస్థులు ఎన్ని దఫాలు మాకు ఎలక్ట్రిసిటీ కావలెనన్నా ఆ గ్రామమునకు యివ్వక పక్షపాతంగా వ్యవహరిస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 100/- for Electricity by ... ... Re. 1/-

To impress upon the Government to give electricity to Taduvayu Pumping Scheme and Lakkarajugarla padu, Madala, Bellamkonda, Achemapet via Pakalapadu, Rentapalli, Peesa-

padu, Krovur, and Velpur villages in Sattenapalli Taluq, Guntur District.

To reduce the allotment of Rs. 100/- for Electricity by ... ... Re. 1/-

For not improving electricity sufficiently in Telangana area.

The motions were negatived.

Demand No. XXXVI–Community Development Projects, National Extension Service and Local Development Works–Rs. 6,00,000/-.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development Works by ... ... Re. 1/-

For not successfully implementing the Community Development programme.

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development Works by ... ... Re. 1/-

For not taking action against the Block Development Officer, Jogipet who has spent Rs. 90,000/-without the Committee's resolution.

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development Works by ... ... Re. 1/-

For not making sufficient progress in Community Development Schemes in Andole Taluq.

The motions were negatived.

Demand No. XLII–Capital Outlay on Industrial Development Rs. 2,54,000.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,54,000/- for Capital Outlay on Industrial Development by ... ... Re. 1/-

For not taking sufficient steps for the industrial development of the State.

To reduce the allotment of Rs. 2,54,000/- for Capital Outlay on Industrial Development by ... ... Re. 1/-

For not starting a Brass Industry at Regood village, Andole Taluq, Medak District.

To reduce the allotment of Rs. 2,54,000/- for Capital Outlay on Industrial Development by ... ... Re. 1/-

For not starting Industrial Training Centres in Andole Taluq.

To reduce the allotment of Rs. 2,54,000/- for Capital Outlay on Industrial Develoment by Re. 1/-

For not improving the Leather Industry at Jogipet in Andole Taluq.

The motions were negatived.

మిస్టర్ స్పీకర్ :— తరువాతది cut motion కాదు. ఏ stage లో వుంది అని మీరు అడగడము వారు జవాబు చెప్పడం. అంతే కనుక దీనిని నేను allow చేయను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇది cut motion కాదాండి. ఈ ఫారమ్‌లో మేము పోకూడదు అంటారా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : ఇది cut motion కాదు. కాబట్టి కొట్టివేశాను. వట్టినే చర్చించడమయితే, cut motion ఏమివుంది?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: మొట్టమొదటనే disallow అయి పోయిందా అధ్యక్షా. ఇప్పుడే disallow చేశారా?

మిస్టర్ స్పీకర్: ఎప్పుడు నాకు కనపడితే అప్పుడు disallow చేస్తాను.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య: Future guidance కొరకు అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: Future guidance కు అంతే. నేను allow చేయను.

Demand No. XLIV–Capital Outlay on Civil Works Rs. 80,700/-

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 80,700/- for Capital Outlay on Civil Works by ... Re. 1/-

To criticise the Government for not including the buildings of the Polytechnic Institute, Guntur in this year Budget.

The motion was negatived.

Demand No. XLV–Capital Outlay on Electricity Schemes Rs. 300/-.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 300/- for Capital Outlay on Electricity Schemes, by ... Re. 1/-

To know at which stage the inclusion of Srisailam Hydro-Electricity Project in the Second Five Year Plan itself.

The motion was negatived.

Demand No. XLVIII–Capital Outlay on Schemes of Government Trading Rs. 10,00,000/–

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 10,00,000/– for Capital Outlay on Schemes of Government Trading by .. ... Rs. 100/-

To criticise the Government for not opening the Fair Price Shops at Nagarjunasagar Dam and Canals and in the Taluqs of Guntur District in Sattenapalli, Palnad, Guntur, Narasaraopet, Ongole.

The motion was negatived.

Demand No. IV – Forest Department Rs. 100/–

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Rs. 100/-

సాగుకు లాయకైన అడవి బంజర్లను సాగుబడి చేయుటకు పేదలకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 100/- for Forest Department by ... ... Rs. 100/-

అల్లూరు జిల్లాలోని, వవ్వేరు ఫారెస్టును, కొత్తపల్లి కవురు గంట అడవిని, అడవినుండి తొలగించి పేదలకు సాగుబడిచేయుటకు యివ్వమని కోరుటకు.

The motions were negatived.

Demand No. VIII–Other Taxes and Duties Administration: Rs. 62,000/–.

Mr. Speaker: Thd question is:

To reduce the allotment of Rs. 62,000/– for other Taxes and duties administration by ... Rs. 100/-

చిన్న చిన్న నీటి వసర్లు యేర్పాటు చేయుటలో గవర్న మెంటు జాప్యము గూర్చి. ప్రభుత్వ విధానం చర్చించుటకు.

To reduce the allotment of Rs. 62,000/- for Other Taxes and Duties Administration by ... Rs. 100/-

వర్క్ చార్జిడ్ గాను, ఎస్. ఎమ్. ఆర్. గాను పనిచేయు ఉద్యోగస్థులయొక్క సర్వీసెస్ క్రమము చేయక, ఆలశ్యము చేయుచున్న ప్రభుత్వ విధానమును చర్చించుట.

The motions were negatived.

Demand No. IX - Irrigation - Rs. 100/-

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని, సర్వేపల్లి, కనిగిరి చెరువుల రీమోడల్ చేయు పథకమును ఆలశ్యముచేయు ప్రభుత్వ విధానము చర్చించుటకు.

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని, సర్వేపల్లి, జాఫర్ సాహేబ్ కాల్వలను ఆత్మకూరు తాలూకాలోని యేటి కాల్వలను రీమోడల్ చేసి, రివిట్మెంటు పథకములను జాప్యము చేయుచున్న ప్రభుత్వ విధానమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని పురిటిపాళెం, చెన్నవాయనిపాళెం, తమ్మవాయి, హరిజనులకు నీటి వసర్లు కలుగచేయుటలో ఆలశ్యము జరుగుచున్నందుకు

To reduce the allotment of Rs. 100/- for Irrigation by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలోని తోచాం స్కీమును పూర్తిచేయుటలో గత 10 సంవత్సరములుగ జాప్యము జరుగుచున్నందుకు.

The motions were negatived.

Demand No. XVIII - Medical — Rs. 100/-

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 100/- for Medical by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలో, కోవూరు తాలూకా హెడ్ క్వార్టరు, కోవూరు హాస్పటలులో మంచాలు యేర్పరచి తగిన సౌకర్యములు త్వరలో కలుగజేయుమని కోరుటకు.

To reduce the allotment of Rs. 100/- for Medical by ... ... Rs. 100/-

తేదీ 2-7-1960 శ్రీ కాశిరెడ్డిగారి ప్రశ్నకు అసెంబ్లీలో జవాబు చెపుతూ అన్ని తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పటల్సులో మంచముల సౌకర్యము ఉన్నదని చెప్పినారు. ఇది వాస్తవం కాదు కనుక.

To reduce the allotment of Rs. 100/- for Medical by ... ... Rs. 100/-

అన్ని హాస్పటల్సులోను అడ్వైజరీ కమిటీలు యేర్పరచి నెలకొకసారి వాటిని సమావేశపరచి హాస్పటలులోనున్న లోపాలను సవరించనందుకు.

The motions were negatived.

Demand No. XXVII - Civil Works Rs. 1,01,300/-

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకాలోని, అల్లూరు—గోగులపల్లి రోడ్డు సక్రమంగా గులకపరచి పూర్తిచేయనందులకు.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలోని, బుచ్చిరెడ్డిపాలెం-చెన్నూరు రోడ్డును పూర్తిచేయనందులకు.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకాలోని, గండవరం-పెదపుత్తేడు రోడ్డు కొరకు 20 సంవత్సరములక్రింద అప్పటి జిల్లా బోర్డుకు పెదపుత్తేడు గ్రామస్థులు కంట్రిబ్యూషన్ ఇచ్చినప్పటికి ఇంతవరకు పూర్తిచేయనందుకు.

To reduce the allotment of Rs. 1,01,300/- for Civil works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకాలోని, సిద్ధిపురంనుండి-మర్రిపాడు గ్రామానికి సక్రమంగా గులక వేసి రోడ్డు పూర్తి చేయనందులకు.

The motions were negatived.

Demand No. XXXVI - Community Development Projects National Extension Service and Local Development Works Rs. 6,00,000/-

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development works by ... ... Rs. 100/-

జిల్లా పరిషత్తు చట్టానికి ప్రభుత్వం ఇచ్చిన రూల్సుకు భిన్నంగా, పరిషత్తు, సమితులఉద్యోగులనియామకమునకు ప్రత్యేక కమిటీని యేర్పాటు చేసినందులకు.

The motion was negatived

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development works by ... ... Rs. 100/-

జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితుల ఉద్యోగ నియామక కమిటీలో 20 జిల్లాలలోనూ 20 మంది కాంగ్రెసు పార్టీవారిని, నియమించిన పక్షపాత చర్యలను నిరసించుటకు.

The motion was negatived.

Sri B. Sankarayya : I demand division, Sir. The house divided, Ayes : 26; Noes: 63.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development works by ... ... Rs. 100/-

నెల్లూరు జిల్లాలో డెల్టా యేరియాయైన నెల్లూరు తాలూకాలో 3 పంచాయితీ సమితులను యేర్పాటుచేసి, కోవూరు తాలూకాలో మూడు నాన్‌బ్లాక్ యేరియాలుగా ఇప్పటికీ ఉంచినందులకు.

To reduce the allotment of Rs. 6,00,000/- for Community Development Projects, National Extension Service and Local Development works by ... ... Rs. 100/-

1959లో జరిగిన పంచాయితీ యెన్నికలలో లంచగొండితనము, అవినీతికరంగా, చేసినాడని శ్రీ డి. సుబ్బారెడ్డి అనే పంచాయితీ ఆఫీసరుగారిపై జిల్లా ప్రముఖులిచ్చిన అర్జీలు విచారణములో నుండగా తిరిగి వారినే నెల్లూరు జిల్లా పంచాయితీ ట్రెయినింగ్ ఆఫీసరుగా తిరిగి నెల్లూరు జిల్లాకు పంపినందుకు.

The motions were negatived.

Demand No. XLIX - Loans and Advances by the State Government - Rs. 8,00,000/-

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 8,00,000/- for Loans and Advances by the State Govt. by Rs. 100/-

సెంట్రల్ బ్యాంక్లు, లేబర్ కంట్రాక్టు సొసైటీలకు, సకి లార్థ పరపతి సంఘములకు, ఫీల్డు లేబర్ పరపతి సంఘములకు, చేపలు పట్టువారి పరపతి సంఘములకు, అడవికూపుల సహకార సంఘాలకు, ఆర్థిక సహాయం సరిగా చేయనందుకుగాను.

To reduce the allotment of Rs. 8,00,000/- for Loans and Advances by the State Govt. by Rs 100/-

నెల్లూరు జిల్లాలోని నాగాయకుంట, సర్వేపల్లి సహకార సంఘములు రిజిష్టరు చేయుటలో ఆలశ్యము జరుగుచున్నందుకు గాను చర్చించుటకు.

The motions were negatived.

Demand No. IV - Forest Department

Mr. Speaker: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 100/- under Demand No. IV—Forest Department."

The motion was adopted and the Grant was made.

Demand No. VIII - Other Taxes and Duties Administration

Mr. Speaker: The question is-

" That the Government be granted a sum not exceeding Rs. 62,000/- under Demand No. VIII-Other Taxes and Duties Administration."

The motion was adopted and the Grant was made.

Demand No. IX - *Irrigation*

Mr. Speaker: The question is-

"That the Government be granted a sum not exceeding Rs. 100/- under Demand No. IX-Irrigation."

The motion was adopted and the Grant was made.

Demand No. XVII – *Education*

Mr. Speaker : The question is –

"That the Government be granted a sum not exceeding Rs. 200/- under Demand No. XVII-Education."

The motion was adopted and the Grant was made.

Demand No. XVIII – *Medical*

Mr. Speaker : The question is–

"That the Government be granted a sum not exceeding Rs. 100/- under Demand No. XVIII-Medical."

The motion was adopted and the Grant was made.

Demand No. XX – *Agriculture*

Mr. Speaker : The question is–

"That the Goverment be granted a sum not exceeding Rs. 42,000/- under Demand No. XX-Agriculture."

The motion was adopted and the Grant was made.

Demand No. XXVI – *Welfare of Scheduled Tribes, Castes, Etc.,*

Mr. Speaker : The question is–

"That the Government be granted a sum not exceeding Rs. 100/- under Demand No. XXVI-Welfare of Scheduled Tribes, Castes, etc."

The motion was adopted and the Grant was made.

Demand No. XXVII – *Civil Works*

Mr. Speaker : The question is –

"That the Government be granted a sum not exceeding Rs. 1,01,300/- under Demand No. XXVII-Civil Works."

The motion was adopted and the Grant was made.

Demand No. XXVIII – *Electricity*

Mr. Speaker : The question is–

"That the Government be granted a sum not exceeding Rs. 100/- under Demand No. XXVIII-Electricity."

The motion was adopted and the Grant was made.

Demand No. XXXVI – *Community Development Projects, National Extension Service and Local Development Works*:

Mr. Speaker : The question is–

"That the Government be granted a sum not exceeding Rs. 6,00,000/- under Demand No. XXXVI – Community Development Projects, National Extension Service and Local Development Works".

The motion was adopted and the Grant was made.

Demand No. XXXIX — *Capital Outlay on Irrigation*:

Mr. Speaker : The question is–

"That the Government be granted a sum not exceeding Rs, 100/- under Demand No. XXXIX – Capital Outlay on Irrigation".

The motion was adopted and the Grant was made.

Demand No. XLII - *Capital Outlay on Industrial Development*:

Mr. Speaker : The question is–

"That the Government be granted a sum not exceeding Rs. 2,54,000/- under Demand No. XLII – Capital Outlay on Industrial Development."

The motion was adopted and the Grant was made.